
ఆంధ్ర
సచిత్ర వార
పత్రిక
-1-70
SARASWATA NIKETANAM
VETAPALEM

ఆ స్వచ్ఛమైన
మనోహరమైన తెల్ల తనానికి





లయన్ బ్రాండ్

విక్టోరియా బ్లూ ఒ ఒ బి (OOB)

(ప్రశస్తమైన ముదురు నీలం)

అవును, కొంచెం విక్టోరియా బ్లూ ఒఒబి మీ తెల్ల బట్టలకు అద్భుతమైన ప్రత్యేకత నిస్తుంది! వాటికి మిఱుమిట్లు కొలిపే తెల్లతనాన్ని చేకూర్చుతుంది. మీ చొక్కాలకు, చీరెలకు, దుప్పట్లకు ఆటివచ్చే విధంగా అదనపు తెలుపునిచ్చే పద్ధతి!

తయారుచేయువారు: అల్ట్రామరైన్ అండ్ పిగ్మెంట్స్ లిమిటెడ్ అంబత్తూర్, మద్రాస్-53

సోల్ సెల్లింగ్ ఏజంట్సు: కెంప్ రైస్ ట్రేడింగ్ కంపెనీ, 318, లింగి చెట్టి స్ట్రీట్, మద్రాసు-1.

సోల్ సెల్లింగ్ ఏజెంట్లు: కెమ్‌డైస్ ట్రేడింగ్ కంపెని, 318, లింగిచెట్టి వీధి, జి. టి. మద్రాసు.

డిష్ట్రిబ్యూటర్లు: మెసర్స్ ఎన్. రామన్‌లాల్ బ్రదర్స్., 416, మింట్ వీధి, మదరాసు—1.

ఉత్తరాలు

గజ్జెల దక్షిణామూర్తి గారు పొందికగా కుదిర్చిన సుమారు 325 పదములుగల 'తెలంగాణ సమస్య'లో గల అభిప్రాయములతో వేనుపూర్తిగా ఏకీభవించు చున్నాను. ఆ మహానుభావునికి ప్రథమ బహుమతి బహూకరించి వ్యాసానికి న్యాయము చేకూర్చారు. యిందుకు సంపాదకీయ వర్గము అభినంద నీయులు.

శ్రీ కె. ఆర్. కె. మోహన్ గారు వ్రాసిన వ్యాసములో ఆంధ్రప్రదేశ్ ను అందేరా పరదేశ్ అని వ్రాసారు. ఆంధ్రప్రదేశ్ బాగుగానే యున్నది కాని అందేరాపరదేశ్ రాజకీయ వాయ కుల కబంధ హస్తములలో వున్నది. వారికి ద్వితీయ బహుమతి బహూకరించి వారికి న్యాయము చేకూర్చారు.

శ్రీమతి టి. వినోదాకృష్ణ గారు వ్రాసిన వ్యాసములో తెలంగాణ సమస్యకన్న స్త్రీ ఆవేదన ఎక్కువగా కనబడుచున్నది. ఆ విషయములో ప్రతి తెలంగాణీయుడు తల వంచవలసి వస్తుంది. సరియైన జీవనోపాధి లేక ఎన్ని కుటుంబాలు నేలలో కలిసి పోయాయో ఎవరికి తెలుసు? తెలంగాణపై వారి భక్తి, శ్రద్ధ వ్యాసములో "వారు" అని సంభోదించుట వలననే తెలియుచున్నది. తెలంగాణీయులు మూర్ఖులు, సభ్యత, సంస్కారము తెలియని వారు అనుకుందాము. బెంగాలీలు సభ్యత సంస్కారము తెలియనివారా? ఏది ఏమైనప్పటికి సంపాదకీయ వర్గము రచయిత్రి వ్యాసము ప్రచురించి, బహుమతి నిచ్చి వారి భావాలను ప్రతిబింబించినారు. —బి. యస్. వాసు, (అచ్చంపేట.)

రచయితలకి మనవి

ప్రచురణకి స్వీకరింపబడని తమ రచనలు తిప్పిపంపకోరే వారు వ్రాతప్రతులతోబాటు తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన, స్వంత చిరునామా కల కవర్లు పంపాలి. స్టాంపులు మాత్రం పంపిన రచనలు తిప్పిపంపటం సాధ్యం కాదు కనుక రచయితలు పై నిబంధనని గమనించ ప్రార్థన. (విడిగా స్టాంపులు అతికించిన, స్వంత చిరునామా కవరు పంపించినప్పటికీ రచనలు తిప్పిపంపటానికి వీలుకాదు.)

సం॥

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 30—1—'70

శ్రీ సౌమ్యనామ సం॥ పుష్య బ॥ నవమి శుక్రవారం

సంపుటము: 63 సంచిక: 20

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక


ప్రజలు
మనంకూ ఇలాగా చెప్పి వుండే వాళ్లం!
ప్రీవీపర్సుల రద్దుకు కరణ్‌సింగ్ మద్దతు
చికుబల్లో సుఖాడియా
సుఖాడియా
జోడెద్దుల గురించి తగవులాటెందుకు? ఒక ఎద్దు నాది రెండోది నీది.
మరి కాదే మాటో?

బాబూ జగజీవనరామ్ సమస్య

రాజకీయ మహాయుద్ధం తీవ్రత పరాకాష్ఠని అందుకుంటోంది. ఫిబ్రవరి 16 వ తేదీన పార్లమెంటు బడ్జెటు సమావేశం మొదలవుతుంది. ఇది అతిముఖ్యమయిన సమావేశం. డిసెంబరులో ముగిసిన చలికాలం సమావేశం తర్వాత వివిధవర్గాల మధ్య విభేదాలు మరింత పెద్దవయినాయి. సం.సో. పార్టీ, జనసంఘాలు వారు తమ వార్షిక సభలు జరిపి మేడమ్ ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని పడగొట్టటానికి గట్టిగా ప్రయత్నిస్తామని ప్రకటించారు.

క. పా. మా., ద్రా. ము. క.

కాంగ్రెసులాగే కమ్యూనిస్టులు కూడా చీలిపోయి ఉన్నారు. మార్క్సిస్టు కమ్యూనిస్టువారు ఇందిరాగాంధికి విరుద్ధంగా ఉన్నారు. రష్యా చెప్పినట్లు నడుచుకునే కమ్యూనిస్టు వర్గం మేడమ్ గాంధిగారి వయిపే ఉన్నారు, తమ షరతులకి ఆమె అనుకూలాన్ని అనుసరించి. ద్రా. ము. క. వారూ అంతే. వారి షరతులకి కూడా విలువ ఉంది. విలువ మేరకి చెల్లింపు కూడా అయిపోయింది. తమిళనాడులో కాంగ్రెసుని పూర్తిగా నాశనం చెయ్యటానికి ద్రా. ము. క. మేడమ్ ఇందిరాగాంధి పక్షం వ్యవహరిస్తోంది. ఈ లక్ష్యసిద్ధికి మేడమ్ గాంధి తోడ్పడుతున్నారు.

ఇండిపెండెంట్లు (లేక స్వతంత్రులు) మూడు రంగాలలో ఉన్నారు. ఒకటి, సంస్థానాధీశ్వరులు, రెండు భారతీయ క్రాంతిదళం., మూడు ఎటూ లేనివారు. నిధుల విషయ నిర్ణయం సంస్థానాధీశ్వరులని దూరం చేసింది. కేంద్ర మంత్రివర్గం వారిని ఇప్పుడు భారతీయ క్రాంతిదళం వారు తమకి బహుమానం లభిస్తుందని ఆశిస్తున్నారు. తక్కిన వాళ్ళు లెక్కలోకి రారు.

మాటలు. నిజం

అంటే. మేడమ్ ఇందిరాగాంధి మాటలలో ధ్వనించే స్థైర్యం ఆమె పరిస్థితిలో లేకపోవచ్చు.


1970 లో మధ్యంతర ఎన్నికలు తప్పేట్లు లేవు. తేదీ నిర్ణయించటం ఒకటే మిగిలింది.

ఉత్తరప్రదేశ్ అతిముఖ్యమయిన రాష్ట్రం, మేడమ్ ఇందిరాగాంధికి. ఎందుచేతనంటే, అది ఆమె స్వంత రాష్ట్రం. అదీకాక, 1947 నుంచి ఉత్తరప్రదేశే భారతదేశాన్ని పాలిస్తోంది. ఆమె గెలవాలంటే శ్రీ చంద్రభాను గుప్త మంత్రివర్గాన్ని పడగొట్టి శ్రీ కమలాపతి త్రిపాఠీ వంటి మనిషిని ముందుకు తీసుకురావటం చాలా అవసరం. ప్రస్తుతం మేడమ్ గాంధిగారు ఉ. ప్ర.లో నడుపుతున్న ప్రచార యుద్ధం ఇందుకే. ఆమె స్వయంగా ఉ. ప్ర. వెళ్ళి శ్రీ సి. బి. గుప్తకి విరుద్ధంగా పని చేస్తున్నారు. ఆమెకి అన్నీ ఉన్నాయి—ధనం, పదవి, అధికారం, కాని శ్రీ గుప్త భయపడకుండా పోరాడుతున్నారు.

బాబూజీ ధోరణి

బాబూ జగజీవనరామ్ దేశానికే కాదు కాంగ్రెసుకే సమస్య అయి కూర్చున్నారు. కాంగ్రెసుకే కాదు మేడమ్ గాంధికే సమస్య అయి కూర్చున్నారు. ఆయన తమ మంత్రి పదవిని వదులుకోమంటున్నారు. ఈ ధోరణి "యువతురుష్కులకి" కూడా నచ్చటంలేదు. ఈ 'ద్వి ముఖ ధోరణి'ని విమర్శించారు. ఒకసారి మంత్రివర్గాన్ని వదిలితే మళ్ళీ లోపలికి రాలేమోనన్న అనుమానం వారికి కలిగి ఉండవచ్చు. శ్రీ నెహ్రూగారికే తమని బయటికి తోసి వెయ్యటానికి పదేళ్ళు పట్టిందని వారికి తెలుసు. 'కామరాజు పథకం' తర్వాత శ్రీ శాస్త్రి ఆయనని దూరంగా ఉంచారు. ఆయన మేడమ్ గాంధి మంత్రివర్గం చేరటానికి శ్రీ కామరాజే కారణం. శ్రీ నెహ్రూ తమని తీసివేసిన తర్వాత ఒక ఊరకుక్క అయినా తమ లవరీంలో మొరిగిందా? ఆయన వెనుక ఉన్న లక్షల ప్రజలు ఏమరు? ఇదంతా ఆయనకి బాగా తెలుసు.. స్వామీరా ముఖ్యమంత్రి పదవిని వదులుకున్న తర్వాత శ్రీ నిజలింగప్ప, కాంగ్రెసు పార్టీ అధ్యక్ష పదవికి ఎంత గౌరవం ఉందో ఆయనకి బాగా తెలుసు.

ఇటీవల అస్వస్థతలో ఉంటున్న మంత్రి శ్రీ పి. సి. సేన్, ప్రభుత్వ పగ్గాలు వదిలిన వాడి వాడ



అపోలో— 11 వ్యోమగాములు భూమికి తెచ్చిన చంద్రశిలలలో ఒకదానిని అమెరికన్ కల్చరల్ సెంటర్‌లో జనవరి 20 నుంచి 24 వరకూ మధ్యాహ్నం 1–30 నుంచి సాయంత్రం 7–00 వరకూ ప్రదర్శించడం జరుగుతుంది. జనవరి 19 వ తేదీన ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఈ ప్రదర్శనకి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ శ్రీ ఎ. రామచంద్రన్ ప్రారంభోత్సవం చేశారు. అమెరికన్ కాన్సల్ జనరల్ శ్రీ థామస్ రెక్నాగెల్ సభికులకి స్వాగతం చెప్పారు. చంద్రధూళి, శిలల పరిశోధనార్థం ప్రపంచ దేశాలనుంచి ఎన్నుకున్న శాస్త్రవేత్తలలో ఒకరైన డాక్టర్ కె. గోపాలన్ చంద్రశిలా విశేషాలగురించి ఉపన్యసించారు. భూ వాతావరణానికి చంద్రశిల మార్పు చెందకుండా ఉండటానికి నత్రజనిలో పంపిన ప్లాస్టిక్ పెట్టెలో అమర్చిన 28.5 గ్రాముల బరువుగల చంద్రశిలని చిత్రంలో చూడవచ్చు.

చర్య తీసుకుంటామని హెచ్చరించారు. బాబూ జగ జీవనరావ్ గారి పన్నుల వ్యవహారం ఇంకా పూర్తిగా తేలలేదు. ఆయన చెప్పిన కారణాలు, ఆయన తరఫున ఇతరులు చెప్పిన కారణాలు జనానికి అంత నమ్మ దగినవిగా కనపడకపోవచ్చు.

ఇబ్బంది

వారి ఇద్దరి మధ్యా ఏమి లాలూచీ ఉందో తెలి యదు కాని బాబూజీ మంత్రి పదవి వదలకపోతే మేడమ్ గాంధికి ఇబ్బందిగా ఉండవచ్చు. రెండు భారాలుమీద వేసుకుని బాబూజీ ప్రజలకీ, పార్టీకీ కూడా సరయిన న్యాయం చేకూర్చలేకపోతున్నారు.

మంత్రులు కాంగ్రెసుపార్టీ పదవులు పుచ్చుకో రాదని పాత కాంగ్రెసు అనటంలో అర్థం ఉంది. మంత్రుల పనులూ, సృజనాత్మకమయిన పనులూ కలవవని మహాత్మాగాంధియే అనేవారు. కామరాజు పథకం అర్థం ఇదే. మంత్రుల రాజకీయాల ప్రభా వం పరిపాలనమీద ఎంత ఉందో అందరికీ తెలిసిందే.

పారిశ్రామిక లైసెన్సుల సంఘం 'మినిట్'లు రాత్కాలికంగా వెలువడటం అనేది ఇంతకి ముందు లేదు. ఇప్పుడు ఆ పని జరుగుతున్నదంటే దానికి కారణం పారిశ్రామిక వ్యవహారాల మంత్రి శ్రీ ఫక్రు ద్దీన్ ఆలీ అహమ్మద్ ఎంత సేపూ రాజకీయాల లోనూ, మహమ్మదీయ 'వక్ఫ్' వ్యవహారాలలో మునిగి ఉండటమే.

ప్రజల డబ్బు

బాబూజీ కాంగ్రెసు వ్యవహారాలు చూడటానికి ప్రజల డబ్బుతో జీతం ఇస్తున్నారా? ఆర్థికశాఖని కూడా ఇప్పుడు ప్రధానమంత్రే చూస్తున్నారు కాబట్టి ఈ ప్రశ్నకి పార్లమెంటులో సమాధానం ఇచ్చే బాధ్యత వారికి ఉంది. మేడమ్ గాంధి ప్రజల గురించీ, పార్టీ గురించి మాట్లాడుతూ ఉంటారు. ప్రజలకీ, పార్టీకీ తేడా ఉండదంటారు. 95 శాతం ప్రజలు వారి వయిపే ఉన్నారు. కాబట్టి బాబూ జగజీవనరావ్‌నిచూసి ఆమె ఎందుకు భయపడాలి?

ఖాళీలు

ఢిల్లీలో పరిస్థితి బాగాలేదు. మంత్రి పదవు లలో అయిదు ఖాళీలు ఉన్నాయి. వీటిలో ముఖ్య మయినవి రైలు, ఆర్థికశాఖలు. వీటి బడ్జెటులు వెలువడవలసింది వచ్చే నెలలోనే.

ఉక్కు, భారీయంత్రాల, కార్మికశాఖలకి మం త్రులు లేరు.

కార్యదర్శుల పదవులలోనూ ఎన్నో ఖాళీలు వున్నాయి. భారీయంత్రాలశాఖకి కార్యదర్శి లేడు. పారిశ్రామికాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీ వాంఛూ సర్వీసు నంచి రిటయిర్ అయ్యారు. కాని ఆయన తర్వాతి వ్యక్తి శ్రీ టి. స్వామినాథన్ ఇంకా బ్రస్సెల్స్ నుంచి భారతదేశానికి తిరిగి రాలేదు కాబట్టి పనికి వెడుతూనే ఉన్నారు.

శ్రీ టి. పి. సింగ్‌ని బ్రస్సెల్స్‌కి రాయబారిగా వేస్తే ఆయన ఆ ఉద్యోగం అక్కరలేదన్నారు. తర్వాత ఆయనని వ్యవసాయశాఖ కార్యదర్శిగా వేశారు. ఈ పనిలో ఉంటున్న శ్రీ బి. ఆర్. పటేల్ బ్రస్సెల్స్‌కి వెళ్ళాలంటే శ్రీ స్వామినాథన్ తిరిగి రావాలి. ఆర్థికశాఖలో ఉంటున్న శ్రీ టి. పి. సింగ్ తమ పని మానుకున్నారు కాని శ్రీ బి. ఆర్. పటేల్ వెళ్ళే దాకా ఆయన కొత్త ఉద్యోగంలో చేరలేదు.

నేటి పరిపాలన ఈ విధంగా ఉంది.

నాలుగు శాఖలలో మంత్రులు లేరు. కొన్ని శాఖలలో మంత్రులు జీతాలు తీసుకుని పని మీద తగినంత శ్రద్ధ చూపించలేకపోతున్నారు., మరికొన్ని శాఖలలో కార్యదర్శులు లేరు.

*　　　*　　　*

బిర్లాసంస్థకి ఎరువు ఫ్యాక్టరీకై లైసెన్సు, బోయింగ్ 737 విమానాలు కొనే నిర్ణయం— వీటిని పట్టి ప్రధానమంత్రి సమర్పించపోయే బడ్జెటు ఉత్పత్తికే ప్రాధాన్యం ఇస్తుందని ఊహించవచ్చు. ఉత్పత్తికి ప్రాధాన్యం ఇచ్చి, మానోపలీ లేక సర్వ యాజ మాన్యాన్ని అరికట్టవచ్చు, ఆర్థిక బలం కేంద్రీక రించకుండా చూడవచ్చు, పొదుపు—పెట్టుబడులని పెంచవచ్చు.

మయినారిటీ ప్రభుత్వమా ?

ప్రధానమంత్రి పాత్ర తేలికయినది కాదు. కారణాలేమిటో అందరికీ తెలిసినవే కాని ఆమె మయినారిటీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఆమె సహచరులు ద్రా. ము. క., కమ్యూనిస్టులు, కొందరు గడుసయిన ఇండిపెండెంట్లు. ఇక ఆమె పార్టీ లోపలే 'యువతురుష్కు' లనబడే మురావారు ఆమెని కావలసినంత ఇబ్బంది పెడుతున్నారు. ఈ యువ తురుష్కులలో ఇంచుమించు అందరూ రాజ్యసభ వారే. నియోజకవర్గంలో నిలబడి గెలవగలమనే ధైర్యం కలిగిన వారుగా కనిపించరు. బిర్లా సంస్థ ఎరువు ఫ్యాక్టరీ లైసెన్సు ఇచ్చినందుకు పేచీ పెట్టినది కమ్యూనిస్టులు కారు, శ్రీ అర్జున అరోరా నాయకత్వాన 'యువతురుష్కు'లే.

అభివృద్ధి

అధికారంలో ఉన్న ప్రధానమంత్రి విధానం, కార్యక్రమం— నిలకడకి, పెరుగుదలకి, ఉత్పత్తికి దోహదకారులుగా ఉండాలి. అంటే సర్వతోముఖ మయిన అభివృద్ధి కోసం కృషి చెయ్యాలి.

"ప్రేమించి తెలివిగా ఉండటం, పన్నులు వేసి మంచిపేరు తెచ్చుకొనటం--రెండూ వీలుకానివే" అంటారు. ఇప్పుడున్న సుంకాలని పెంచటం ఏమాత్రం ప్రధానమంత్రికి తోడు పడదు. ఇప్ప టికే పన్నుల బరువు అందరి జీవితాలనీ కష్టాలు పెడుతున్నది. మాలిపియా— వర్గం ఎప్పయినా చెప్పవచ్చు కాని నేడు, భారతదేశంలో, పన్నుల భారం వల్ల ఒక వయిపు మోసం, మరొక వయిపు ఆర్థిక సమస్యలు పెరుగుతున్నాయి. పెట్టుబడి మీద సరయిన లాభం రావటం లేదు. శ్రీ సేఠీ పన్నులు ఎగగొట్టే వారిని పట్టుకునేందుకు ప్రత్యే మయిన ఏర్పాట్లు చేస్తానవచ్చు కాని అన్ని సుంకాలూ సవ్యంగా వెళ్ళిస్తే దివాలా తియ్యని వారు ఎంతమంది?

సలహాదారులు

వచ్చే వారంలో మంత్రివర్గం పునర్నిర్మాణం జరుగుతుంది. ఆమె సాధించినది చాలానే ఉంది కాబట్టి ఎన్నికల కార్యక్రమం తయారు చెయ్యటం మంచిది. అయితే ఆమె సలహాదారులు సరయిన వారయి ఉండాలి. నిష్పక్షపాతంగా తమ కర్తవ్యాన్ని నెరవేర్చగల మేధావుల సంఘాన్ని నియమించటం ఆమెకి ఎంతయినా అవసరం. ●

'69 డిసెంబరులో పాట్నాలో సమావేశం అయిన భారత ఆర్థిక సభవారు ప్రాంతీయాభి వృద్ధి, ఉద్యోగసమస్య మొదలయిన విషయాలని చర్చించారు. ఈ సందర్భంలో వెలువడిన కొన్ని రాష్ట్రాల వ్యక్తిగత ఆదాయ సంఖ్యలు ఈ కింది విధంగా ఉన్నాయి—


		1950—51	1964—65
ప.బెంగాల్	—	రు. 471.4	రు. 495.0
పంజాబ్	—	రు. 404.4	రు. 619.0
గుజరాత్	—	రు. 381.0	రు. 423.0
మహారాష్ట్ర	—	ర . 373.3	రు. 529.0
అస్సామ్	—	రు. 334.6	రు. 394.0
కేరళ	—	రు. 303.9	రు. 391.0
మైసూరు	—	రు. 286.8	రు. 441.0
ఉ. ప్ర.	—	రు. 270.5	రు. 374.0
*ఆం. ప్ర.	—	రు. 257.5	రు. 458.0*
రాజస్థాన్	—	రు. 257.3	రు. 365.0
ఒరిస్సా	—	రు. 251.8	రు. 368.0
మదరాసు	—	రు. 244.7	రు. 436.0
మ. ప్ర	—	రు. 253.8	రు. 378.0
బీహారు	—	రు. 180.6	రు. 292.0
* మొత్తందేశం	—	రు. 295.8	రు. 421.5

పై లెక్కలనిబట్టి మనం గ్రహించగలిగినది, 1. పంజాబు అన్ని రాష్ట్రాలకన్నా పురోగమిస్తోంది. 2. ముగ్గురు ప్రధానమంత్రుల రాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్ వ్యక్తిగత ఆదాయం సగటు జాతీయ ఆదాయంకన్నా అప్పుడూ ఇప్పుడూ కూడా తక్కువగానే ఉంది! (ముగ్గురు ప్రధాన మంత్రులు రావటంవల్లనే పెట్టుబడి అంతా మదరాసువంటి రాష్ట్రాలకి వెళ్ళిందని డా లోహియా అనేవారుట), 3. ఉత్తరప్రదేష్ కన్నా తక్కువగా ఉన్న ఆంధ్ర ప్రదేష్ బాగా పురోగమించింది., 4. బాబూ జగజీవనరావ్‌గారి రాష్ట్రంలో అప్పుడూ, ఇప్పుడూ కూడా ఆదాయం చాలా తక్కువగా ఉంటూ వచ్చింది. (ఒ. వి.)

మగువగా మారిపోయిన మగవాని అనుభవాలు!

ఒకప్పుడు ఆమె మిస్టర్ గార్డన్ లాన్‌గ్లీ హాల్. హాల్ సుప్రసిద్ధ నటి మార్గరెట్ రూథర్ ఫోర్డ్ పెంపుడుకొడుకు. శ్రీమతి జాక్వెలీన్ కెన్నెడీ, మార్గరెట్ రాకుమారి- వీరి జీవితచరిత్రలు రాసి పేరు పొందాడు.

ఇప్పుడు ఆమెపేరు మిసెస్ డాన్ పెపీటా సిమ్మన్స్. ఒక నీగ్రో అమెరికన్ గాయకుడి భార్య. ఈ ఆత్మకథ రచయిత్రి.



పురుషదశలో గార్డన్ లాంగ్‌లీహాల్. ఆయనతో ఉన్నవ్యక్తి ప్రముఖనటి బెట్టీడేవిస్.

సెప్టెంబర్ 22, 1968. తెల్లటి మినీస్కర్ట్ వేసుకుని చార్ల్‌స్టన్ (దక్షిణ కారోలినా)లో మా ఇల్లు వదిలి ఆసుపత్రికి బయలుదేరాను. నా పొడుగాటి జుట్టుని తలమీదకి నున్నగా దువ్వుకున్నాను. ఆసుపత్రికి ఎందుకు వెడుతున్నానంటే— అమ్మాయిగా మారిపోవటానికి కావలసిన ఆపరేషన్ చేయించుకొనటానికి.

అప్పటికి నా పేరు ఇంకా గార్డన్ లాంగ్‌లీ హాల్. రచయితని. 31 సంవత్సరాల మగవాడిని.

నేను వెళ్ళిపోయే ఆసుపత్రి మరొక ఊరిలో ఉంది. బాల్టిమోర్‌కి విమానం ఎక్కి వెళ్ళాలి.

నా మనస్సు నిలకడగా లేదు. ఆపరేషన్‌లు ఎవరికిమాత్రం ఇష్టం?

కాని, రేపుసంగతి వేరు. నా కొత్త జీవితం మొదలవుతుంది. డాన్ పెపీటా లాంగ్‌లీ హాల్‌గా మారిపోతాను ...

నేను ప్రేమించిన వ్యక్తిని—జాన్—పాల్ సిమ్మన్స్‌ని వివాహం చేసుకో గలుగుతాను. ఈ సంగతి తలుచుకుని మనస్సు కుదుట పరుచుకున్నాను.

ఆపరేషన్ ముందు స్నానం, ఇతర సన్నాహాలు జరిగాయి. నా మనస్సు ప్రశాంతంగా ఉంది. భయం అసలే లేదు. ఆపరేషన్ గదిలోకి నన్ను తీసుకు వెళ్ళారు...

నాకు స్పృహ వచ్చేసరికి బాధ ఏమీ లేదు. కాని, నాకాళ్ళుమాత్రం పని చేస్తున్నట్లు తోచలేదు. నన్ను స్ట్రెచ్చర్ మీద పడుకోబెట్టి ఆడవారి వార్డుకి తీసుకువెళ్ళారు. నా నడుమునుంచి మోకాళ్ళదాకా బాండేజీలు.

నాకు స్నేహితురాలయిన కీను ఆండ్రూస్, డ్రామా దర్శకురాలు, కొన్ని ప్రశ్నలు వేసింది. ఎందుకు ఈ ఆపరేషన్, అని అడిగింది.

చిన్నప్పటినుంచీ నాకు 'పురుషులకి ఉండవలసిన భావాలు కలిగేవికావని చెప్పాను. భౌతికంగా మాత్రమే పురుష స్వరూపంకల నా మనస్సు మానులాగ ముద్దుగా ఉండేదన్నాను.

వైద్యులు నా భౌతిక స్వరూపాన్ని నా మనస్సుకి అనుగుణంగా మార్చారు. వైవాహిక జీవితానికి అవసరమయిన శస్త్ర చికిత్సలు చేశారు. మత్తుమందు వదిలిపోగానే నా భవిష్యత్తు గురించి ఊహాగానాలు చెయ్యటం మొదలుపెట్టాను. బాండేజీలు విప్పలేదు కాబట్టి ప్రతీక్ష తప్పలేదు.

డాన్ పెపీటా సిమ్మన్స్ అద్భుత ఆత్మకథ ప్రారంభం!

అమ్మాయి అయిపోయిన తర్వాత నా కొత్త జీవితం!

ఈ కాలంలో నేను కుట్టుపని, నిట్టింగ్‌లతో కాలక్షేపం చేశాను. నా కాబోయేభర్త జాన్-పాల్ తరుచు ఫోన్ చేసేవాడు. ఇంగ్లండునుంచి నా పెంపుడుతల్లి డేమ్ మార్గరెట్ రూథర్‌ఫోర్డ్ నన్ను ప్రోత్సహిస్తూ ఉత్తరం రాసింది.

—ప్రియమయిన పెపీటా, గట్టు ఎక్కేశావు. ఆశీస్సులు, అవి రాసింది.

నా బాండేజీలు విప్పదీసే రోజున నాకు మళ్ళీ మత్తుమందు ఇచ్చారు. వెలికి వచ్చిన తర్వాత తెలుసుకున్నాను, నా ఆపరేషన్ చక్కగా జరిగిందనీ నేనిప్పుడు తక్కిన ఆడవారందరిలాగే ఉన్నాననీ......

గార్డన్ ఇకలేదు. డాన్‌పెపీటా అవతరించింది.

అసలు గార్డన్‌కథ కొంత చెప్పాలి. అతను 1937 లో పుట్టాడు. గార్డన్ —నాయొక్క—తల్లికి అప్పుడు 16 సంవత్సరాలు మాత్రమే. ఆమెకి పుట్టిన బిడ్డ ఆడదాతో, మగదాతో ఆమెకే సరిగ్గా తెలియలేదు. చివరికి మగబిడ్డే అనుకుని సరిపుచ్చుకుంది.

అమెరికాలో నేడు ఇటువంటి బిడ్డలు పుడితే వెంటనే డాక్టర్లు చికిత్స చెయ్యగలరు. నన్ను ఆడబిడ్డగా రిజిస్టరు చెయ్యవలసింది.

ఒక పొరుగింటివారు అన్నమాట —

'ఎంత చక్కటి పాపాయివి నువ్వు... అబ్బాయిగా పుట్టటం ఏమీ బాగా లేదు...'

ఇంగ్లాండ్‌లో ఒక వింతపద్ధతి ఉంది. సందేహంగా ఉంటే బిడ్డని అబ్బాయిగా రిజిస్టర్ చేస్తారు. దీనివల్ల జీవితమంతా అస్థిమిత మనస్థితి, బాధ.

నేను మా అమ్మమ్మ ఇంట్లో పెరిగాను. 5 సంవత్సరాలదాకా అమ్మాయినే అనుకుంటూ వచ్చాను. మగపిల్లల ఆటలంటే నాకు ఇష్టంగానే ఉండేది కాదు. బొమ్మలతో, బొమ్మరిళ్లతో ఆడుకుంటూ ఉండేదాన్ని. కుట్టుపని, ఎంబ్రాయిడరీ నేర్చుకున్నాను.

నా వయసు పెరిగేకొద్దీ కామాసక్తి పెరగలేదు. యుద్ధానికి సంబంధించిన బొమ్మలు చూస్తే భయం వేసేది. నేనూ సైన్యంలో చేరవలసి వస్తుందా!—అనిపించేది. పోరు అంటే భయంకాదు; డాక్టర్లు నన్ను పరీక్ష చేస్తారేమో నని భయం. గార్డన్ లాంగ్లీ హాల్ ఆడవిలో ప్రమానువంటి వాడని తేలిపోతుందని నా భయం.

బడిలో కొన్ని సమయాలలో నాకు లేని బలహీనత, నీరసాన్ని నటించడం అవసరం అయ్యేది, దానికి కారణం పయిన చెప్పినదే.

ఈతకి వెళ్లాలంటే భయం; మరుగు దొడ్లలో ఎవరయినా ఉన్నప్పుడు వెళ్లాలంటే భయం! తక్కిన అబ్బాయిలవలె నగ్నంగా ఉండటం భయం...

నాకు ఈత అంటే ఇష్టం. కాని, ఇష్టంలేదని నటించవలసి వచ్చేది. ఇదంతా పెద్ద నరకయాతనగా ఉండేది...

(ఇంకా వుంది)

పైవారమే ప్రారంభం!

కొత్త శీర్షిక

బ్రెయిన్ డ్రెయిన్

అనబడు

అమెరికా మజిలీ కథలు


రచన:

కె. వి. ఎస్. శర్మ

భరతరావు అనే వూళ్ళో మురుగేశమొదలి అనే అతను తన భూమిని మొహిలిఖాన్ అనే అతనికి అమ్ముతానని బజాణా కూడా తీసుకున్నాడట. అదే భూమిని స్వామినాధ మొదలి అనే అతనికి అమ్ముతానని అతనితో బేరం పెట్టుకున్నాడట. దాంతో మొహిలిఖాన్ తగూకువచ్చాడట. ముగ్గురూ తాల్యాయి వాగు ఒడ్డున వడుస్తూ యీ సమస్య చర్చించుకుంటుండగా మురుగేశమొదలి తన భూమిని స్వామినాధ మొదలికే అమ్ముతానని ప్రకటించాడట. దాంతో మొహిలిఖాన్ మొల్లోంచి పటకా కత్తి తీసి మురుగేశ మొదలిని కంఠంలోనూ, స్వామినాధ మొదలిని చేతి మీద పొడిచి తిన్నగా భరతరావు పోలీసుస్టేషనుకు వెళ్లి వుపోద్ఘాతమిచ్చి అరెస్టయి పోయాడట. మురుగేశమొదలి రక్తపు మడుగులో విలవిలా తన్నుకుని అక్కడే చనిపోయాడట. స్వామినాధ మొదలిని ఆసుపత్రిలో చేర్చారట.

మోతాదు ఎక్కువై నందున పసివాని మరణం

మూడునెలల పసిగుడ్డు ఆండ్రూని లండన్ లోని సెయింటు థామస్ ఆసుపత్రిలో చేర్చారట



గుండెజబ్బు వచ్చినందువల్ల. డాక్టరుగారు పిల్లాడిని పరీక్షించి, డిగోక్సిన్ అనే మందు 0.025 గ్రాములు వెయ్యమని నర్సుకు చెప్పి వెళ్ళిపోయాడట. దశిమల సంగతులు తెలియక నర్సు 0.25 గ్రాములు మందు ఆ పసిపిల్లాడికిచ్చిందట. డాక్టరివ్వమన్న మోతాదుకు పది రెట్లు ఎక్కువ యిచ్చినందువల్ల ఆ మూడు నెలల పసిగుడ్డు వెంటనే మరణించాడట. "మోతాదు ఎక్కువైనందువల్ల సంభవించిన ఆకస్మిక మరణం" అవటాని నీతిపతి వృద్ఘాటించి వర్సుమ్మ [illegible]

ఒక వారం విపరీతం

ఫాలాక్షుడు

పిండిమరలో ప్రమాదం

సిక్కినా కుప్పమ్ అనేవూరుకు చెందిన కణ్ణన్ అనే 21 ఏళ్ళ కుర్రాడు శికరపురంలో వో పిండిమరలో (!) పని చేస్తున్నాడట. మూడు మిషన్లు తిరుగుతుండగా మోటారుకు నాలుగో మిషను బెల్టువైపు పోయేసరికి ఆ బెల్టు చటుక్కున అతన్ని చక్రంలోకి లాగేసిందట. దాంతో మనిషి చిన్నాభిన్నమై పోయాడట. ఈ భయంకర దృశ్యాన్ని చూడలేని ఆడవారు (మరకు వచ్చినవారు) పెద్దగా అరుస్తూ బయటకు వెళ్ళిపోయారట. కణ్ణన్‌కి పై నెలలో వివాహం కూడా స్థిరమయ్యిందట పాపం!

* * *

వేలూరుకు చెందిన అడుక్కంబారై అనేవూళ్ళో 25 ఏళ్ళ వరదమ్మ అనే ఆమె భర్తతో విడాకులు పొంది తన వూళ్ళో వో చిన్న కొట్టు పెట్టుకుని జీవనోపాధిని సంపాదించుకుంటోందట. ఆమె పద్ధతి నచ్చక ఆమె తల్లి అస్తమానూ ఆమెని ఆడిపోసుకుంటుండేదట. దాంతో ఆమె (వరదమ్మ) మీద కిరసనాయిలు పోసుకుని నిప్పంటించుకుందట. ఆమెగాక, ఆమె యిల్లు కూడా ఆ మంటలకు కాలి బూడిదై పోయిందట. మనస్సు గాజుకన్నా సున్నితమైనది— అన్నట్టి మధ్యన ఎగిరిని గ్లాసాసోంటట్టే!!

అకాల మృత్యువు

అకాల మృత్యువును మనమే వెతుక్కుంటూ వెళ్ళాంగానీ, మృత్యువుగా మనల్ని వెంటాడదని పెద్దలు అంటూనే వుంటారు. తారాసింగ్ అనే అతను తన అన్నగారిని చూడవచ్చి అకాల మృత్యువుకు బలి అయి పోయాడట. తారాసింగ్ అన్న మేజర్‌సింగ్ అనే అతను దర్‌బార్‌సింగ్ అనే అతనూ వో చీటి నడుపుతున్నారట. గీనివల్ల వారిద్దరికీ డబ్బు తగాదా వచ్చిందట. దర్‌బార్‌సింగ్ కత్తి తీసుకుని అటో యిటో తేల్చుకోడానికి మేజర్‌సింగ్ యింటికి వెళ్ళాడట. భోజనం చేస్తున్న మేజర్‌సింగ్ టెబుల్ ముందు నుంచి లేచి పారిపోయి దాక్కున్నాడట. దాంతో దర్‌బార్‌సింగ్ దగ్గరున్న తారాసింగ్‌ని కత్తితో పొడిచేశాడట. అతనక్కడే విలవిలా తన్నుకు చనిపోయాడు. **ఇది ఢిల్లీ సబ్జీమండీలో జరిగింది.**

ఆత్మహత్య చేసుకున్న మేజస్ట్రేటు

రాంచీలో జవాలా పర్సద్‌సింగ్ అనే మేజస్ట్రేటు పిస్టలుతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడట. ఆత్మహత్యకు కారణం ఏమీ తెలియదేలేదటింకా. తత్సంబంధమైన సూచన కూడా ఆయన ఏమీ వదలి పెట్టలేదట.

క్యూలో నిల్చున్న శవాలు!

బెర్లిన్‌లో స్మశాన భూమిలో చోటులేక, సుమారొ వెయ్యి శవాలు క్యూలో నించుసున్నాయట! ఈ చావులకు చలిగాలులు కూడా కొంత కారణమంటున్నారు—ఏమైనా యీ ఏడు చలి ఎక్కువగానే వుంది.

* * *


బిపిన్ చంద్ర అనే అతను తన ప్రియురాలు కైలాష్‌ను తీసుకుని సముద్రపొడ్డునున్న రాతిబండ మీద కూర్చున్నాడట. అలలు మాటిమాటికీ ఎగిసి పడుతుంటే ఆనందపారవశ్యంతో వాటిని గమనించలేదట. కోపం వచ్చిన వో అల ఆమెను తనలోకి లాగేసిందట. బిపిన్‌చంద్ర తన ప్రేయసిని రక్షించడా



నికి సముద్రంలో దూకి ఫలించక, చివరకు [illegible] తను రక్షించుకుని వొడ్డుకొచ్చి గావ్దేవి పోలీసు (బొంబాయి)లకు యీ విషయం తెలియజేశాడట.

* * *

భోపాల్లో వో నర్సు యింటిలో లేబర్ మినిష్టర్ని నానా అగచాట్లు పెట్టిన వారిలో ఒకడైన అఫ్జల్ అనే అతను పుట్టుక్కున్న పాకిస్తాన్ పారిపోయాడట. అయ్యో యిన్ని రక్షక సిబ్బందులను, వార్నీ, వీర్నీ తప్పించుకుని ఎలా వెళ్లాడు! వాటీజ్ ది ఫెన్స్ డూయింగ్.... పేరిజిక్.



ఒకే ట్యూబుతో ఐదు రకాల ఫినిష్‌లు!
□ వివిధోపయుక్తమైనది — ఒక ట్యూబును వివిధ అప్‌కొలైట్ బేస్ పెయింట్లతో వాడవచ్చును. వెంటనే మీకు వచ్చిన ఫినిష్‌లు — అద్దము వంటి మెరుగు, మందమైన మెరుగు, మేట్ (తళతళలాడని) మెరుగు, హేమర్, మెటాలిక్ వంటి ఫినిష్‌లు — వస్తాయి.
□ వీటికి అప్‌కొలైట్ బేస్ పెయింట్లను ఎంచుకోండి: సింథెటిక్ ఎనామిల్, అక్రిలిక్ ఎమల్షన్, డెకోప్లాస్ట్ వాల్ ఫినిష్, సింథెటిక్ మేట్, హేమర్ మరియు మెటాలిక్ మరియు అక్రిలిక్ వాషబుల్ డిస్టెంపర్.
□ కావలసిన రంగు తక్షణమే తెచ్చేది మేజిక్‌టచ్.
మేజిక్‌టచ్
కావలసిన రంగును తక్షణమే తెచ్చేది
Apcolite
majiktouch
ఎక్కడ రంగు కావలెనో
అక్కడ
ఏషియన్ పెయింట్స్
ఏషియన్ పెయింట్స్

ఒకవారం విపరీతం

ఢిల్లీ సర్దార్ బజారులో దామ్‌లాల్ అనే వ్యక్తి పోతుండగా ఓ సైకిలాయన రభావుమని వచ్చి అతన్ని గుద్ది, సైకిలాపి దిగి, "అయామ్సారీ! వేరివెరీ సారీ! చూసుకోలేదు, క్షమించండి, చింతిస్తున్నాను" అని ప్రతివాలి క్షమాపణలు తీసుకుని అంతర్ధానమైపోయాడట. ఆహా! ఏం పెద్దమనిషి! ఏం మర్యాదా అని ఆశ్చర్యపోయిన ఆ దామ్‌లాల్ తన జేబులో చెయ్యి పెట్టుకుంటూనే కొయ్యబారిపోయాడట—జేబులో వుండాల్సిన 2000 రూపాయల డ్రాఫ్టు, 950 రూపాయల నగదు కూడా అంతర్ధానమైపోయాయట— టిప్ నాచురల్!

బురఖాస్త్రీల ఇంద్రజాలం

ఢిల్లీలో గోలీమార్కెట్టుకు బురఖా ధరించిన ఇద్దరు స్త్రీలు వెళ్ళి ఓ చీర 19 రూపాయలకు బేరమాడి వందరూపాయల నోటిచ్చారట. షాపాయన 81 రూపాయలు తిరిగిస్తే, "మాకు రూపాయి నోట్లే కావాలి. జీ!" అనివారు మాదా ముడివేసి, "అసలు మాకీ చీరవద్దు మా డబ్బు



యిచ్చెయ్యండి" అని వందా తీసుకుని పోయారట. క్షణం ఆగి, గల్లాపెట్టె తెరచిన షాపు యజమాని కొయ్యబారిపోయాడట— అందులో వుండాల్సిన 1700 మాయమయ్యాయట! పోలీసు విచారిస్తోం డీవిషయంపైన.

యాభై సెంట్లు దొంగతనం - యావజ్జీవ కారాగారం!


కారు తలుపు వూడలాగి, లోపల సిగరెట్టు యాష్ట్రేలో వున్న 50 సెంట్లు (రు 3—75లు) తస్కరించాడన్న నేరం మీద 32 ఏళ్ళ కర్టిస్ కొలంబస్ అనే అతనికి డల్లాస్ కోర్టు యావజ్జీవశిక్ష విధించిందట— బ్రాదర్!......అశోకుని కాలమున శిక్షాస్మృతి మిక్కిలి కఠినముగా నుండెను...

ఊ......

ముగ్గురు ప్రేమికులు

క్షేమేంద్రుని బృహత్కథా మంజరి

అనువాదం: తిరుమల రామచంద్ర



విక్రమసేనుడు మళ్ళీ చెట్టెక్కి బేతాళుని పట్టుకుని, భుజంమీద వేసుకొని బయలుదేరాడు. బేతాళుడు మరొక కథ చెప్పడం ప్రారంభించాడు:—

రాజా, మరొక కథ చెబుతాను విను. పూర్వం యమునా నదీతీరంలో బ్రహ్మస్థలమనే అగ్రహారం ఉండేది. ఆ అగ్రహారంలో అగ్నిస్వామి అనే బ్రాహ్మణుడు ఉండేవాడు. అతడు దానకర్ముడు, వేదపారంగతుడు. అతనికొక కూతురు. పేరు మందారవతి. దేవతలకు తగిన సుందరి. మందారమాలికలాగ చూపరుల నేత్రభృంగాలను హరిస్తూ ఉండేది. ఆమె సౌందర్యం దిక్కులంట వ్యాపించింది. ఆమెను పెళ్ళాడాలని పలువురు సత్కులాలలో పుట్టిన బ్రాహ్మణ కుమారులు అడిగారు.

ఒకమారు ముగ్గురు బ్రాహ్మణ యువకులు ఆమె తండ్రిదగ్గరకు వచ్చి ఆమెను కోరారు. వారు ముగ్గురూ సుందరులు, పరస్పరం పోటీపడుతున్నారా అన్నట్లు సమాన రూపవంతులు; నాకే కన్యను ఇవ్వాలి, నాకే ఇవ్వాలి అని స్పర్థపడుతూ కోరారు. 'కన్యను మాలో ఒక్కరికి యిచ్చారో, తక్కిన ఇద్దరూ మరణించినట్లే అనుకోండి' అంటూ తొందరపెట్టారు.

తండ్రి వారి మాటలకు భయపడిపోయాడు. వారిలో ఒక్కరికీ కన్యను ఇవ్వలేదు. కాని వారు ముగ్గురూ అక్కడే ఉండిపోయి కనులకు ఆనందం కలిగించే సౌందర్యామృతవాహిని అయిన ఆ కన్యను చూస్తూ వెళ్ళేవారు.

కొంతకాలానికి బ్రహ్మనిష్ఠురతవల్ల, ఆ సుకుమారి చూపరుల కన్నులకు ఉత్సాహం కలిగించే సౌందర్యంతోపాటు మరణించింది. మనస్సును ఆనందపెట్టేది, నేత్రరసాయనమయినది ఏదైనా ఉంటే, నిర్దయుడయిన విధి చాలకాలం సహించడు.

ప్రాణాలుపోయి, అరటిచెట్టులాగ పడిపోయిన ఆ మందారవతిని చూచి, ఆమె కాంతిచంద్రికలు చుట్టూ మూగే చకోరపక్షులవంటి ఆ ముగ్గురు బ్రాహ్మణులూ చాల శోకించారు. ఒకడు ఆమె చితిభస్మం పూసుకొని, జడదారి అయి ఎక్కడికో దేశాలు పట్టుకొని వెళ్ళిపోయాడు. రెండవవాడు ఆమె అస్థికలు తీసుకొని తీర్థాలలో కలపడానికి బయలుదేరాడు. మూడవవాడు ఆమె చితిబూడిదలోనే పొర్లాడుతూ శ్మశానంలోనే కాపురం పెట్టాడు. స్త్రీల సౌందర్యానికి మనస్సులు కోల్పోయి రాగులు చేయరాని పని ఏమిటి?

భస్మం పూసుకొని జడదారి అయి దేశాలుపట్టిపోయిన మొదటివాడు ప్రపంచమంతా తిరిగాడు. ఒకనాడు రుద్రశర్మ అనే బ్రాహ్మణుని ఇంటికి వెళ్ళాడు. గృహ యజమాని అతనిని భోజనానికి ఆహ్వానించాడు. అతడూ అంగీకరించాడు.

అప్పుడు ఆ యజమాని పిల్లవాడు ఏడవడం ప్రారంభించాడు. తల్లికి కోపం వచ్చి ఆ పిల్లవాడిని పొయ్యిలో పడ

...బృహత్కథామంజరి

వేసింది. పిల్లవాడు పూర్తిగా కాలిపోయాడు. అతిథి 'ఛీ, భోజనంమీది ఆశతో ఎలాటి చండాల గృహం ప్రవేశించాను ?' అని గొణుగుకొంటూ, భోజనం మానుకొన్నాడు.

గృహస్థుకు ఈ సంగతి తెలిసింది. తనవద్ద ఉన్న ఒక ప్రాచీనగ్రంథం పైకితీశాడు, దానినుంచి సిద్ధమంత్రం ఏరి, పఠించి, తన పుత్రుణ్ని బతికించుకొన్నాడు, దానిని చూచి అతిథికి ఆశ్చర్యం కలిగింది. క్షణంసేపు ఆలోచించాడు. తన ప్రియురాలిని కూడ బతికించుకొందామనే ఆశతో రాత్రి అందరూ నిద్రపోయిన తర్వాత, ఆ గ్రంథంనుంచి సిద్ధమంత్రం ఎత్తివ్రాసుకొని తొందరగా బ్రహ్మసేహా గ్రహారం శ్మశానానికి బయలుదేరాడు, తిండీ తిప్పలూ మానుకొని.

శ్మశానం చేరి చూడగా అస్థులతో తీర్థయాత్రకు వెళ్లిన రెండవవాడు తిరిగి వచ్చాడు. శ్మశానంలోనే కాపురం పెట్టిన మూడవవాడు అక్కడే వున్నాడు. వారిద్దరికీ తన మంత్రం సంగతి చెప్పాడు. ముగ్గురూ కలిసి, ప్రియురాలి చితిభస్మాన్ని రాశిగా చేర్చారు. మంత్రవేత్త అయిన మొదటివాడు మంత్రం పఠిస్తూ ప్రోక్షించాడు. బ్రాహ్మణకన్య ఆ చితి నుంచి మళ్లీ లేచికూచుంది.

లావణ్య లలితాకారంతో మన్మథాగ్నిని రగిలిస్తూ, అమృతం విషం కలిసిన పాలకడలి తరగలాగ కదులుతూ, చంద్రుని వంటి ముఖంతో, గల గలలాడే మేఖలతో, కదలుతున్న కలువ కన్నులతో లోకాన్నే మోహింపజేస్తూ, కాముని అరవింద బాణంలాగవున్న ఆ కామినినిచూచి, వారు ముగ్గురూ విస్మయం, ఆనందం, కామం—ఈ మూడుభావాల సంఘర్షణతో 'ఇదినాకే, ఇ ది నా కే, ఇదినాకే' అని అంటూ ముందుకు దూకారు.

'ఈ తన్వి నా మంత్రంతో బతికి లేచింది; నేను ఈమెను తీర్థయాత్ర చేసి సంపాదించాను. ఈమె చితి భస్మం నేను కాపాడాను. అందువల్ల నాదే' అంటూ ముగ్గురూ కలహించారు.

బేతాళుడు ఈ కథ చెప్పి, 'రాజా, ధర్మంప్రకారం ఆ కన్య ఎవ్వరిదో చెప్పు. తెలిసీ చెప్పకపోయావా, నీతల బద్దలవ్వుతుంది.' అని ప్రశ్నించాడు.

రాజు శాపానికి భయపడి 'మంత్రాలతో ఆమెను జీవింప జేసినవాడు తండ్రి అవుతాడు. తీర్థాలలో అస్థులు కలపడం పుత్రుని పని. కనుక రెండవవాడు కొడుకు అవుతాడు. బేతాళుడా, ధర్మం ప్రకారం చూస్తే, ఆమె చితి బూడిదలో పొర్లుతూ శ్మశానంలో కాపురం పెట్టినవాడే ఆమెభర్త' అన్నాడు.

రాజుకు మౌనభంగం కలుగగానే భుజంమీది శవం మళ్లీ ఎగిరిపోయి శింశుపా వృక్షశాఖకు వ్రేలాడుతూ వుండిపోయింది.

విక్రమసేనుడు మళ్లీ శింశుపావృక్షం ఎక్కి శవాన్ని దించి భుజంమీద వేసుకొని బయలుదేరాడు మహావేగంతో. 'రాజా మరొక కథ చెబుతాను విను' అని బేతాళుడు చెప్పడం ప్రారంభించాడు.

పాటలిపురంలో విక్రమకేసరి అనేరాజు ఉండేవాడు. అతనికి తగినట్టి కుమారుడు పరాక్రమ వంతుడు. అతనిపేరు పరాక్రమకేసరి. అతనివద్ద ఒక పెంపుడు చిలుకవుండేది. అది సర్వ శాస్త్రాలలోను పాండిత్యం కలది. స్త్రీలను సంతోష పెట్టడం ఎలాగో దానికితెలుసు; మర్మాలు తెలుసు; అతీత అనాగత జ్ఞానంతో దాని మనస్సు పరిపాకం పొందింది.

ఒకమారు రాజకుమారుడు పరాక్రమ కేసరి దానిని అడిగాడు 'నాకు ఎవతె భార్య అవుతుంది?' అని. ఆ చిలుక పచ్చని తన రెక్కలు, కాళ్లు అల్లలాడిస్తూ తానున్న బంగారు పంజరాన్ని మరకతమంగళం చేస్తూ ఇలా అన్నది: 'రాజకుమారా! మగధాధిపతి అయిన చంద్రావలోకుని కుమార్తె చంద్రప్రభ నీకు భార్య అవుతుంది.' అన్నది. దాని మాటలు విని రాజకుమారుడు వెంటనే మన్మథవికారానికి లోనయ్యాడు. కాముడు సంకల్పంతో పుడతాడు అనే లోకవాడుక నిజముయింది.

ఆ మగధ రాజకుమారివద్ద ఒక పెంపుడు గోరువంక వుంది. దాని పేరు సోమిక. అది పాటలీపుత్ర రాజకుమారుని

భర్త తన్ను చిలుకతో అన్ని విధాల [illegible] అవమానమయింది. ఆ గోరువంక సల్లాప సందర్భంలో 'పాటలీపుత్ర రాజ కుమారుడే నీకు భర్త అవుతాడు' అని రాజకుమారికి చెప్పింది. దానిమాటలకు రాజకుమార్తెకూడా పాటలిపుత్ర రాజ కుమారిని తలచుకొని విరాళి పొందింది.

పాటలిపుత్ర రాజుకు తన పుత్రుని కోరిక తెలిసింది. అతడు మగధరాజును అడిగాడు తన కుమారునికి కుమార్తెను ఇవ్వమని. మగధరాజు మహా వైభవంగా వివాహం జరిపాడు. పరాక్రమకేసరి రోహిణి సహితుడైన చంద్రునిలాగ తన చక్కని కుంకుమపూవు తోటలలో ఆమెతోపాటు విహరించాడు.

చిలుక, గోరువంకలు విడివిడి పంజరాలలో ఎందుకని ఒకే పంజరంలో పెట్టారు. ఒకనాడు చిలుక గోరువంకతో అన్నది! 'నేనెంతో ప్రేమకు పాత్రురాలినైనా నమ్మి [illegible] పోరిక అన్నదికదా 'పురుషులు కృతఘ్నులు, క్రూరులు, అందువల్ల నీతో ప్రణయ సంబంధం నాకిష్టం లేదు' అని. చిలుక ఆ మాటలు విని 'ఏమిటి విపరీతంగా అంటున్నావు? పాపానికి పుట్టినిల్లు ఆడవారు' అన్నది.

ఆ రెండింటికీ ఇలా వాదం పెరిగిపోయింది. రెండూ రాజకుమారునివద్దకు వెళ్ళి న్యాయం అడిగాయి. ఓడిపోయే వారు ప్రత్యర్థికి యావజ్జీవం దాస్యం చేస్తామని పందెం వేశాయి. స్త్రీ పురుషులలో ఎవరు కృతఘ్నులో తెలుపమని కోరాయి. రాజకుమారుడు 'మొదట మీరు స్త్రీ పురుషుల దోషాలు చెప్పండి. విని న్యాయం చెబుతాము' అని నవ్వుతూ అన్నాడు.

(ఇంకా ఉంది)

వివాహం ●

శ్రీ సి. ఎస్. వెంకటాచలంగారి సోదరుడు చి. రామకృష్ణకి శ్రీ వి. బుచ్చిరామయ్యగారి ద్వితీయ పుత్రిక చి. సౌ. శారదకి డిసెంబరు 12 వ తేదీన రాజమండ్రిలో వైభవంగా వివాహం జరిగింది. వివాహానికి పలువురు ప్రముఖులు విచ్చేసి వధూవరులని ఆశీర్వదించారు.


* * *

ఢిల్లీ దక్షిణ భారత నటీనట సమాఖ్య వారు జనవరి 8వ తేదీన గాంధి దర్శన్ రంగశాలలో శ్రీ జి. వి. సుబ్రహ్మణ్యం రచించిన "ఇదమ్ జగత్" నాటకాన్ని ప్రదర్శించారు.

"ఈ లోకంలో అంతా డబ్బుతోనే వుంది" అనే సత్యాన్ని హాస్య భరితంగా చిత్రించే ఈ నాటకానికి మూలం "పైసాబోల్తాహై" అనే హిందీ నాటకం. ●

వేలంవెర్రి తగ్గాలి!

కె. రామలక్ష్మి



పెళ్ళి అయేదాకా కన్నెపిల్ల ఏ వేషం వేసినా చెల్లుతుంది. కాని ఆ మూడు ముళ్ళు పడేసరికి, ముక్కుకి తాడువేసినట్టు—అమ్మాయికి హుందా రావాలి, నిదానం రావాలి. పెళ్ళిఅవగానే పెద్దరికం వచ్చేయాలా? అని ప్రశ్నిస్తే నేనేం చెప్పలేనుగాని, పెళ్ళయాక సరదాగా చెలాకీగా ఉన్నా వేషం తీరులో తగినంత మార్పు రాకపోతే అందం లేదు. చెవులకి గాజులంతేసి రింగులు, ముంగురులు, మొదలైనవి దిద్దుకునే వయస్సు పెళ్ళితో దాటుతుంది. ముఖానికీ, మన పొజిషనుకీ తగినట్లు దుస్తులూ, వస్తువులూ ధరించడంతో హుందా వస్తుంది.

పెళ్ళినాటిదాకా ఎంతో అందంగా నాజూకుగా ఉండే అమ్మాయిలు పెళ్ళయి రెండుమూడునెలలు దాటగానే ఇంటా—బయటా అన్న వ్యత్యాసం కన్పరచడం ప్రారంభిస్తారు. అదెంతదాకా అంటే—ఇంట్లో మనిషిని వీధిలో చూస్తే పోల్చుకోలేనంతదాకా! ఇంట్లో పెంటచ్చిలాగా ఉన్నా ఫరవాలేదు—వీధిలో మటుకు వేషం కావాలని అమ్మాయి అనుకుంటే చాలా పొరపడుతూందన్నమాట. కంటికింపుగా వండివార్చడం ఎంత ముఖ్యమో కంటికింపుగా వడ్డించే మనిషి శుభ్రంగా ఉండడం కూడా అంతఅవసరం. 'నేకొన్న కనకాంబరంచీర కట్టుకో' అని శాసించే భర్తలపాలిట ఏ కన్నెపిల్లా పడకూడదని కోరుకున్నా అటువంటివి నిత్యజీవితంలో ఎదురైతే ఏం చేయాలి? అన్నది కూడా అమ్మాయికి సమస్యే. 'పెళ్ళిచేసుకున్నంతమాత్రాన నేను మనిషిని కానా?' అంటూ ఓపిక ఉన్నంతకాలం దెబ్బలాడుకోవచ్చు కాని వైవాహిక జీవితం ఆడదాని ఓపికని ఇట్టే తినేస్తుంది! అందుకే రాలుగాయి అమ్మాయికూడా జీవితంలో రాజీ పడిపోతుంది. ఈ రాజీపడ్డం దగాపడ్డంకాదు; ఆత్మవంచన కాదు. అది



కుమారి పుష్పం హైదరాబాద్ వాస్తవ్యులయిన లెఫ్టినెంట్ కల్నల్ బాలసుబ్రమణ్యంగారి కుమార్తె. శ్రీమతి మాలతీ శ్రీనివాసన్ శిష్యురాలు. ఇటీవల కుమారి పుష్పల ఆరంగేట్రమ్ మదరాసులో ప్రదర్శించారు. సంగీతం, తల్లి శ్రీమతి కల్యాణం బాలసుబ్రమణ్యం, మేనత్త శ్రీమతి సుశీలా అచ్యుత రావున్ ఏర్పాటు చేశా॥

జీవితం హాయిగా సాగిపోవడంకోసం పడ్డ రాజీ. దీనికి దోహదంచేస్తుంది—వయసుతో పాటు వేలంవెర్రి తగ్గితే. ఫేషనే అయినా గుర్రపుకుచ్చులూ అవీ వివాహితలకి బాగుండవని గ్రహిస్తే చాలు. పెళ్ళయిపోయిందికదా అని ఏబ్రాసిగా తయారవడంకూడా ప్రమాదమే — అందుకే హుందా ప్రధానంగా బట్టలు ధరించే అలవాటు చేసుకోవాలి గాని, ఫేషను కదా అని తయారు కాకూడదు. జీవితాని కొక మేరీడ్ దృక్పథం యివ్వాలి.


ఇదివరకు లోలా, ఉన్న డబ్బంతా గాజులకీ పూసలకీ దండగ చేయడానికి అవకాశం ఉండదు—చాలామటుకు డబ్బంతా ఇంటికే కర్చవుతుంది కద! డబ్బు కర్చుకాక మూల్గుతున్న భర్తలుంటే తప్పించి విలువలేని ట్రింకలెట్స్‌కి డబ్బు దండగ చేయడం అర్థంలేని పని.

ఇంట్లో పనిపాటలు చేసుకొందుకు మోడల్‌లా చీరకట్టే నలిగిందని బాధపడుతూ కూర్చోకూడదు. ఇంట్లో పనిపాటలకి వీలైనబట్టలు కట్టుకోవడం, వాటికే వంటచేస్తూ చేతులు తుడుచుకోకుండా ఉండడం ముఖ్యం. తన బట్టలే కాకుండా భర్తగారి బట్టలుకూడా జాగ్రత్తగా చూడవలసిన బాధ్యత అమ్మాయిది. బొత్తాము తెగిన చొక్కాతో భర్తను వీధిలోకి వెళ్ళనివ్వడం పాపం కాదుగాని ఇంట్లో పెళ్ళాంగారుంటూ అలా వెళ్ళడం దైన్యావస్థే! అతగాడంటే అంత శ్రద్ధకాబోలు అనుకుంటారు పైవాళ్ళు. బూట్లు తుడవడం లాంటివి మొదటే చేయకుండా ఉండాలి గాని అలవాటుచేసి తరవాత దెప్పి, ఏడ్చి లాభం లేదు. 'మా అమ్మ చేసేది' అని వారంటే, వీలైనంత తియ్యగా 'ఆమెగారికే పంపించకూడదు?' అనే నా స్నేహితురాలిని గురించి అత్తయ్యకి చెప్తే 'ఎంత తెలివైనదే' అంటూ అబ్బురపడిపోయింది—అత్తయ్య. అణిగిమణిగి ఉండకుండనే, గౌరవం పోగొట్టుకో కుండానే ఉండాలంటే — హుందాతనం మరిచిపో కూడదు అమ్మాయి. హుందాగా ఉన్న ఆడదాన్ని తిట్టుకుంటూ నేనా గౌరవిస్తారు—మగవాళ్ళు.

(వచ్చేవారం: నవతిమాత్ర

తీరని బాధ

కె. గౌరీసుందరి



శ్రావణం వచ్చింది.

ఊరంతా చాలా హడావిడిగా ఉంది.

ముత్తయిదువులు పేరంటాలకు వెళ్తున్నారు. పట్టు పరికిణీ కుచ్చెళ్లు బురదలో పడకుండా చేత్తో ఎత్తి పట్టుకుని, మరియొక చేత్తో రుమాలులో మూట కట్టిన శనగలు భద్రంగా తెచ్చుకుంటున్నారు, ఆంధ్రుల ఆడబిడ్డలు.

క్రొత్త కోడళ్లు వారి కోరికలను తల్చుకుని వారినోము ఫలించాలని పూజలు గావిస్తున్నారు.

'వదినగారూ!' పిల్చాను ఇవతల నుండి.

'రామ్మా, భారతమ్మా. పేరంటాళ్లు వస్తారనే హడావిడి పడుతున్నాను. ఇంకా చీరైనా మార్చుకోలేదు. ఇప్పుడే కీళ్లన్నీ కట్టేను. ఈ మధ్య ఓపిక కూడా తగ్గుతోంది. కూర్చుంటే లేవలేను. లేస్తే కూర్చోలేను. అన్నీ ఒక్కర్తినీ చేసుకోవాలంటే తెమలడం లేదు. అయ్యో! నా మతిమండా! నిన్ను గడపలో నిల్చోపెట్టే మాట్లాడుతున్నాను, చూడు. లోపలికి రా. అమ్మా' స్వాగత వచనాలు పలికారు, సీతమ్మగారు.

'ఏం వదినగారూ! సుభద్ర లేదా ఇంట్లో?' అన్నాను, చాపమీద చతికిల పడుతూ.

'ఆఁ! వుందమ్మా. వాళ్ళమ్మకి సీరియస్సుట. ఉత్తరం రాసారు. వెళ్తానంటోంది' వొక్క పలికింది.

'అలాగా! ఏమిటో జబ్బు.' ఆశ్చర్యంగా ఆతృతగా అడిగాను.

'జబ్బేం ఉండదులే. ఏదో చూడాలన్పించింది కాబోలు కూతుర్ని' సాఫీగా అనేసింది, సీతమ్మగారు.

'అదేమిటి వదినగారూ ఎంత సీరియస్‌గా ఉండకపోతే అలా రాస్తారు. ఎంతకైనా కన్నతల్లి. సుభద్ర అయినా చిన్నపిల్ల. దానికీ ఆతృతగా ఉంటుంది' నచ్చచెప్పే ఉద్దేశ్యంతో అన్నాను.

'ఆవిడకి ఇలా అస్తమానం వస్తుందిలే. ఈ శ్రావణానికి మా అమ్మాయి వస్తుంది. సరదాగా ఉంటారు. ఇలాంటి సమయాల్లో కాకపోతే కోడలనుకోవడం ఎందుకు?' చాలా తేలిగ్గా తీసి పారేసింది.

నిజానికి సుభద్ర అత్తవారింటికి వచ్చి ఏ అచ్చటా ముచ్చటా తీర్చుకుంది? ఎప్పుడు చూసినా వంటా వార్పుతోనో, పప్పు రుబ్బటం లోనో ఉంటుంది. పెళ్ళయిన కొత్తలో అందంగా, లావుగా ఉండేది. ఈ రెండేళ్ళకే సగం అయింది.

ఆవిడ మనస్తత్వాన్ని తలచుకుంటే

తీరని బాధ

అక్కడ ఉండబుద్ధి కాలేదు.

'వదినగారూ మళ్ళీ వస్తాను. ఇవాళ కాస్త పనుంది' అని తొందరగా సెలవు తీసికొని బయల్దేరేను.

వాన సూచనలు కన్పిస్తున్నాయి. ఐనా వాతావరణం చాలా ప్రశాంతంగా వుంది. కానీ, నా మనస్సులో మాత్రం తుఫాను రేగిపోతూంది.

'ఛీ. ఏం మనుష్యులు! ఏం లోకం. ఇరవై ఏళ్ళయినా నిండని సుభద్ర కాపురం చేస్తోంది. తల్లి ప్రాణం కంటే ఎక్కువా ముచ్చట్లు, సరదాలు? తల్లిని చూడ్డానికి పంపించనివాళ్ళా మనుష్యులేనా?

అకస్మాత్తుగా చచ్చిపోతే ఆ తల్లి? అప్పుడు పంపిస్తుందా ఈ సీతమ్మ. తన కూతురంటే తన కెంత ప్రేమో అలాక్కాదూ సుభద్ర తల్లికి మాత్రం! చిన్నప్పట్నుంచీ లాలించి పెంచి పెద్ద చేస్తుంది తల్లి. కొన్ని సంవత్సరాల బంధం ఒక్కరోజుతో తీరిపోతుంది. ఆనాటి నుంచీ సర్వ హక్కులు పరాయి వాళ్ళవై పోతాయి.

'మా అమ్మాయిని మా యింటికి పంపించండ'ని అర్థించాలి. ఇంతేకదా! లోకం తీరు.

ఆఖరి క్షణాల్లోనైనా అమ్మని చూడలేక నేనెంత బాధపడుతున్నానో, ఇదే బాధ. జన్మజన్మలకీ తీరని బాధ 'అమ్మా నిన్నెంత క్షోభ పెట్టానో కదమ్మా'

నా మనస్సు పాతిక సంవత్సరాల వెనక్కు వెళ్ళింది.

వేసవికాలం అది. విద్యార్థులకు సెలవులు. అమ్మని చూసి రెండేళ్ళు దాటుతోంది. నా మనస్సు అమ్మ మీదకు వెళ్ళింది. 'ఒక్కసారి అమ్మని చూసి వస్తే' అని మనస్సు పీకుతోంది. వేసంగి సెలవులకు, మా దగ్గరే ఉండి చదువుకుంటూన్న మరుదులు నలుగురూ తల్లి తండ్రుల వద్దకు పల్లె వెళ్ళిపోయేరు. ఒక్క ఆడబడుచు మాత్రం ఇక్కడే ఉండిపోయింది.

'రాజ్యం, ఏమిటి చదువుతున్నావు?' అంటూ వెళ్ళేను. నేను వెళ్ళగానే చదువుతున్న నవల మూసి ప్రక్కని పెట్టేసి,

'ఏం వదినా' అంది రాజ్యం.

'రాజ్యం. నువ్వు మీ అన్నయ్యగారికి సాయం ఉంటే రెండురోజులు నేను మా ఊరు వెళ్తాను' సమాధానం కోసం చూస్తూ అడిగేను.

'అమ్మో నేనా! ఒక్కర్తినీ ఉండలేను'


'మా అమ్మగార్ని చూడాలనిపిస్తోంది రాజ్యం. ఒక్క రెండురోజులేగా.'

'నేనుండలేను బాబు.' నిక్కచ్చిగా అనేసింది రాజ్యం. 'నేను రేపే వెళ్ళిపోదామనుకుంటున్నాను మా వూరు' వెళ్ళాలనుకుంటున్నాని వచ్చిన రాజ్యానికి వదిన వెళ్ళాలనుకునేటప్పటికి తన ప్రయాణం గుర్తొచ్చింది.

'నేను వంట బాధ్యత లేం లప్ప. చెప్పను. నీకు సాయంగా పక్కింటి మామ్మగారుంటారు.'

'లేదు వదినా నాకూ మా అమ్మని చూడాలనుంది.' పదిరోజులై వచ్చిన తనకే తల్లిమీద బెంగ వస్తే రెండేళ్ళు చూసిన నాకెంత బెంగగా వుంటుంది?

మానవత్వం లేని మనుష్యులు. దేవుడెలా సృష్టించాడో. ఎప్పుడో ఒకప్పుడు తనూ అత్తవారింటికి వెళ్ళవలసిందే. పోనీ జ్ఞానం లేని పసిపిల్ల కాదు. పద్దెనిమిదేళ్ళు దాటేయి. తనకే ఇటు



మీరు త్రాగే కాఫీ చిక్కగా, కమ్మగా, స్ట్రాంగ్‌గా మరియు క్షణంలో కావాలంటే...

బ్రూ
మీకు కావల్సింది అదే



చిక్కని, స్ట్రాంగ్
కాఫీ చికరి బ్లెండ్
క్షణంలో తయారౌతుంది!
సేద దీర్చి, ఉల్లాసాన్నిచ్చుటలో
దాన్ని మించినది లేదు.

బ్రూక్ బాండ్
బ్రూ ఇన్‌స్టెంట్
కాఫీ చికరి బ్లెండ్

వంటి పరిస్థితి వస్తే! ఎవరి సౌఖ్యం వారిదే ఎంత చదువుకుంటే ఏం? మనిషికి మంచీ న్యాయం లేకపోయాక.

ఇంటి ఆడబిడ్డని నొప్పిస్తే జయం కాదు. పోనీ రాజ్యం వెళ్ళిపోతానంది. తను వెళ్ళాక ఎలాగైనా భర్తను బ్రతిమాలుకుందామనుకున్నాను. ప్రతి స్త్రీ తన భర్త ఆదరణ తప్ప ఏమీ కోరుకోదు. పతి ఆదరిస్తే చాలు. ఇంకేమీ అక్కర లేదు. తన భర్త తనకు ప్రేమ భిక్ష పెడితే చాలు. ఆ భార్యకు.

నేనూ అదే భగవంతుణ్ణి ప్రార్థించేను. కాని భక్తుర్ని దేవుడు ఇంకా పరీక్షిస్తాడు. నిజమైన భక్తుడా, కాదా, అని.

'నా చెల్లెల్ని ఒక్కర్తినీ వదిలేసి ఎలా వెళ్తావు?' అని సమాధానం వచ్చింది ఆయన నుండి, తల్లిని చూడాలని ఉందని చెప్తే.

భర్త మాటకు ఎదురు చెప్పలేరు ఆంధ్రుల కోడండ్రు. సరె ఆ వేసంగి గడిచిపోయింది. యధాప్రకారం స్కూలులో చేరడానికి మరుదులు వచ్చారు. కాని అమ్మని చూడ్డం పడలేదు నాకు. రోజులు అతివేగంగా గడిచిపోతున్నాయి.

'అమ్మకు సీరియస్‌గా ఉంది వెంటనే రావలసింది' అని రెండుముక్కలు వ్రాసేరు అన్నయ్య. ఇటువంటి సమయంలోనైనా వెళ్ళాలని ప్రయాణమయ్యాను

తీరని బాధ

'వదినా మా పరీక్షల్లో వెళ్ళిపోతే ఎలా?' అన్నారు మరుదులు. వాళ్ళకి వెనక్కాల వారి అన్నగారి 'ధన్' వుండనే వుంది. అవి క్వార్టర్లీ పరీక్షలు. మనస్సుంటే మార్గం వుంటుందనే సామెత నాకు వర్తించదు. పోనీ తెగించి ధైర్యంగా వెళ్ళిపోదామా అంటే ఇక కాపురం సవ్యంగా వుంటుందని నమ్మకం లేదు.

క్యాలెండరులో పేజీలు తిరుగుతున్నాయి. పుట్టింటినుండి రమ్మని ఉత్తరాలు వస్తూనే ఉన్నాయి.

ఇంట్లో అత్త, ఆడబడుచులు, మరుదులు. చాలా హడావిడిగా ఉంది. పిల్లల ఏడుపులు, పేచీలు. ఆ సమయంలోనే మళ్ళీ ఉత్తరం వచ్చింది.

'ఇదే ఆఖరి ఉత్తరంగా భావించవలసిందని.

'మీ అమ్మగార్కి పాపం చూడాలని ఉంది కాబోలు. అలా రాయించారు' అత్తగారి సానుభూతి. 'కులాసాగానే ఉండిపుంటారు.' నాకు నవ్వాలో ఏడ్వాలో తెలియలేదు ఆ పెద్దావిడ మాటలకు. మనస్సులో బాధ ఎక్కువైపోయింది. కాని ఏం చెయ్యడం? ఎలా?

'అమ్మా ఎందుకే పెళ్ళిచేసేరమ్మా. ఎవరి సుఖంకోసం. కన్నతల్లిని చూడ్డానికి పంపించలేకపోతున్నారు. కన్నబిడ్డల మీద తీపి కన్నవారికే తెలుస్తుందంటారు

కాని ఈవిడ ఆరుగురు బిడ్డల్నికన్నా ప్రేమమాత్రం తెలియని స్త్రీ. లేకపోతే కోడల్ని బాధపెడ్తే కాని అత్తగార్కి తృప్తిగా ఉండదా! తనకూతురూ అత్తవారింటికి వెళ్ళింది. ప్రతిపండక్కి తన కూతురు తన ఇంటికి రావడం లేదూ? అలాగే నాకూ తల్లిదండ్రుల్ని చూడాలనుండదూ! తన కూతుళ్ళపై తన కెంత మమకారమో నా తల్లికి కూడా నాపై అలా వుంటుందని తెలియదూ! ఇక్కడున్నా నా ప్రాణం ఎంత కటకటలాడిపోతోందో ఎవరికి చెప్పుకోను? ఏం చెయ్యను. ఆ భగవంతుడూ నాపై చిన్న చూపే చూసేడు. ఎంత అత్తగారైనా తల్లిప్రేమను దూరం చేస్తుందా? తనకూతురికి మంచి అత్తగారు దొరికింది. అందుకే ఆవిడకే బాధా లేదు. ఏమీ లేకపోయినా ఉత్తరాలు రాయించి కూతుర్ని రప్పించుకుంటుంది. అలాగే అనుకుంటున్నారు అమ్మకూడా. ఎవరికెటువంటి బుద్ధులుంటే ఎదటివాళ్ళు అలాగే అనుకుంటారు. నాలో నేనే కుళ్ళి కుళ్ళి ఏడ్చేను.


'మీ అమ్మగారికి బాగానే ఉందిట. మనిషిని పంపించేనురే' ఆయన వచ్చి రాత్రి చెప్పారు.

'మనస్సు దిట్టంచేసుకుని ఉన్నాను. అమ్మ మంచంమీదే వుంది. కదల్లేకపోతోంది. అంతా వచ్చారు. నువ్వు ఒక్కర్తివే రాలేదు. నిన్ను కలవరిస్తోంది అమ్మ'—అన్నయ్య ఉత్తరం.

నాలో ఉడుకుమోత్తనం, కోపం అన్నీ వచ్చాయి. కాని ఈ మొండివాళ్ళతో ఎలా? రోజూ మనిషిని పంపిస్తూనే ఉన్నారు. ఇంట్లో అంతమంది ఉన్నప్పుడు కూడా నన్ను పంపించడానికి ఏం బాధ వాళ్ళకి? వీళ్ళా మనుష్యులేనా అన్నభావం మాటిమాటికే కల్గుతోంది. భర్త 'ఊఁ' అంటే చాలు ఇంకేం ఫర్వాలేదు కాని అసలు ఆయనే వెళ్ళనివ్వకపోతే ఇంక మార్గమేమిటి? అమ్మకెలావుందో? అసలే బలహీనంగా వుంటుంది. నా మనస్సు పరిపరి విధాల వెళ్ళిపోతోంది.

రోజులు భారంగా గడుస్తున్నాయి.

పెద్ద ఆడబడుచూ మొగుడూ వచ్చారు.



మా పినతండ్రి కొడుకు ఉత్తరం వ్రాసాడు. 'ఇదే టెలిగ్రాంగా భావించుకో వలసింది. అమ్మ పరిస్థితి ఏమీ బాగు లేదు. నీకోసమే ఇంకా ప్రాణం విడవ లేదు' ఈసారి రమ్మనికూడా వ్రాయ లేదు.

నేను తెగించి ప్రయాణమయ్యాను. బండి తెప్పించుకున్నాను. ముందే పసి గట్టిన అత్తగారూ ఆడబడచూ రామా పురం వెళ్ళిపోయేరు.

నీరు గారిపోయేను, నేను చేసేదిలేక. 'ఇంట్లో అల్లుణ్ణి పెట్టుకుని నీ పెళ్ళాం ఎలా వెళ్తుంది? దేనికైనా సమయం ఉండాలి' అని మామగారు హెచ్చరించేసరికి, తండ్రి మాటలకు గౌరవం ఇచ్చాడా సుపుత్రుడు. నిస్స హాయురాలినయ్యేను.

గదిలోనే పడుక్కుని కుమిలి కుమిలి ఏడ్చాను. ఎవరికి అల్లుడు? నాకా అల్లుడు! అల్లుణ్ణి ఇంట్లో వదిలి వెళ్ళిన అత్తగారికి అల్లుడు కాదు. కట్టుకున్న భార్యకు అక్కర్లేదు ఈ అల్లుడు. నాకూ అల్లుడు. అల్లుడట. ...అల్లుడు.

ఇంక నేను రానసే అనుకున్నారు కాబోలు. అంతా నాకు అమ్మమీద ప్రేమ లేదనుకుంటారు. అంతే గా. అంతకుమించి ఇంకెవరూ ఏమీ అను కోరు. అమ్మా! నువ్వూ అలాగే అను కుంటావామ్మా! అలా అనుకోకమ్మా. నువ్వైనా నా బాధ అర్థం చేసుకోమ్మా. ఇక్కణ్ణుంచి నేను చెప్తే మాత్రం నీకేం వినిపిస్తుంది, నా పిచ్చి కానీ. నాకోసం నువ్వు చూడకమ్మా! ఈ లోకంలో ఇంకా ఎందుకు? త్వరగా వెళ్ళిపోమ్మా. నువ్వు బ్రతికుంటే రావా

తీరని బాధ

అని నేను ఇంకా బాధపడుతూనే ఉంటాను. పండగలకీ, పున్నానికీ ఎప్పుడూ వెళ్తాననలేదు. ఈ సమయంలో వెళ్ళమని వాళ్ళే పంపించవలసిందిపోయి వెళ్తానంటే ఇన్ని ఆటంకాలు పెడుతున్నారు. నవమాసాలుమోసి కని పెంచి పెద్దచేసి మంచి సంబంధముని చేసారు. ఎంత మంచివాళ్ళో! అవసరం వచ్చినప్పుడు మంచితనం చూపించాలి. ఇంక చచ్చిపోయాక చూడనా? అంతే అంతే చూడాలి.' కన్నీళ్ళు కూడా కరువయ్యాయి.

'భారతి' నెమ్మదిగా పిల్చారు ఆయన నన్నూనే. నాకు ఆశ్చర్యమేసింది. ఏదో వార్త తెచ్చారు ముఖమే చెప్తోంది. ఈ ఇంట్లో అందరికీ నటన బాగా వచ్చు. ప్రశ్నార్థకంగా చూసాను.

'భారతీ మీ అమ్మగారు పోయారుట.' నీ కెంతో ఏడుస్తావని నాకు భారంగా చూపిద్దామని చెప్పారు ఆయన.

'అమ్మ పోయిందా! అమ్మ చచ్చి పోయిందా! పోయేటప్పుడే నాకింకే బాధా లేదు. అమ్మైనా ఈ లోకంలో నుండి వెళ్ళి పోయింది. ఎప్పుడెప్పుడంటూ రాలు ఏనాడూ ఎలా వచ్చాయో నాకే ఆశ్చర్యంగా ఉంది. తర్వాతం జరిగిందో తెలియదు! నాకు.

కళ్ళు విప్పేసరికి అందరూ నా చుట్టూ చేరి నన్ను ఓదారుస్తున్నారు. నాకంతా అయోమయంగా ఉంది.

'పోనీ ఎవరికి కబురు పెట్టి చూడలేదు. ఒక్కసారి చెప్పి చాలించింది' అత్తగారి మాటలకు ఆశ్చర్యపోయాను నేను. ఏమైనా చేసింది కదా, ఈమాట ఎలా అనగలుగుతోంది?

'చెప్పి' చావడం విచారించింది.

అంతా అయిపోయాక అంతా ఇలాగే అంటారు. అసలు అప్పుడిదాకా నాదే తల్లిమీద ప్రేమ నాకే లేదు.

'నీ వెందుకు వెళ్ళాలి? వెళ్ళకు' అన్నాను వాళ్ళమాటలు వినలేక. నాకు పిచ్చెక్కించుకున్నారు కాబోయి—

'ఒరే మాధవా. తీసికెళ్ళరా ఒకసారి వాళ్ళవూరు చూసొస్తుంది. వెళ్ళకపోతే ఏమనుకుంటారు అందరూ. ఏదో మనమే పంపించ లేదనుకుంటారు.'

వెళ్తానంటే పంపించలేక పోయారు. విరక్తి కలిగి వెళ్ళనంటే బలవంతంగా పంపిస్తున్నారు. ఆయనకు సెలవు దొరకదని నన్నొక్కర్తినే పంపించేరు మా వూరికి.

అన్నయ్య స్టేషనుకి వచ్చాడు నా కోసం. అన్నయ్య తలగుండు చూసేసరికి ఏడుపు ఆగలేదు. అన్నయ్య ఓదార్చేడు. ఎంత ఏడుస్తే మాత్రం అమ్మ వస్తుందా? ఇంకెక్కడి అమ్మ.


అది పల్లెటూరు. అందరూ నన్ను చూసేరు వస్తూంటే. అందరి ముఖాలూ తప్పించుకున్నాను. కాని ఎంతసేపు తప్పించుకుంటాను!

'ఏంటమ్మా! నీ గురించేనా మీ అమ్మ కలవరించింది? ఒక్కసారి వచ్చి చూసి వెళ్తే ఆవిడ ఆత్మకి శాంతి కలిగేది' ఒక ముత్తయిదువు ఓదార్చింది, ఇంట్లో అడుగు పెట్టేసరికి.

'నీ కోసం కలవరించి కలవరించి ప్రాణం వదిలిందమ్మా. ఇంట్లో అంత మంది వుండీ రాలేక పోయావమ్మా!'— ఇంకొకావిడ.

ఇప్పుడు అమ్మ పోయిందనే బాధకన్నా ముత్తయిదువుల మాటలకి బాధ ఎక్కువయింది. ఒకో మాటా కాకుల్లా పొడిచే మాటలతో. అప్పుడుకూడా వాళ్ళకే తల్లితండ్రులమీద ప్రేమ.

'అమ్మా భారతీ! నాన్న రోజూ నుంచీ కాకులు అన్నం ముట్టడం లేదు.



రోజూ కాకులకోసం పడిగాపులు పడి అవస్థ పడేవాళ్ళం. ఇవాళ అన్నం పెట్టగానే కాకులు చుట్టుముట్టేశాయి! వాటికి ఎంత జ్ఞానమో! అమ్మ ఆత్మ శాంతిస్తుందిలే. పోనీ ఈ పదిరోజుల్లోనైనా వచ్చావు. అమ్మని నువ్వు చూడలేక పోయినా, నిన్ను అమ్మ చూస్తుందిలే, పైనుండి,' అన్నయ్య మాటలకు కాస్త ఊరట కలిగింది నాలో.

నేనేదో తప్పు చేసినట్లు చూస్తున్నారు నలుగురు నావైపు. పోనీ అమ్మకే నేను చెప్పేస్తాను. అమ్మ మనస్సుకి శాంతి కల్గితే అంతే చాలు.

అమ్మా! నేను నీ దగ్గరికే వస్తానమ్మా. అప్పుడు నా బాధలన్నీ చెప్పుకుంటాను. అమ్మా! నిన్నింత క్షోభ పెట్టినందుకు క్షమించమ్మా. నేను మాత్రం కావాలని ఏం చేశాను, అమ్మా!'...ఏడుపు కట్టలు తెంచుకుంది.

* * *

ఆయన వచ్చి తలుపు కొట్టడంతో తేరుకున్నాను. నారాయణ్ వెళ్ళి తలుపు తీసాడు. ఇప్పుడు నేనెంత సుఖంగా ఉంటే ఏం లాభం. కడసారి అమ్మని చూడలేక పోయాను. ఇదే నా బాధ. ఎన్నటికీ తీరనిబాధ.

పాపం. సుభద్ర కూడా నాలాంటిదే. నా అంత అదృష్టవంతురాలు అవుతుంది.

ఎంత అదృష్టవంతురాలైనా ఇటువంటి బాధ జన్మాంతరం అనుభవించాలి. మేడలున్నా, మిద్దెలున్నా నౌకర్లున్నా ఈ బాధ ముల్లులా గుచ్చుకుంటూనే ఉంటుంది.

'ఇదిగో భారతి... ఏనాటికైనా నీ పుత్రుడు ఏం పంపించాడో. నీ ప్రయాణం నేనూరి' అంటూ ప్యాకెట్ విప్పారు. ధగధగ మెరిసే, రెండుపేటల నెక్లెస్ పంపాడు. మేచింగ్ నైలాన్ చీరా అన్నీ కొన్నాడు. 'ఇదిగో ఈ చీర చూడు' అని వ్రాశాను అన్న కంచి పట్టు చీరలో కొన్న చంద్రకాంతలు ఇంకా ఏం తెసారు, పాపిష్టిదాన్ని. ఏరంగా ఎలాగో మెరిసిపోతుంది.

సుభద్రను తల్చుకుంటే జాలేసింది. తల్లి ప్రాణం వదిలే ముందు ఎన్నిసార్లు కలవరించి ఏడుస్తూ వుందో తెలుసుకొని ప్రయాణంలోకి వచ్చాను. కాని ఇది తీరని బాధ. ●

వారఫలం

30-1-1970 శుక్రవారం మొదలు 5-2-1970 గురువారం వరకు

మేషం: ప్రయత్నించిన ప్రతిపని సులువుగా నెరవేరుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో తిరిగి అనుకూలపరిస్థితులు యేర్పడతాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృషభం: వృత్తిలో శ్రమవినాద అనుకూలత లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. ఉద్యోగంలో వారం ఆఖరులో కార్యభారం పెరుగుతుంది. అననుకూలమైన వార్తలను వింటారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం: వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. సాటివారితో వాద ప్రతివాదాలు తగవు. వారం ఆఖరులో ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

కర్కాటకం: మీరు యెంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

సింహం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. సాహసములో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు—సంతోషకరమైనవార్తలను వింటారు. బంధువులకు సహాయం చేస్తారు.

కన్య వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వృత్తిలో అనుకూలవార్తలను వింటారు. మిత్రులకు సహాయం చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో వారం ఆఖరులో మొగమాటాలు తగవు. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—విలాస వస్తువులు కొంటారు. వినోద కాలక్షేపాలో పాల్గొంటారు.

తుల అన్ని వ్యవహారాల్లోనూ అనుకూలత లభిస్తుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. లభికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

వృశ్చికం లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగ ఉండదు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

ధనుస్సు వృత్తి వ్యాపారాల్లో మీకార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం మధ్యలో వ్యాపారంలో శ్రమ కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో మీకార్యక్రమాలు తిరిగి బాగా ఉంటాయి.

స్త్రీలకు—అధిక వ్యయం జరుగుతుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

మకరం: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. సాటివారిలో గౌరవం లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. వారం ఆఖరులో అధిక వ్యయం జరుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. దైవకార్యాలు నెరవేరుతాయి.

కుంభం: వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు— అలంకార వస్తువులు కొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

మీనం: సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకోవచ్చును. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు— బంధువుల వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

—మహేష్



జరిగిన కథ

రాజ్యలక్ష్మమ్మగారి కొడుకు రాజశేఖరం అతనికి రాధతో వివాహమైంది. కాని, కొన్నాళ్లకే ఆమె అందరికీ దూరమైపోయింది. రాజశేఖరం రాధ తలపుల్లో పిచ్చివాడైపోయాడు. భరించుకోలేక తనకి హాయిగా వుంటుందని రాధ చెల్లెలు మాధవిని రమ్మని రాసింది రాజ్యలక్ష్మమ్మ. రాజశేఖరానికి మాధవిలో రాధ కనిపించింది. అతనికి కొంత శాంతి కల్గింది. మాధవి అన్నగారు సారధి అతనికి అరుణతో పెళ్లవుతుంది. మాధవిపై సారధి ఎక్కువ అనురాగం కనబరచడం అరుణకి ఇష్టముండేది కాదు. ఫలితంగా యిద్దరి మధ్య వివాదాలు వస్తుండేవి. శ్రీకాంత్ తనని ప్రేమించాడని మాధవికి తెలుసు. కాని, అనురాధ మనసు తెలిసిన మాధవి తనమీద ఆశలు పెట్టుకోవద్దని శ్రీకాంత్‌కి చెప్తోంది. అన్నగార్ని చూడ్డానికని వచ్చిన మాధవికి చాలా బాధాకరమైన సంగతులు తెలిశాయి.

12

రాత్రి పొద్దుపోయేవరకూ అన్నకోసం నిరీక్షించుతూనే వుంది. కొంచెంసేపు పసివాడితో ఆడుతూ కూర్చుంది. జోల పాడి నిద్రబుచ్చింది. తర్వాత ఏదో పుస్తకం తీసుకుని కూర్చుంది. కానీ చదవాలన్పించక మానివేసింది.

పడకకుర్చీ వసారాలో వేసుకుని ఆలోచనల్లో లీనమైపోయింది. ఎప్పుడు నిదరలోకి జారిపోయిందో ఆమెకే తెలియదు. మెలుకువ వచ్చేసరికి బాలభానుని బంగారు కిరణాలు లోకాన వెలుగు నింపుతున్నాయి. అంత పొద్దెక్కేవరకూ ఏనాడూ నిద్రపోలేదామె.

వెంటనే లేచి పెరట్లోకి వెళ్లింది. అరుణ కొడుకుతో ముచ్చట్లు చెబుతోంది. కామాక్షమ్మగారు అంట్లు శుభ్రం చేస్తోంది.

సారధి వచ్చిన ఛాయలే లేవు. రాలేదని ఆ యిరువురూ బెంగతో తల్లడిల్లిపోవడం లేదు. నిశ్చింతగా ఎవరి పని వాళ్లు చేసుకుంటున్నారు.

మాధవికి ఆశ్చర్యం వేసిందెంతగానో. 'అన్నయ్య గురించి వీళ్లకేమీ పట్టదా?' బాధగా గొణుక్కుంది లోలోన.

స్నాన పానాదులు ముగిశాయి. ఏ పని చేస్తూన్నా మాధవి కళ్లుమాత్రం గేటు వైపు చూస్తూనే వున్నాయి. అన్నకోసం ఆతురత పెరిగిపోతోంది ప్రొద్దుతోబాటు. అయినా అప్పటికీ సారధి జాడే లేదు. ఆ యింట్లో వున్న వాళ్లను ప్రశ్నించి మరో జగడం సృష్టించడమెందుకని మౌనం వహించింది మాధవి.

పది గంటలయింది. 'రాడేమో! యీ రోజుకూడా!' అని పీట వాల్చుకుని వడ్డించుకోబోతోంది. గేటు తీసిన చప్పుడైంది. ఒక్క అడుగుతో వసారాలోకి వెళ్లింది.

ఎందరవందరగా వున్న క్రాఫింగుతో, వాడిన ముఖంతో ఎదురయ్యాడు సారధి. చెల్లెల్నిచూసి నవ్వాడు. కానీ ఆ నవ్వులో జీవం లేదు. 'వచ్చావా? వస్తావని తెలుసు! ఈ ఎముకలగూడుని చూడ్డానికి' అన్నట్లుందా నవ్వు. ఆ కన్నులలో ఆనందం మచ్చుకైనా లేదు. అలసిపోయాడేమో, రాగానే కుర్చీలో వాలిపోయాడు.

చేతులు వెనక్కి జాపుకుంటూ అన్నాడు 'ఎప్పుడొచ్చావమ్మా? ఆరోగ్యం బావుందా?'

ఆమెకా ప్రశ్నలు విన్పించనే లేదు. సన్నగా, రివటలా వూగిపోతూ నడిచి వచ్చిన సారధిరూపమే కదులుతోంది కన్నుల ముందర. బాధతో వూగిసలాడిపోతోందామె మృదు హృదయం.

'ఎవరు?! సారధి అన్నయ్యేనా? నా ఎదుట వున్నది? అస్థిపంజరమా? ఏమిటీ మాయ?! ఇంతగా చిక్కి శల్యమైపోయాడేమిటి? అవేం కళ్లు?? అలా చూస్తున్నాయేమిటి?! జీవమే లేనట్లు. ఏ భావమూ రానట్లు! ఏం తిని బ్రతుకుతున్నాడనుకోను?! అన్నమేనా? ఉహూ! అలా అన్పించడంలేదే! గాలి పీల్చి జీవించుతున్నాడా?' సందేహాలతో సతమతమైపోతోంది.

'ఏమిటమ్మా! అలా చూస్తున్నావ్?' ఆప్యాయత వెల్లువలై దూకింది.

'అదే నాకూ అర్థంగావటంలేదురా అన్నాయ్! నా అన్నయ్య ఎలా వుండేవాడు?! ఆనందానికి ఆలయం అనుకునేదాన్ని! ఆరోగ్యానికి దగ్గర బంధువని మురిసిపోయేదాన్ని! ఇదేమిటి?'

'ఎల్లకాలం ఒకేరీతిగా ఎలావుండగలం మాధవీ?!' సన్నగా నవ్వాడు.

ఆనవ్వు మరింత బాధను రేపిందామె హృదయాన.

'అవునురా! ఉండగూడదు! నీకో చెల్లెలుందని గుర్తుందా అసలు? ఆ చెల్లెలికీ మనస్సుందని, మమతలున్నాయని తెలియదా నీకు? ఏమిటిది?! నిన్ను చూసి ఎలా నిలబడగలననుకున్నావ్? ఎందుకురా? ఇంత మారిపోయావ్? ఏకేం తక్కువైందని?' మందులెందుకు వాడడం లేదు? ఈ మాధవిని యిలాకూడా బ్రతికేయు దల్చుకోలేదా? ఈ మాత్రం సుఖం

కూడా అందడం నీ కిష్టంలేదా?' కనుల నిండుగా అశ్రుబిందువులు తళుక్కుమన్నాయి. గొంతు గద్గదమైంది.

'ముందు కూర్చోమ్మా! ఆ? ఏమిటీ? చాలా ప్రశ్నలు వేసినట్టున్నావ్?' చెల్లెల్ని ప్రక్కనే కుర్చీమీద కూర్చోబెట్టాడు.

మాధవి నోటినుంచి చిన్న శబ్దం కూడా రాకుండా పోయింది.

వేదాంతిలా నవ్వాడు సారథి. ఏదో చెప్పబోతూండగా దగ్గు తెరలుతెరలుగా వచ్చి మాట్లాడలేక పోయాడు. 'మంచి నీళ్ళు' అంటూ చేత్తో సైగజేశాడు కనులలో నీళ్ళు దిరుగుతూండగా.

మాధవి గ్లాసుతో నీళ్ళిచ్చి అన్నవైపే చూస్తూండి పోయింది. ఇంత జరుగుతున్నా అరుణ పెరట్లోనుంచి రానే లేదు. మాధవి గుండెల్లో భయం వికటాట్టహాసం చేస్తోంది.

'మానవుడు ఎన్నో ఆశల్ని పెంచుకుంటాడు. ఆశయాల్ని సృజించుకుంటాడు. కాలం కలసిరాక, ఆశల మేడలు కూలిపోయినా బ్రతుకుమీద నిరాశ జనించదు. ఇంకా ఏదో, ఎప్పుడో అందుతుందని ముందుకు పోతూనే వుంటాడు. అపజయాలు చుట్టుముడుతూంటాయి. ఆ పరిస్థితుల్లో కనీసం 'నీ కష్టసుఖాల్లో నీడలా నేనున్నాను! నీకోసమే,' అన్నమాటైనా అనేవాళ్ళుండాలి. ఆ చేయూతకూడా లేని నిర్భాగ్యుడమ్మా! ఈ నీ అన్నయ్య! ఏం చేయమంటావు చెప్పు! జరిగింది నీకు తెలిసే వుంటుంది; జరుగుతున్నది చూస్తున్నావు! జరగబోయేదికూడా సులభంగా వూహించుకోవచ్చు...' కన్నీటి పొరల మధ్య చెల్లెల్ని చూస్తూ అన్నాడు వో నిముషం ఆగి.

'నీగురించే నమ్మా! నాకు బెంగ!' మాట్లాడలేక పోయాడు, దుఃఖం పెనవేసుకుంది.

మాధవి నిలబడలేక అక్కడే కూర్చుండి పోయింది. ఆశాలత మొదలంటూ కూలి పోయినట్లుందామెకు.

'నాగురించి బెంగా? ఎందుకురా? అన్నాయ్! ఇంకా నీలో ఒకరిని గురించి బెంగపెట్టుకొనేంత వోపిక ఏది?' ఆక్రోశించిందామె బాధాతప్త హృదయం.



'పట్టణంలో ఏంచేస్తున్నాడన్నాయ్!?'

వెంటనే జవాబు రాలేదతనినుంచి. చెల్లెలివంక చూసి కళ్లు మూసికొని వెనక్కు వాలాడు కుర్చీలోనే.

'పరువు పోనిదీ, ప్రాణం నిలబెట్టేదీ అయిన దాన్నే వెతుక్కున్నానమ్మా! నీ మనస్సుకి కష్టంగా వుంటుంది. కాని మలొకరిదగ్గర నడుం వంచక తప్పదు.' ఆవేదన ఆలయం కట్టుకుంటోందా బాధాపూర్ణ హృదయాన.

మాధవికా అనురాగ మూర్తిని ఏమనాలో అర్థంగాకుండా పోయింది. నిర్విరామంగా కృషి చేస్తూన్న అతని కేపాటి సుఖశాంతులు లభిస్తున్నాయో ఆ భగవానుడికే తెలియాలి అనుకున్నదామె నిట్టూర్పుతూ.

ఆ సాయంత్రం మాధవి వచ్చిందని విని చిననాటి స్నేహితురాలు, విమల మాడ వచ్చింది. మాట్లాడుతూ సారథిని గురించి ప్రశ్నిస్తూ అన్నదామె.

'మీ అన్నయ్య పరిస్థితి మరీ దిగజారిపోయింది మాధవీ! మొన్న మానాన్న అంటున్నారు. 'గుండెనొప్పివచ్చి మాటా, మంచి లేకుండా కూర్చున్నవాడు కూర్చున్నట్లే పడిపోయాడట దుకాణంలోనే'

'దుకాణం? ఏ దుకాణం? ఎక్కడ?' విస్మయం నిండుకొచ్చిందామె నేత్రాలలో.

'అదే! పట్టణంలో! రోజూ పద్దులు వ్రాసి, సరుకులు అమ్ముతున్నాడటగా! మన ఆచార్యులుగారి దుకాణంలో'

మనుషులూ...

మాధవి తల గిర్రున తిరిగిపోతోంది. విమలతో మాట్లాడాలన్న వుత్సాహమే పోయింది. ఆమె సెలవుదీసికొని వెళ్లిపోయినా అలాగే బొమ్మలా కూర్చుండిపోయింది. అపుడే లోనికి వస్తూన్న సారథి మౌనంగా కూర్చున్న మాధవిని చూసి ఆగిపోయాడు.

'అన్నాయ్! నీమాట!' అన్నది గంభీరంగా.

ఏమిటన్నట్లు చూశాడతడు.

'నీ ఆరోగ్యం మంచిది కాదు. గుండెనొప్పి వున్నపుడు పనిజేయగూడదు. విశ్రాంతి గావాలి. ఆ దుకాణంలోకి వెళ్లవద్దు!' అనురాగపూర్ణ హృదయాన అశాంతి తుఫానులా విజృంభించుతోంది.

'మాధవి కెవరు చెప్పారు? దుకాణం సంగతి!' ఆశ్చర్యపోయాడతడు.

'అంత అదృష్టం లేదమ్మా! ఈ నీ అన్నయ్య జీవితాన! నిన్ను కాదన్నానని బాధపడకు. ఏ పరిస్థితుల్లో అలా పని జేస్తున్నానో ఆలోచించు. ఆ వ్యాపకం కూడా లేకపోతే ఇంటా నరకం ఒక్క రోజులోనే నన్ను నమిలి వేస్తుంది. నాకు తెలుసు. నీబాధ! కానీ ఏదైనా శాసించు. దీన్నిమాత్రం దూరం చేయకు. జీవనోపాధి లభిస్తోంది. నాకు మనశ్శాంతి అందుతోంది. నానుంచి మాట తీసికోవద్దు ఇంకా నీ అన్నయ్య బతికేవుండాలని వుంది కాబట్టి.'

నివ్వెరపోయిందామె. ఏ విధంగానూ వూరట లభించదతనికని తెలుసుకుంది. నోరు మెదపలేకపోయింది.

'నీకీ యింటి పరిస్థితులు పూర్తిగా తెలియవనుకుంటాను. బాబుకుపాలడబ్బాలు, అరుణకు మందులు, టానిక్కులు కావాలి. ఇవి తప్పనిసరేగా! నువ్వు పంపుతున్న డబ్బు తినడానికి సరిపోతోంది. ఇంకా మిగులుతుంది. కానీ అడక్కూడదు. అడిగానా రామరావణ యుద్ధం ఆరంభమౌతుంది. ఊరివాళ్లకిది చోద్యంగా వుండి టికెట్టులేని నాటకంలా చూస్తారు. ఆ దృశ్యాన్ని భరించలేను. అందుకే దుకాణంలో వుంటున్నాను' అన్నాడతడే తిరిగి.

ఆ గృహం ఏదో గ్రహం రాజ్యమేలుతున్నట్లుందామెకివన్నీ వింటూంటే. పరిష్కారమే లభించని సమస్యల్లా వున్నాయి. ఈ రకం విప్లవాన్ని ఏమని పిలవాలో తోచకుండా పోయిందామెకు.

'ఇంట్లో మనుషులున్నారు. కాని మమతలు లేవు. మాధుర్యం లేదు. అశాంతి తీరిగ్గా కలలు గంటోంది.' నిశ్వసించింది బరువుగా.


ఉన్న రెండు రోజులూ యింకా ఎన్నో విన్నదామె. అన్నీ తలనొప్పి పుట్టించేవే! మనస్సును వూపివేసేవే.

సెలవులు లేకపోవడం మూలాన ఆ రోజునే బయల్దేరిందామె. సాగనంపడానికి తోడుగా సారథి వచ్చాడు స్టేషను వరకూ. రైలు వచ్చింది. ఎక్కి కూర్చున్నా సారథి అక్కడే పెట్టెప్రక్కనే నిలబడి వున్నాడు.

అతని కంఠాన ఏవో భావాలు కెరటాల్లా ఎగసి పడుతూన్నాయి. ఏదో చెప్పాలని ప్రయత్నిస్తున్నాడని గ్రహించిందామె.

'ఇదిగో నమ్మా! ఇంతకన్నా ఎక్కువ యివ్వలేడీ అన్నయ్య! పూలూ, పళ్లూ కొనుక్కో,' నో రూపాయి చేతిలో వుంచాడు. 'అందరికీ అన్నయ్యలు పెడుతున్నారు. కాని ఈ సారథికె, చెల్లెలు పెడుతోంది. మనసుపడి వచ్చినందుకు

ఫ్రెండ్ ఇక్కడెంతో
చల్లగా వుంది!!



శస్త్రీవల్ల నీరసమా ?



బిడ్డల వికాసములో లోటా ?



ఆకలి లేదా ?



ఆరోగ్య క్షీణతయా ?



—అయితే వింకోలా-12 ఎందుకు తీసుకోరు ?

...ఇదే మీ ఆనందమయమైన ఆరోగ్య జీవితానికి మార్గము

వింకోలా-12 అద్భుతమైనది. క్షణంలో ఎంత స్ఫూర్తినిస్తుందో!
మీరు శక్తివంతమైన అనుభూతిని పొందుతారు. మీరు
జీవితమాధుర్యాన్ని చవిజూడ గోరుతారు. వింకోలా-12
ఆనందదాయకమైనదేగాక; మీ రక్తములోని ఎఱ్ఱకణములను సృష్టించు
శక్తివంతమైన లోహ పదార్థమును సమకూర్చి, మీలో ఉత్తేజమును తిరిగి
ప్రసాదించును. విటమిన్ బి-12 ఆకలిని పెంచి, పటుత్వమును వృద్ధిచేయును.
ఆరోగ్యక్షీణతను నిర్మూలించుటకు ప్రఖ్యాతి చెందిన భారతీయ ఔషధప-
ద్రాక్షారిష్టతో పాటు ఆరోగ్యమును ప్రసాదించి, బలము,
పటుత్వము, సౌష్ఠవమునకు కావలసిన ఖనిజ లవణములు, విటమినులు గలవు.



వింకోలా-12 సేవించి
ఆనందమయమైన ఆరోగ్యజీవితమును అనుభవించండి.

వింకోలా-12

రుచ్యమైన విటమిను - ఖనిజపు టానిక్

స్టాండర్డ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, కలకత్తా

SHILPI-SPL. VB TEL

నో చీర కొందుగదా, జాకెట్టయినా పెట్ట లేకపోయాను. నువ్వేమీ అనుకోవని తెలుసు. తెలుసమ్మా! కానీ...ఈ మనస్సు కుమిలి పోతోంది...ఆ...ఒక్క మాట మాధవీ!...

ఈ సారధినుంచి ఏ శుభమూ అందదిక. అందుకే గుండె రాయి జేసుకుని అడుగుతున్నాను. ఈ అన్నయ్యకిక డబ్బు పంపించకు.'

'అన్నాయ్ ! ఏమిటి...'

'వద్దమ్మా ! వద్దు ! ఆజ్ఞాపించు తున్నానే అనుకో ! మరీ అంత స్వార్థం వరుణ్ణిగాలేను మాధవీ ! ఈసి అన్నయ్య మీద ఒట్టువేసి మరీ చెబుతున్నాను. నువ్వు డబ్బు పంపించవద్దు. ఎందుకిలా అంటున్నాడని భయపడకు. బాధపడకు. నీమంచి దూరమవుతానని అనుకోకు. అంత ధైర్యం లేదీ సారధిలో...కానీ...ఎందుకో నీకే తెలుసు...క్షేమాలు వ్రాస్తూండు. మరిచిపోకు...' అంటూ కంఠం గాలిలో కలిసి వినపడ్డంది రైలు వేగా స్పందుకోగానే. అశ్రుసిక్త నయనాలను నత్తుకుంటూ అన్నవే చూస్తూండి పోయింది కన్పించినంత వరకు.

'అన్నాయ్! నాకు భయంగా వుందిరా! నువ్వేదో అనుకున్నావు లోలోన. నిన్ను నువ్వే శపించుకుంటున్నావు ! ఎందుకిలా ఒట్టు వేశావ్? నా కే సుఖమూ వద్దన్నాయ్ ! వద్దు! నువ్వు ... నువ్వు ... నువ్వంటే చాలు నీ ఆ చల్లని చూపులు చాలు. నా కింకేమీ వద్దు.

మనుషులూ...

నీకు లేని సుఖం నా కెందుకు?! నా హృదయం పగిలిపోతోంది ! భగవాన్ ! ఇదేమిటన్నాయ్ ! ఎందుకిలా గిరిగీసుకుంటున్నావు నీ చుట్టూరా ? నన్నెందుకు బంధించావ్ మమకారంతో ?' ఆవేదనతో వుడికిపోతోంది ఆ అనురాగపూర్ణ హృదయం. తలచుకున్న కొలదీ గుండె నీరై పోతోంది.

రైలు వేగాన్నందుకుంది ఆలోచనల్లాగా. పరిష్కారం దొరకడం లేదు ఏ వ్యూహానికీ. ఏ సమస్యా సులభంగా విడిపోవడం లేదు. సారధిచుట్టూ సాలెగూడు అల్లుకుంటోంది. సమస్యలు కొండల్లా పెరిగిపోతున్నాయి. జీవితంపైన విరక్తి జనించిందామెకా క్షణంలో.

'ఈ జీవన విపంచి మధురంగా వినిపించదిక. కోరికలు తీరవు. తీరినా సంతృప్తి లభించదు. అన్నయ్య ఏమైపోతాడో ! మల్లెల పరిమళాల్ని విరజిమ్ముతూన్న సారధి అన్నయ్య మృదు హృదయం ముక్కలైపోతోంది. ఎవరో అన్నయ్యను నిర్దాక్షిణ్యంగా శిక్షించుతున్నారు. ఎందుకిలా ఆడుకుంటాడు ? భగవానుడు? తనసృష్టిని తనే బాధలతో కుమిలిపోయేట్లు చేస్తున్నాడేమిటి?' పరిసరాల్ని కూడా విస్మరించిందామె మనస్సు.

హైదరాబాదు చేరగానే శ్రీ కాంతుడి నుంచి రెండు మూడు సార్లు 'ఫోను వచ్చిందని చెప్పింది నీరజ. ఓసారి మనిషి వచ్చాడు ఏదో ఉత్తరం పట్టుకుని అని తెలియజేసింది. ఆ కబుర్లమీద అంతగా మనసుపోలేదామెకు. నిరుత్సాహం నిలువెల్లా వ్రాకిపోతోంది.

మరునాడు స్కూలుకి వెళ్ళగానే శ్రీకాంతుడు రానేవచ్చాడు. కళావిహీనంగా వున్న ఆమె ముఖాన్ని చూడగానే నివ్వెరపోయా డతడు.

'ఏమిటిది? ఇలా అయిపోయారు? నాలుగు రోజుల్లోనే! ఇంటిదగ్గర అంతా కులాసాయేనా ?'

పరాసంగా తల వూపిందామె. మరునాడే పెళ్ళికి బయలుదేరి వెళ్తున్నట్లు తెలియజేశాడు. ఆ రోజునే రమ్మన్నాడామెను.

'కొంచెం బడలికగా వుంది ! రేపు వస్తాను ! అనూరాధకూడా వ్రాసింది రమ్మని' అన్నదామె.

'ఎప్పించుకుని పారిపోయేరు ! అలా చేశారంటే మీ కిచ్చిన మాటకి కట్టుబడక శ్రీ కాంతుడు. పెళ్ళి ఆగిపోతుంది.'

'బెదిరించు తున్నారా ? ఏమిటి ? నా కోసమా! మీరు పెళ్ళిచేసుకుంటున్నది!' ఆసక్తి రవ్వంతైనా లేదు. యోగినిలా మాట్లాడింది.


ఆశ్చర్యంతో వెంటనే మాట్లాడలేకపోయాడతడు. అసలు మాట్లాడుతున్నది మాధవేనా ! అన్న అనుమానం వచ్చిందతనికి. 'ఏం జరిగింది? ఇలా మారిపోయిందేమిటి ఒక్కసారిగా !' అర్థం కావడంలేదతనికామె మనఃస్థితి. తనకి జగాన ఎవరూ లేనట్లు మాట్లాడుతోందనుకున్నాడు.

'అవును. మీరు చెప్పారనే పెళ్ళిచేసుకుంటున్నాను' ఉమాయకుడిలా అన్నాడు కానాలనే.

'మరీ అంత పసిపాపలుగాదే ! చెప్పినట్లు వినడానికి ! అయినా నే నెవర్ని? చెప్పడానికీ ! చేయించడానికీ !'

ఆ మాటే రాలేదతనికా ప్రశ్న విన్నాకే.

'ఏమిటిలా మాట్లాడుతున్నారు ? ఏమైందసలు ?!!'



ఏమీ లేదు. ఉన్న నిజం అంటున్నాను! అందులో తప్పేముంది? అవును, నేనెవర్ని మీకు?'

'వెటకరించుతున్నారా?'

'ఎందుకూ !?'

'అదోరకం గొప్పతెండి; కొందరికి. వినేవాళ్ళుంటే ప్రదక్షిణం చేయించు కుంటారు.'

'నాక్కోపం రాదు. మీరెన్ని అన్నా !'

'అవును ! మనుషులు అంటేగా ! కోపతాపాలు వుండడానికి !'

'మరెవర్ని ! పాషాణాన్నా !' నవ్వు పెదవులపైకి వస్తోంది.

'పాషాణమైనా బాధలను మనస్సుకి పట్టినట్లు మలుచుకోదు.'

మాధవి పెదవులు కదలబోయాయి. వెంటనే అందుకున్నాడతడే మళ్ళీ.

'మీ కసలు మనస్సు లేదు మమతలు లేవు.'

'ఎందుకుండాలి? అయినా లేని మీ కెలా చెప్పగలదు.'

నివ్వెరపోయాడతడు. నిశ్శబ్దంగా వుంటుంది. ఎడతెగని నిశ్శబ్దంలా చురుక్కు మనిపిస్తుంది మాటలలో ఒక్కొక్కసారి. ఆ ప్రశ్నకు జవాబు చెప్పుకోవాలంటే మరో జన్మ ఎత్తాలిసిందే అనుకున్నాడు శ్రీకాంత్.

'మీతో పోట్లాడి గెలుపు సాధించడం కష్టమే ! సరే ! యింటికూ ఎప్పుడు వస్తున్నట్లు !' ఓటమి సంగీకరించాడు.

వివాహం గుంటూరులోనే జరుగుతుందని తెలియజేశాడు. ఆమె 'వస్తా'నని చెప్పింది.

మరునాడు శ్రీకాంతుని తల్లికూడా వచ్చి మాధవిని వెంటపెట్టుకుని వెళ్ళింది.

గుంటూరు వెళ్ళగానే అనూరాధ తారాజువ్వలా లేచింది ఆగ్రహంతో.

'ఏం? మహారాణీ ! దిగారా ఇప్పటికి భువికి ! పూలరథం అందలేదా? దేవతలు దాచిన్నారా?' స్నేహం చిందులువేసింది.

'ఎందుకే తల్లీ? అంత కోపం !'

'మాట్లాడకసలు ! ఒళ్ళు మండి పోతోంది.' క్రోధం రవ్వంతైనా తరగ లేదు.

'నిజమా?' విస్మయం వినమ్రంగా తల వంచింది.

'ఎందుకూ?!'

'ఒళ్ళు మండిపోతోందంటున్నావుగా !'

'ఏమైతే నీకెందుకు ?'

'అవును నాకెందుకూ? మరి వారికి చెప్పరానా?'

'ఎవరికి?!' ఆగ్రహం మెట్లు దిగుతోంది.

'అదే ! శ్రీవారికి !' నవ్వుతో నాట్యంచేస్తున్నాయి కళ్ళు. కొంటెతనం చిలిపి గంతులు వేస్తోంది.

'మరీ చిన్నారి ననుకోకు !'

'సిగ్గుల పెళ్లికూతురి ననుకోనన్నా?'

'సిగ్గు లేదు !'

'ఎక్కడుంటుందో ! ఓ చారెడు కొనుక్కుంటాను !'

'చిలిపిగా మాట్లాడకు ! నవ్వుతున్నా రందరూ !'

'నవ్విపోదురుగాక ! నాకేటి సిగ్గు?' పాటపాడింది అనూరాధ చెవిలో.

'ఏమి కీ అల్లరి?' చిరుకోపం తొంగి చూసింది.

'అక్కా! కదలకుండా ఉండవే !' అనూరాధ సింగారాన్ని పరిశీలిస్తూ వెటకరించింది ఏవో పోయిగట్లు.

'మరిపోలేదుగదా !'

'అనుమానమెందుకు? పోయింది !'

'నమస్కారం ! మహాతల్లీ ! దాన్త ఆ పిచ్చిపేలాపాలు కట్టిపెట్టు.'

'దీర్ఘసుమంగళీభవ ! శీఘ్రమేవ సుపుత్ర ప్రాప్తిరస్తు.' చేయెత్తి దీవించిందామె.


అనూరాధకిక నవ్వాగలేదు. మాధవిని చూస్తూ విరగబడి నవ్వసాగింది. ఆ పరిహాసోక్తులతో ఆగ్రహం మంచులా కరిగి పోయింది. స్నేహవీణియ మృదుమధురంగా నినదించింది.

మల్లెల జడతో, నుదుట కళ్యాణపు బొట్టుతో బంగారపు బొమ్మలా మెరిసిపోతోంది అనూరాధ. సింగారం పూర్తి కాగానే ముత్తైదువలు తలంబ్రాలు కలపడం మొదలెట్టారు. పందిట్లో మంగళ వాయిద్యాలు మధురాతి మధురంగా మ్రోగుతున్నాయి. యౌవ్వనం చిందులు వేస్తున్న యువతీ యువకుల మనసుల్లో మధురభావాలు సందడి చేస్తున్నాయి. పసి పాపల వదనాలు ఉత్సాహంతో పొంగి పోతున్నాయి.

పవిత్ర మంత్రోచ్ఛారణ ప్రతివారిలోనూ అవ్యక్తమైన భావాన్ని సృష్టిస్తోంది. ఆత్మ పులకిత మైనట్లనిపిస్తోంది. ముహూర్తం సమీపించింది. ముత్తైదువలు ముందు నడుస్తూండగా అనూరాధ, బంగారు బొమ్మలా వివాహ మండపంలో ప్రవేశించింది.

పెండ్లిపీటపై కూర్చుంది.

'మాధవీ ! ఇంత సుఖం నాకందడానికి నీవెంతో చేశావు! నిన్ను మరిచి పోలేను.' స్నేహమయిని తలచుకుంది



మంగళసూత్రధారణ జరుగుతూండగా.

మాధవి ఇరుగుపొరుగుతోబాటు అక్షింతలు చల్లింది వధూవరులపైన 'అనూ! వెయ్యేళ్ళు వర్ధిల్లు! పసుపు కుంకుమలతో.' శుభం పలికింది అనురాగమయి.

ఆ మంగళవాయిద్యాల మ్రోతలో మనస్సులు పరిపరి విధాల ప్రవహిస్తున్నాయి. మాధవి, అనూరాధతోబాటే లోనికి వచ్చింది.

అప్పగింతలు పూర్తికాగానే అనూరాధ కనులు పొర్లిపోయాయి. తల్లినీ, అన్ననూ కౌగిలించుకుని కన్నీరుపెట్టింది.

మాధవి గుమ్మంమీద వాలిపోయింది.

'ఏమిటిది? అనూ! ఛా! ఆయనేమనుకుంటాడు! ఎక్కడికి వెళ్తున్నావని యింత బాధ! మీ బావేగా! కోరుకున్న కోవెలలోకే వెళ్తున్నావుగా!' కళ్ళు తుడిచింది పైట చెరగుతో. తానుకూడా తోడు నడిచి కారెక్కించింది.

'ఈ తియ్యని అనుభూతి అందరికీ అందదు అనూరాధా!' గుసగుసలాడింది చెవిలో కారు కదులుతూండగా. సిగ్గుతో పెదవులు కదలనే లేదు. శ్రీకాంతుడు చెక్కిన శిల్పంలా మెరిసిపోతున్నాడా వేషంలో. ఇంతవరకూ అతడొక్క అక్షరమైనా మాట్లాడలేదు. ఆ హృదయాన ఎంత బడబానలం రగులుతూందో ఎవరికీ

మనసులూ...

తెలియదు! ఎంత అనురాగం ప్రవహించుతున్నది చెప్పలేరొక్కరైనా.

హైదరాబాదు చేరినతర్వాత అనూరాధకు 'పెన్' బహూకరించుతూ అన్నది మాధవి —

'ఆ సందడిలో యివ్వడానికి మనస్కరించలేదు, అనూ! మన స్నేహం కలకాలం నిలవడానికిది ఆధారంగా వుండనివ్వు! నీ మనస్సున మెదిలే భావాల్ని యీ పెన్ని మాధవికి వ్రాయి. మన అనుబంధాన్ని శాశ్వతం చేస్తారన్న ఆశతో యీ చిన్న కానుక యిస్తున్నాను.'

'పదిలంగా దాచుకుంటాను! మాధవీ! నువ్వేమిచ్చినా! జీవితాన్ని నిలబెట్టగల దాన్నే దానం జేశావు నాకు! నీ ఋణం తీర్చుకోలేను.' అనూరాధ స్నేహపూర్ణ దృక్కుల్ని బరపింది.

'హుష్! అంత పెద్దమాటలు అనకు. దానం చేయడమేమిటీ! పిచ్చితల్లి! ఈ భావాల్ని మాని మామూలుగా మాట్లాడు.'

శ్రీకాంతునికి 'సీతారాముల విగ్రహాల్ని' అందించుతూ అన్నది—

'నా కానుక మీ కెంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని తెలుసు. కానీ నా మాట వింటే ఆశ్చర్యపోరు. మీ దాంపత్యం సీతారాముల దాంపత్యంలా అనురాగ సుధతో కళకళలాడాలి. అనూరాధ హృదయాన శ్రీరాముడిలా నిలిచిపోవాలి మీరు!'

'ఇదీ ఆజ్ఞేనా?' ప్రశ్నించాడతడు నవ్వుతూ.

'కాదు. వరం.'

'ఎందుకూ!' శ్రీకాంతునిలో ఆశ్చర్యం కొండంతైంది.

'శ్రీ కృష్ణుడౌతారేమోనని! రాధే గదా అని మారి మరో సత్యకోసం పరుగు పెడ్తారేమోనని.'

'ఎంతదూరం వంతెన గట్టారూ!!', అన్నాడతడు విగ్రహాలవైపు చూస్తూ.

'ఒకమాట!' వెళుతూన్న శ్రీకాంత్ వెనుదిరిగాడు.

'మీరొకనాడు అన్నారు. మనస్సుకు లేని అనుబంధం ఎవ్వరి పాలౌతుందని. అలా చేయవద్దని అడుగుతున్నాను అనూరాధ స్నేహితురాలిగా' క్షణం సేపు నివ్వెరపోయాడతడు.

'అన్ని వైపులనుంచీ బంధించి వేయడం బాగుండదు'

'ఎలా వున్నా అనూకి అన్యాయం జరగ్గాదు.'

'అని హామీ యివ్వలేను. అంత హరిశ్చంద్రుడిలా పలుకలేను.'


'లేను', అని అనవద్దు. వివాహం నూరేళ్ళపంట, సుఖంకోసం ఆశించండి. అనూరాధ మనస్సును గాయపరచవద్దు. మీరంతటి పాపాత్ములు కాదని తెలుసు లెండి.'

'ఆ మీ నమ్మకం వమ్ము అయిపోతోంది అనుకున్నానా మీ దగ్గరకే వస్తాను. ఎక్కడికీ పోను.'


చిత్రంగా చూసిందామె అతనివైపు, వెంటనే చిన్నగా నవ్వుతూ అన్నదిలా—

'అలా అయితే ధన్యురాలినే! నా అనూరాధ జీవితాన ఆనందం నిండినట్లే.' తృప్తిగా నిశ్వసించిందామె. ఆ రోజునే వెళ్ళిపోయింది సెలవు లేదంటూ.

(ఇంకా ఉంది)



వారఫలాలు



సమయం బాగున్నది! ఎచటికు వెళ్ళినా వెంటనే అవకాశం లభించి కార్యసిద్ధి పొందగల్గుతారు!
సజ్జన సాంగత్యం-
BAR
రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొంటారు!
'పొద్దున్న సమ్మె ఊరేగింపులో వెళ్ళినపుడు పోలీసులు లాఠీచార్జీ చేశార్రా!'
మీ కార్యదీక్ష, పట్టుదల శ్రమ తోచ నీయవు!
కోర్టు కచేరీ వ్యవహారాల్లో మామూలుగానే వుంటుంది! -
'మరలా నిరుత్సాహ పడుటే ఎలాగండీ! సుప్రీంకోర్టు కైనా వెళ్ళి మన కేసు గెలిపించే బాధ్యత నాది!'
దేనికయినా సిద్ధపడగల ధైర్య సాహసములు లభిస్తాయి! -
'నీతో కాపురం చేయడం కన్నా ఇలా ఉరోసుకుని చావడం నయమని ఇన్నాళ్ళకి తెల్సింది!'

హీరోకి ఒక హీరోయిన్

తమిళమూలం: శ్రీ జయకాంతన్
అనువాదం: విశాఖి

అద్దం ముందర నిల్చుని దువ్వెన [illegible]తో దువ్వి క్రాపుని నొక్కులు నొక్కులుగా చేసుకోవటంలో మునిగిపోయాడు సీతారాం. గత పదిహేను నిముషాలుగా ఆ ప్రయత్నంలోనే వున్నాడు.

హెయిర్ ఆయిల్, స్నో, పవుడర్, సెంటు మొదలైనవన్నీ కల్సిన ఒక వాసన ఆ గదిని నింపేసింది.

అద్దానికి ప్రక్కనేవున్న ఒక చిన్న బల్లమీద అతని అలంకార సాధనాలన్నీ పడివున్నాయి. వాటిమధ్య అతని షేవింగు సెట్టు మురికితో అసహ్యంగా అలాగే పడివుంది. అలంకరించుకోడానికి అర్ధగంటసేపు వెచ్చించే సీతారాంకి ఆ షేవింగు సెట్టు కడగడానికి తీరికగాని, బాధ్యతగాని ఉండదు. వాటి అవసరమూ లేదు. అలాంటి పనులు చేయడానికే తపస్సుచేసి వచ్చినట్లు నిల్చుంది అదుగో మధురం.

మధురానికి తన భర్త సీతారాంని చూస్తే ఎంతో గర్వం!...

ప్రొద్దున్నే అతని మంచం ప్రక్కన కాఫీగ్లాసుతో నిల్చుని నిద్ర లేపుతూంటే — అంత ప్రొద్దుపోయినా నిద్రపోయే భర్తని చూసి ఓ విధమైన ఆనందం!

పనులన్నీ ముగించుకుని, కుళాయిదగ్గర నిల్చుని అసలు మురికి కూడా లేని అతని బట్టలని మళ్ళీ ఒకసారి ఉతుకుతున్నప్పుడు అందులోంచి నీటిలో తడిసిన సిగరెట్టు ప్యాకెట్టు చేతులోకి తీసుకున్నప్పుడు — పని ఏదీ లేని భర్తని తల్చుకుని [illegible] నిల్చుంటుందే అప్పుడో విధమైన సంతోషం.

ఒక్కోరోజున ఆఫీసుకి బయల్దేరేటపుడు ఒక చేతిరుమాలు ఇచ్చి, క్రితం రోజు ఇచ్చిన చేతిరుమాలు ఏదని అడుగుతూంటే తెల్లముఖంవేసి నవ్వుతున్న భర్తని చూసినపుడదో విధమైన ఆమోదం.

ఇద్దరు పిల్లలకి తండ్రి అయినా తన భర్త ఇలా బాధ్యతారహితమైన జీవితాన్ని గడుపుతూంటే అతని పనులన్నీ, విసుగో, కోపమో లేక ప్రతిరోజూ ఆనందం, గర్వం, తృప్తితో చేస్తూంటే దీని రహస్యం ఏమిటో?

రెండు హృదయాలకి తెల్సింది ఏదీ రహస్యం కానేరదు కనుక అది ఆమెకి మాత్రమే తెలుసు! అసలు అతనికైనా తెలుసో అన్నది సందేహమే! దాన్నిగూర్చి ధ్యాసో, జ్ఞానమో ఉంటే, తన కెదురుగా నిల్చుని తనని చూసి చూసి తరించిపోయే ఆమె శ్రమనీ, సేవలనీ స్వీకరించి తన దారిని తాను పోగలడా?

కాని అతని ధోరణిని మధురం నిర్లక్ష్యం అనుకోదు. అతనెప్పుడూ అంతేట! అతని ప్రవర్తన, మాటలు, నడక,— అన్నీ టెక్కుతో గంభీరంగా ఉండటంవలన నిర్లక్ష్యంలా అన్పిస్తుందిట. అది నిర్లక్ష్యం చేయడం కాదుట. అదే చాలా బాగుందిట—

అతన్నిగురించి ఆమెకి చాలా తెలుసుట.

సీతారాంని అదృష్టవంతుడని అతని ఆఫీసులో పనిచేసేవారు అనడం, అతని భార్యగురించి ఇవన్నీ తెల్సికాదు! ఆఫీసులో అందరూ అతన్ని 'హీరో సీతారాం' అనే పిలుస్తారు.

అతను ఆఫీసులో [illegible] నాటకాలలో నటిస్తున్నాడు. ఒక హీరో మాత్రమే ఆ అదృష్టం [illegible] ఎవ్వరికీ లేదని అతనూ అనుకుంటాడు. ఆఫీసులోనున్న మిగతా అందరూ అనుకుంటున్నారు. హీరో సీతారాంకి వున్న అందానికి అదృష్టానికీ అతనికి తప్పకుండా సినిమాలో ఒక ఛాన్సు తగిలి తీరుతుందట.

ఆ ఆఫీసులో తను ఒక సభ్యుడుగా ఉండటం ఆ ఆఫీసుకే ఒక గర్వకారణం అనుకుంటూ తన సీటులో కూర్చుంటాడు. ఏమీ చెయ్యకుండా, మందహాసంతో ప్రగల్భాలతో [illegible] మాట్లాడుతూండటాన్ని అందరూ అనుమతిస్తున్నారు. ఏమీ చేయకుండా వాగే అతనితో, నడుం విరిగేటట్లు కూర్చుని రాస్తూ కూడా, [illegible] మాట్లాడటం మిగిలిన [illegible]కి ఒక సరదా!

అక్కడ పనిచేసే జూనియర్ క్లార్కులు — పెళ్ళవని ఒంటరిగాళ్ళు కూడా — ఇద్దరు పిల్లలకి తండ్రి అయి దగ్గరదగ్గర నలభైయేళ్ళు నిండిన సీతారాంలా డ్రెస్సు చేసుకోడానికో, సినిమాలు చూడ్డానికో, ఖర్చుపెట్టడానికో కుదరటం లేదని సణుక్కుంటారు పాపం!

ఇతనిలా ఉంటానికి కారణం— ఇద్దరు పిల్లలకి తండ్రిగా మధురంలాంటి ఒకర్తికి అతను భర్త అవడమేనని వాళ్ళకి తెలుసా...?

వాళ్ళకి అది తెలియాల్సిన అవసరం లేదు. కాని ఆమెకి అతను [illegible] తెలుసుకోవలసిన అవసరమో, గ్రహించవలసిన ఒక అవసరమో లేదు. కాని అతను మాత్రం — తన ఆత్మ [illegible] పెంచుకోవటానికి — అది తెలుసుకోవద్దూ?

హీరో సీతారాంకి [illegible] ఉద్యోగం, సంసారం, [illegible] — అన్నీ చాలా మంచిగానే కుదిరాయి ... [illegible]

హీరో ఛాన్సు!

అతను ఆఫీసులో జీతం పుచ్చుకుని, దానితో తనని ఒక నవీన యువకునిలాగా అలంకరించుకుని హఠాత్తుగా ఒకనాడు రాబోయే సినిమా ఛాన్సుకోసం ఎదురు చూస్తున్నట్లుగా ఉంటాడు. అతని కళ్లల్లో మిగిలిన వాటన్నింటిని గురించి — ఎల్లప్పుడూ నిర్లక్ష్యభావమే ప్రతిఫలిస్తూంటుంది.

ఆ కళ్ళు చాలా అందమైనవని అనుక్కుని అనుక్కుని, సీతారాం పొగడ్తలతో మూర్ఛిల్లిన, కమల, టైపిస్టు ఈ హీరోకి తగ్గ హీరోయినుగా రిక్రియేషను క్లబ్బువారు కొన్ని నెలల క్రితం వేసిన నాటకంలో నటించింది......

ఇదిగో! ఇప్పుడు గదిలో అద్దం ముందర నిల్చుని అలంకరించు కుంటున్న ఈ హీరోని చూసి ఆనందిస్తూ నిలుచున్నట్లే, ఆరోజు నాటకంలో ఆమెతో తనభర్తని చూసి పులకాంకితయ్యింది మధురం.

మెడలోవున్న సన్నని గొలుసు బయటకి కనపడేటట్లు వేసుకున్న సిల్కుజుబ్బా, అందమైన చెప్పులని కన్పడనీయకుండా జీరాడుతున్న పంచె మొదలైన అలంకారాలతో అద్దం ముందు నిలుచుని కొంచెం వెనక్కి జరిగి తన ప్రతిబింబాన్ని చూసుకుంటూ — గదిలో ఒక మూలలో మసితో చెమటతో మలినమైన ముఖంతో నిలబడి తడిచేతులని చీరకొంగుతో తుడుచుకుంటున్న మధురాన్ని అద్దంలోనే చూసాడు సీతారాం.

అతను తనని చూస్తున్నాడని గ్రహించిన మధురం అద్దంలోని అతని ప్రతిబింబాన్ని చూస్తూ నవ్వింది. నవ్వుతూ దగ్గరగావచ్చి ప్రేమగా చెప్పింది. 'చూడండి...నేను ఈ నెలనుంచీ [illegible] పట్టుకు రావడానికి ఆడదాన్ని ఏర్పాటు చేస్తాను. ప్రొద్దున్నే తిని వెళ్ళమంటే మీరు వినడంలేదు ... ప్రొద్దున్నే ఫలహారం చేసి అక్కడ కనపడ్డ ప్రతీ హోటలులోనూ తింటే ఆరోగ్యం ఏమైనా బాగుంటుందా?' అంటూన్న ఆ మాటలు చెవిన పడనట్లు ఆమె ప్రక్కకి చూసిన సీతారాం, ఎదురుగా నిల్చుని మధురం భుజాలమీద తన చేతులను ఆన్చి ఆమె ముఖాన్నే తదేకంగా చూసాడు...ఆ చూపులలో అలవాటుకి భిన్నంగా ఒక విధమైన విచారం పొడసూపింది.

'ఏమిటలా చూస్తున్నారు?' అని సిగ్గుపడినట్లు కొంచెం తల దించుకుంది మధురం.

'ఊ నువ్వు ఏమిటో చెప్తున్నావు నేను విన్లేదు...' అని తన మనస్సులో నున్నదాన్ని చెప్పబోయిన విషయం చెప్పలేక ఏదో యధాలాపంగా అడిగాడు



సీతారాం.

'ఏమిటి తెగ ఆలోచిస్తున్నారు? ఏదైనా క్రొత్త నాటక ప్రయత్నమేంటి?' అని నవ్వుతూ అడిగినపుడు అది కాదని అతను తల అడ్డంగా ఆడించేసరికి అతని నుదుటి పైన పడిన గిరజాలు కదులుతూన్న అందాన్ని ఆస్వాదిస్తూ మధురం చెప్పింది.

'మీరు హోటల్లో తిని ఆరోగ్యం పాడు చేసుకోవడం ఎందుకని నేను క్యారియర్ తీసుకొచ్చేదాన్ని ఏర్పాటు చేసాను... ఏం నా ఏర్పాటు బాగుందా!'

అతను తన ఆలోచనని పసిగడ్తాడని మధురం ఎదురు చూశ్లేదు అతను అతి నిర్లక్ష్యంగా 'భోజనానికేమిటి ఏదైనా చెయ్యి...' అని ఆ విషయం మార్చి తిరిగి ఏదో చెప్పడానికి సందేహిస్తున్నట్లు ఆమె భుజాలపైన చేతుల్ని తియ్యకుండానే 'మధురం...' అని తియ్యగా పిచ్చాడు.

'ఏం కావాలి?' అని ప్రేమతో అడిగింది.

అతను జవాబుగా చిరునవ్వు నవ్వాడు.

ఆఫీసుకు వెళ్ళే సమయంలో ఆదరా బాదరాగా తల వేసుకుంటూ ఆమెని చూడకుండానే పరిగెత్తే సీతారాం ఇవాళ అలవాటుకి భిన్నంగా, తన దగ్గర ఆగి ఆగి నిలుచోవడానికి కారణం తెలవక నిల్చుంది మధురం.

సీతారాం మౌనంగా ఆలోచిస్తూ చేతి సంచీ తెరిచాడు. ఇంటి ఖర్చుకని క్రితం రోజే ఇవ్వాల్సిన జీతం డబ్బు అందులో వుందని అప్పుడే జ్ఞాపకం వచ్చిందతనికి. ఆ రూపాయలని తీసి ఆమె ప్రక్కకి చాపాడు. ఆమె దాన్ని తీసుకుని లెక్కపెట్టి చూసింది. యాభై రూపాయలున్నాయి.

'ఏమిటిది యింతేనా?' అన్నట్లుగా అతన్ని చూసింది. అతను మళ్ళీ నవ్వాడు. మధురం కూడా తృప్తిచెంది నవ్వేసింది.

అంతే! ఆ విషయం అంతటితో ముగిసింది. ఇలాంటి మొగుడి సంపాదనని నమ్మి ఒక ఆడది సంసారం నడపగలదు?...

మధురం తల్లి చచ్చిపోయేటప్పుడు ఈ యింటిని కూతురికే ఇచ్చి కళ్ళు మూసింది. అందులో ఒకభాగం తనకి వుంచుకుని వెనకప్రక్క పూర్తిగా అద్దెకి మూడు పోర్షన్లుగా యిచ్చేసింది. రెండు ఆవులని కొని ఇంట్లో అద్దెకున్నవారికి పాలు పోస్తుంది. తన ఇద్దరు పిల్లలనీ, భర్తనీ పోషించడం ఏమీ కష్టమనిపించలేదు. ఆమెకి అది సుఖంగానే తోచింది. కానీ 'నూట డెబ్బయి రూపాయల జీతాన్ని ఈయనేం చేస్తున్నారు?' అన్న ప్రశ్న ఉదయించినా 'మగవారికెన్నో ఖర్చులుంటాయిలే' అని చిరునవ్వుతో అన్నింటిని మర్చిపోతుంది మధురం. కానీ దాన్ని అతనికి కొంచెమైనా ఎరిగించక పోవడం న్యాయం కాదుగదా?

'ఇందుకే చెప్తూంట. డబ్బుకి డబ్బు ఖర్చవుతుంది. ఆరోగ్యం పాడవుతుంది... మధ్యాహ్నం భోజనం బయట తినడం ప్రారంభించాక మీరు సగమైపోయారు—రేపట్నుంచీ క్యారియరు ఏర్పాటు చేస్తాను...' అని మళ్ళీమళ్ళీ ఆమె అదే విషయాన్ని చెప్పటం విని, విసుగెత్తిన సీతారాం ఛటుక్కున వోర్పు కోల్పోయాడు.

'సరే సరే! సరే!...అది ఒకసారి చెప్పావుగా...నువ్వు పంపేదే మింగుతాను. ఇంకమీదట హోటలుకి వెళ్ళి మెక్కి చావను—సరేనా' అని కేకేలువేస్తూ బయల్దేరాడు సీతారాం.

తనన్నది తప్పు పట్టుకుని అతను వెళ్ళటంచూసి— ఆఫీసుకు వెళ్ళేముందు ఆయనకి కోపం వచ్చేట్లుగా ప్రవర్తించానే అని మధురం కళ్ళు చెమర్చాయి.

కానీ కోపగించుకుని బయటకి గబగబా వెళ్ళిన సీతారాం, అలవాటుకి వ్యతిరేకంగా, ఆమె ఆశ్చర్యపోయేటట్లు గుమ్మందగ్గర ఒక్క నిముషం నిల్చున్నాడు. ఆ ఒక్క నిముషంలో శాంతించి వెనక్కి తిరిగి చూసాడు.

మధురం చెమ్మగిలిన కళ్ళతో తల దించుకుని నిలబడింది.

అతను ఆమె దగ్గరగా వెళ్ళి ఆమె భుజాల్ని పట్టుకుని కుదిపి 'కోపమా?...' అని అడిగారు.

మధురానికి మరీ మరీ ఆశ్చర్యం వేసింది 'నాకు కోపం ఎందుకు?' అని తడిసిన రెప్పలతో నవ్వింది మధురం. తనభర్త ఏదోపని సాధించడానికే ఇది నాంది అని తెల్సుకున్న మధురం 'నాతో పని జరుపుకోవడాని కిదంతా ఎందుకు' అని ఆలోచిస్తూ చేతిలోని రూపాయలనే తదేకంగా చూస్తూ నిలబడింది.

'మధూ...మధూ...లోపలికి రావూ... నీతో ఒక విషయం...' అంటూ ఒక విధమైన కృత్రిమ ఉత్సాహంతో ఆమె భుజాలపైన వేసిన చేతితో ఆమెని దగ్గరగా తీసుకుని గదిలోకి వచ్చాడు సీతారాం.

ఆమెని పిల్చినప్పుడున్న ఉత్సాహం హడావుడీ హఠాత్తుగా తగ్గి, గదిలోకి రాగానే దీర్ఘాలోచనలో మునిగి మంచం మీద కూర్చున్నాడు.


'విషయం ఏమిటో చెప్పండి' అని సీతారాం ఎదురుగా మంచం దగ్గర చేతులు కట్టుకుని మధురం అడిగింది. అప్పుడు మధురం చేతి పిడికిలిలో ఆ రూపాయి నోట్లున్నాయి. దాన్నే అడుగుతాడు 'ఇదుగో' అని ఇచ్చేద్దామని ఎదురుచూస్తూ నిల్చుంది.

'ఏంలేదు. బాగా ఆలోచించి చూసాను ... అందువల్ల నీకూ మంచిదే' అని చెప్ప దల్చుకున్న విషయాన్ని చెప్పలేరక అవస్థపడుతున్న భర్తని చూసి, చిరునవ్వుతో అతని దగ్గరగా కూర్చుంది మధురం.

'ఏమిటీ అవస్థ? ఏం కావాలి' అని అతని గడ్డాన్ని తన ప్రక్కకి తిప్పుకుంది. ఆమె కళ్ళలో 'ఒడిగింప యిస్తాను' అన్న నమ్మకం కల్గించే మంచి ఉద్దేశం ప్రతిఫలించింది. అతను అర్థంచేసుకోకుండా తల వంచుకునే ఉండటం చూసి 'సరి పోయిందా—నాకు పని ఉంది' అని కొంచెం బిగువుతో లేచింది.

'ఉండుండు' అని మధురం చేతుల్ని పట్టుకుని దగ్గరగా లాక్కుని ఆమెని గుండెలకి అదుముకుని సీతారాం ఎనలేని శంతో ఆమె ముఖం దగ్గరగా వంగాడు.

'మధూ నువ్వు చెప్తావే నా సంతోషమే నీ సంతోషం అని నిజమేనా?' అని అడుగుతూంటే అతని ఊపిరి ఆమె చెంపలని దహించి వేసింది.



ఇది 3 నెలలప్పుడు గిరీష్ పటము
అతనికి వారం వయస్సప్పటినుండే
అమూల్‌స్ప్రే పట్టడం
ప్రారంభించేరు. అతని పెరుగుదల
అద్భుతంగ ఉంది.

ఇప్పుడు చూడండి ఎలాగున్నాడో!

"ఉల్లాసమైన అమూల్‌స్ప్రే అబ్బాయి. ప్రతిరోజు క్రొత్త, క్రొత్త విషయాలు నేర్చుకొంటున్నాడు." అంటున్నారు 13-నెలల గిరీష్ తండ్రి, శ్రీ దిలీప్ చాబల్.

మీ బిడ్డయొక్క పుట్టినప్పటి బరువు ఆరునెలలో రెట్టింపు కావాలి. సంవత్సరం తిరిగేటప్పటికి మూడు రెట్లవ్వాలి. అమూల్‌స్ప్రే సంతులితమైన, సులభంగ జీర్ణమయ్యే దుగ్ధాహారము. శరీరము బాగుగ పెరుగుటకు ముఖ్యమైన ప్రోటీను ఇందులో ఎక్కువగా ఉంది.

అమూల్‌స్ప్రే వాసియైన స్ప్రే-డ్రైయింగ్ పద్ధతిద్వారా తయారుచేయబడుతుంది. ఈ పద్ధతి యిప్పుడు అమెరికాలో అన్ని శిశువాహారాలు తయారుచేయుటలో ఉపయోగిస్తున్నారు. ఈ పద్ధతి ద్వారా పాల-ప్రోటీను ఎక్కువగా నిలిచియుంటుంది.

వేలాదిమంది తల్లులు ఇప్పుడు అమూల్‌స్ప్రే చనుబాలకు బదులుగాగాని, అనుబంధ ఆహారంగాగాని ఉపయోగిస్తున్నారు—మొదటివారం నుండే. అందుచేతనే పరిచయం చేసిన రెండేళ్లలోపుగానే, అమూల్‌స్ప్రే దేశంలో ఎక్కువగా అమ్ముడుపోయే శిశువాహారమయింది.



అమూల్‌స్ప్రే

తల్లిపాలకు అద్భుతమైన మారుపేరు

హీరోకి ఒక హీరోయిన్

'దాని కిప్పుడేం తొందర వచ్చింది? ఆఫీసుకి బయల్దేరే సమయంలో షర్టునంతా నలుపుకుని ...' అంటూ అతని బంధం విడిపించుకోవాలని చూసింది మధురం.

ఆమె మనస్సులో ఈ నెల శ్రీవారు చాలా ఖర్చుచేసారు లాగుంది ... చేతిలో ఉన్న డబ్బుని ఉత్తినే చూపించి మళ్లీ తీసుకోవడానికే ఈ సాహసమా? ఓ యాభై రూపాయలు లేకపోతేం! అన్నింటిలోబాటు ఈ కష్టమూ నేనే చూసుకుంటాను ... ఈయన ప్రబలిమాలడం చూస్తే జాలి వేస్తోంది. అయినా గాని, జీతం పూర్తిగా ఎలా ఖర్చుపెడుతున్నారు?' అని ఆలోచించినా ఒక మగవాణ్ణి అందులోనూ మొగుడిని లెక్క అడగటానికి తనకి హక్కులేదని, అలా అడగటం అందంగాదని ఆమె తెలుసుకున్న సంస్కారంవల్ల, విచారంతో అతన్ని చూసి నవ్వింది.

అతను ఆమె చెవులని పెదిమలతో మెల్లగా స్పృశిస్తూ చెప్పసాగాడు. 'నువ్వో ఉపకారం చెయ్యాలి ... సాయం అంటే అది నా ఒక్కడికే కాదు ... అందువల్ల సందేహిస్తున్నాను ... నీకు తెల్సుగా మా ఆఫీసులో టైపిస్టు కమల లేదూ కమల...' అంటూంటే గొంతుక పూడిపోయింది.

'ఎవరూ...మీ హీరోయిను కమలా?' అని వేళాకోళంగా అడిగింది మధురం.

'ఓహో ఈయనగారు చేసే ఖర్చు చాలదన్నట్టు నాళ్లకీ వీళ్లకీ చేబదుళ్లు కూడా యిస్తున్నారు లాగుంది ... అంతా ఒట్టి డాంబికాలు!' అని మనస్సులో గొణుక్కుంది. అదే సమయాన్న 'మీ హీరోయిను కమలా' అని అడిగిన దానికి జవాబు ఎదురుచూసింది మధురం.

ఆ రోజు — నాటకం ముగిసి ఇంటికి రాగానే 'ఎలావుంది మన హీరోయిను'అని కమలనుగూర్చి సీతారాం అడగ్గానే,

'ఆ అడగటం చూడు. మన హీరోయినుట!' అని మధురం మూతిముడుచుకుంటూ ముఖం త్రిప్పుకోగానే,

'మరూ...నాటకంలో మాత్రం కమల నా హీరోయిను — జీవితంలో నిజమైన హీరోయినువి నువ్వే' అన్నాడే అదే జవాబునే తిరిగి ఎదురుచూస్తూ ఇప్పుడలా అడిగింది.

కాని సీతారాం జవాబివ్వక దేన్నో తలవంచుకుని ఆలోచించుకుని —

'ఊఁ దానికేం గానీ. ఇవాళ మధ్యాహ్నం ఇక్కడకి వస్తుంది. నువ్వే కమల అడిగిన దాన్ని ఉదారహృదయంతో చెయ్యాలి. నాకోసం చేస్తావా? అది నిన్నే నమ్ముకుంది. ఆ సాయానికి తగ్గట్టుగా నీ దగ్గర ప్రవర్తిస్తుంది ... పాపం చాలా మంచిది. దాని కెవ్వరూ లేరు...' అని అభిమానంతో చెపుతూంటే మధురానికా అభిమానం నచ్చలేదు. చిరుకోపం వచ్చింది.

'సరే ఆవిడ్ని రానీయండి చూద్దాం. మీకు వేళ అవలేదా?' అని మాట మార్చింది మధురం. 'అలా అయితే నే వెళ్లనా?' అని ఆమె దగ్గర్నుంచి ఇష్టం లేకుండా వెళ్తున్నట్టు సీతారాం బయటకి వెళ్లాడు...

మధురానికేం అర్థంగాలేదు. ఆమె మనస్సులో ఆ రోజు నాటకంలో సీతారాంకి హీరోయినుగా నటించిన కమల లేత ముఖం లోచింది. ఈయనకి కమలకి అప్పు యివ్వాలని ఎందుకింత తాపత్రయం అన్న ప్రశ్నకి తోచిన జవాబులన్నీ తలచి 'ఛీ! ఛీ! నేనెందుకింత నీచంగా సాటి ఆడదాన్ని గురించి ఆలోచిస్తున్నాను' అని తనని తానే తిట్టుకుంది.

అదే ఆమె స్వభావం. తన భర్త వ్యవహారాలైనా సరే, ఇంటి సమస్యలైనా సరే, పిల్లల గొడవలైనా సరే— అన్నింటికి సరైనదైన జవాబు వెదుక్కోగలదు.

లేకపోతే ఇలాంటి ప్రశ్నలతో ఆమె నిద్రపోయిపోగలదా? 'ఇంకో గంటన్నరలో కూతుళ్లిద్దరూ బడికని పరిగెత్తుకుని వచ్చి ఆకలితో నిలబడరారే...

పబ్బు పొడిలో ఉడకపెట్టిన భర్త బట్టలూ పిల్లల బట్టలూ ఆరెయ్యాలే...

వాళ్ళమీద ఎవరు పరుగు కొండే...

ఆవులకి మేత వడెయ్యాలే..., ఎన్ని పనులున్నాయి అన్న ఆలోచనా, పనులు ముగించుకోవాలన్న ఆదుర్దా ఆమెకి కలి

గాయి. వెంటనే మధురం మిగిలినవన్నీ మర్చిపోయింది. మొట్టమొదట భర్త పడేసి ఉంచిన షేవింగుసెట్టుని తీసుకుని స్థానాల సదిరేసి సర్దింది మధురం.

* * *

మధ్యాహ్నం రెండుగంటలకి తర్వాతే మధురానికి కాస్త తీరిక. గంటకంటె తక్కువ విశ్రాంతి. ఆ సమయంలో హాలు మధ్యగా పెరటి తలుపుకి ఎదురుగా, బాగా గాలి వీచే దారిలో గుమ్మంమీద తలపెట్టుకుని, కొంగుపర్చుకుని పడుకుంటుంది... కొంచెంసేపటికే చాలుబాబూ అన్పిస్తుంది. లేచివెళ్ళి ముఖం కడుక్కుని తల దువ్వుకోడానికి కూర్చుంటుంది. ఆ అవకాశాన్ని పోనిస్తే ఇంక మధురానికి తల దువ్వుకోవడానికి వేళే దొరకదు. పోతే పోనీ అని ఉండగల్గుతుందేంటి? సాయంత్రం ఆయన వచ్చేసరికి ఎన్ని పనులున్నా తల చిందరగనూ, బట్టలు మురికిగానూ నిల బడితే ఎల్లా బాగుంటుంది?...అందుకే మూడు గంటలకే తన అలంకారం ముగించుకుంటుంది మధురం.

—దీనికేమిటి అర్థం? ఆమె సీతారాం రాకని మూడుగంటలనుంచే ఎదురు చూస్తోందనా? నాలుగు గంటలకి పూల మ్మేది వస్తుంది. అది అలవాటు! ఇద్దరు ఆడపిల్లలున్నారే! వాళ్ళకి కొంటుంది. కానీ పిల్లలకోసరం మాత్రం కొంటున్నానంటుందే అది పూర్తిగా నిజం కాదు.

సంధ్య పడగానే మధురం వీధి గుమ్మం దగ్గరకివచ్చి చూసిచూసి వెళ్తూంటుంది. సీతారాం ప్రొద్దున్న వెళ్తున్నపుడు రేగిన తల మాసిన బట్టలతో నిల్చుందా— 'అదే ఇదా?' అని ఇంట్లోకి వస్తూ ఒక్క క్షణం ఆగి సీతారాం చూడడేంటి?...

అతడు చాటుమాటు చూడకుండానే వెళ్ళిపోతాడు. మధురం ఆ నిర్లక్ష్యాన్ని లెక్కచేయదు. కొన్ని సమయాల్లో ఆ అలంకరణని చూసి నవ్వుతాడు. ఆ నవ్వు కోణాన్ని ఆమె అర్థం చేసుకోదు.

మధ్యాహ్నం మూడింటికి హాలులో గోడవారగా అద్దాన్ని నిలబెట్టి దువ్వుకోడం ప్రారంభించినప్పుడు, అలవాటుగా చూసుకునే నెరుసు వెంట్రుకలని పాపిడి తీసుకుంటూ ఓసారి చూసుకుంది మధురం ... నూనె రాసి నొక్కి దువ్వుకుంటే, ఆ తెల్ల వెంట్రుకలు కనపడవే!

మధురం నూనె రాసుకుంటూంటేనే ఆవిడ వచ్చింది. ఆ హీరోయిను కమల తన నెరుసుజుట్టుని చూస్తుందేమోనన్న ఆందోళనతో దువ్వెన తీసుకుని లోపలికి వెళ్ళి గదిలోను పెద్ద అద్దం ముందర ఆదరా బాదరాగా దువ్వుకుని ముడివేసుకుంటూ మధురం తనలో తనే మాట్లాడుకుంది.

'ఏం ఆవిడగారు చూస్తే నాకేం? నే నెందుకని దానికి నా నెరుసు జుట్టు కనపడకూడదనుకుంటున్నాను...'

'—ఆ హీరోకి తగ్గ హీరోయినుగా స్టేజీమీద నటించిన కమల, నిజ జీవితంలో ఇలా జోడు సరిగ్గాలేని హీరోయినుగా జీవిస్తున్నారని అనుకోకూడదనా?...'

ఆమె హాలికి వచ్చింది.

'రామ్మా. రా ... ఆవాళ నాటకంలో చూసిందేను. మా యింటి ప్రక్కకి రాకూడదా...కూర్చో. ఇదుగో వచ్చేసా!' అని ముందున్న జుట్టు ఒకటికి రెండు సార్లు గట్టిగా దువ్వుకుని ముడి వేసుకున్నాకే మర్యాదచేస్తూ చిరునవ్వు చిందే ముఖంతో హాల్లోకి వచ్చింది మధురం.


'కూర్చోమ్మా నిలబడే వున్నావు—' అని హాల్లో ఉన్న పేము సోఫాల్లో ఒక డబుల్ సోఫాని చూపి తనూ ఒకదాంట్లో కూర్చుంది మధురం. ఎవరైనా కొత్త వారు వస్తే ఆమె ఎప్పుడూ అక్కడే కూర్చుని మాట్లాడుతుంది.

ఆమె ఎదురుగా సోఫాలో కూర్చున్న కమల హాలంతా కలయజూసి 'ఏరీ పిల్లలు కనపడ్డం లేదేం' అంది.

'ఇంకా బడినుంచి రాలేదు...'

'మీ చంటి పిల్లకూడా వెళ్తోందా స్కూలుకి?'

'అవును. ఇప్పుడే జేర్పించాను. ఒక రోజు వెళ్తుంది. ఒకరోజు వెళ్ళనని గొడవ పెడ్తుంది' అని నవ్వుకుంది. ప్రతిగా కమలా నవ్వింది. దాని తర్వాత ఏం మాట్లాడాలో తెలియక ఊరుకున్న మధురం మళ్ళీ చంటిదాన్ని గురించే మాట్లాడింది 'బడికెళ్ళకపోతే చేసే అల్లరి భరించ నేరనమ్మా!... పెద్దది చాల మెత్తని. ఇదేమిటో ఇలా పుట్టింది ... ఒంటిమీద గుడ్డ ఉండకూడదంటుంది ... బడినుంచి రాగానే గౌనుని ఒక మూల, లాగుని ఒకమూల విసిరేస్తే తిరుగుతుంది. నేను కొట్టికూడా చూసాను. ఊహూం' అని నవ్వుతూ చెప్పింది.



హీరోకి ఒక హీరోయిన్

'వంటిపిల్లకదా' అంటూ తన చేతి బ్యాగులోని ఒక బిస్కెట్ల టిన్, రెండు పెద్ద చాకలెట్ల పాకెట్లూ తీసి సోఫా మీద పెట్టింది కమల.

'అప్పు అడగడానికి వచ్చిన మనిషి ఇవన్నీ ఎందుకు కొని తీసుకు వచ్చినట్లు' అని ఆలోచించింది మధురం.

'మొదటిసారి ఒకళ్ళ యింటికి వచ్చేప్పుడు ఒట్టి చేతులతో రావచ్చా?' అని అన్నింటికీ జవాబు చెప్పుకున్నే తన స్వభావానికి తగ్గట్లు ఆలోచించుకున్న మధురం 'ఇవన్నీ ఎందుకమ్మా! అనవసరపు ఖర్చు' అంది.

'అదేం లేదక్కయ్యా. ఎవరో పిల్లలకి చెప్పినట్లు చెప్తున్నారు!' అని మట్టురకం నవ్వుకుని మధురాన్ని చూసింది కమల.

మధురం కృతజ్ఞతతో మందహాసం చేస్తూ కమలని, ఆమె వేసుకున్న అలంకారాన్ని, వస్త్రధారణని, కేశాలంకరణని అన్నింటిని — బంగారపు నగల సౌభాగ్యం ఎంత అని జరీజు వేసుకుంటున్న కంసాలి వానిలాగ—పరిశీలించింది. మధ్యలో ఒకసారి లేచివెళ్ళి కాఫీకి కుంపటి అంటించి, తిరిగివచ్చి కూర్చుంది.

ఇంతసేపయినా వచ్చిన పనేమిటో చెప్పడానికి కమల సందేహించడం చూసి తానే ప్రారంభించింది మధురం.

'ఆయన పొద్దున చెప్పి వెళ్ళారు' అనగానే కమల ముఖంలో ఒక విధమైన మార్పు వచ్చింది.

'ఏం చెప్పి వెళ్ళారు?' అని ప్రశ్నించింది.

'ఏంలేదు నువ్వొస్తా వన్నారు. ఆ తర్వాత—నీకు ఎవరూ లేరని చెప్పారు... నేను ఆయన్నే అడగాలను కున్నాను. అప్పుడు వేళ లేకపోయింది. అది సరేగాని నువ్వు ఇప్పుడు ఎవరింటిలో ఉంటున్నావు? స్వంత ఊరేది? తల్లిదండ్రి లేక పోయినా అయిన వాళ్ళెవరూ లేరా?' అని అన్ని విషయాలని రెండు మూడు ప్రశ్నల లోనే ఇమిడ్చింది మధురం.

కమల మధురం ప్రశ్నలకి వెంటనే జవాబు చెప్పలేదు, ఒకనిముషం మౌనంగా తల దించుకుంది.. దించిన తల ఇంకా ఇంకా వంగింది. మెడనరాలు ఉబ్బాయి. చెవుల ప్రక్క ఎర్రగా కందిపోయింది...

ఆమె తల ఎత్తేసరికి కళ్ళు నీటితో ఎర్రగా ఉండటం చూసిన మధురం నిశ్చేష్టురాలయింది.

'నను ఏమైనా తప్పుగా అడిగానా' అన్న భయంతో కమల దగ్గరగా వచ్చి 'ఏమమ్మా ఏడుస్తున్నావు' అని కరుణతో అడిగింది మధురం.

'నా తోబుట్టువుగా తలచి మిమ్మల్ని చూడ్డానికి వచ్చాను' అని ఆవేశంతో చెప్పి అంతకుమించి ఏం చెప్పనేరక పెదిమని కర్చుకుంది కమల...

'కన్నవారిని శైశవప్రాయంలోనే పోగొట్టుకుని మామయ్య యింట్లో కష్టాలుపడి ఎలాగో ఆ నరకం నుంచి విముక్తి అయ్యాను...ఒక హాస్టలులో ఉండి—ఒక అనాథగా తోడులేని జీవితం ఎన్నాళ్ళు గడపటం?' అని ఎర్రబడ్డ ముక్కుపుటాలు ఎగురవేస్తూ కమల అన్నప్పుడు మధురానికి పరిస్థితి అర్థం అయింది.

'ఏం పెళ్ళిచేసుకుని సంసారంలో రాణిలాగ ఉండొచ్చే నువ్వు! నీకేం తక్కువ? నాలాగా అక్షరజ్ఞానం లేని మొద్దయితే ఏమోగాని!... ఇందుకా ఏడుస్తున్నావు?' అని ధైర్యం చెప్పింది మధురం.

కమల దీర్ఘంగా ఊపిరి వదిలింది.

'అవన్నీ అయినవారో, వేరే బాధ్యత వున్న పెద్దవారో వుంటేనే జరుగుతాయి...అలాంటివారు నాకెవ్వరూ లేరు... ఈ ఇరవయ్యారు సంవత్సరాలలో నాకా భాగ్యం లేదని తెల్సుకుని ఇలాగే ఉండి పోదాం అనుకున్నాను. ఏ ఆధారంలేని నాకు అన్నివిధాలయిన సాయాలు చేస్తూ ప్రేమతో ఆదరంగా ఉండేవారు ఆఫీసులో ఈయన—మిస్టర్ సీతారాం...ఒక్కరే—' అని కమల చెప్పి ఆపగానే ఇద్దరూ ఒకరినొకరు పరిశీలనగా చూసుకున్నారు.

మధురానికి హఠాత్తుగా ఒక భయంకరమైన కల్పన—ఒక ఆలోచన—ఒక నిర్ణయం అంతరంగంలో లేచింది. అది కాస్తకూడా బయటకి తెలియలేదు. బయటకి కన్పించకుండా, చలనం లేక, అది ఆమెని శిలలాగా స్తంభింపచేసింది. కమల అంతరంగాన్ని దొలిచేటట్లు చూడమంది. తను చెప్పబోయే విషయాన్ని చెప్పకుండానే ఈవిడ తెలుసుకుందా అన్న ఆశ్చర్యంతో కమల కూడా ఆమెని తదేకంగా చూసింది...

'ఈవిడ కాదంటే? తనని తిట్టి తరిమేస్తే! తన పరువు తీయడానికి ఊరు వారిని పిల్చి న్యాయం కోరితే...' అన్న ఆలోచనలు ఒక్కొక్కటిగా వచ్చినందువలన హఠాత్తుగా కృంగిపోయి, గట్టిగా రోదిస్తూ మధురం చేతుల్లో ముఖం దాచుకుంది కమల...

ఇప్పుడు 'ఎందుకేడుస్తున్నావు? ఎందుకు విచారిస్తున్నావు?' అని మధురం అడగలేదు. ఆమె నిబ్బరంతో చూసినట్లే అదే స్థానాన్ని కమల లేచివచ్చి తన చేతుల్లో తలదాచుకున్నాక కూడా—ఆమె చూసింది...

మధురం చేతుల్ని గట్టిగా పట్టుకుని ఏడుస్తూ స్పష్టంగా చెప్పేసింది. 'మీ జీవితంలో భాగం అడుగుతున్నాను అక్కయ్యా!'

ఏడుపు అనే కవచంతో ఆ సూది కత్తిని 'ఫ్రరు'మని మధురం హృదయంలో లోతుగా గుచ్చింది కమల.

'ఈ అనాథ జీవించడానికి మార్గం చూపించాలి—నా పరువు మీ చేతుల్లో ఉంది... మీకు చేసిన ద్రోహానికి క్షమించి మీరు నన్ను కాపాడాలి... మీపిల్లలు వేరు నా కడుపులోని శిశువు వేరు కాదక్కయ్యా!...'

గుచ్చిన కత్తిలాగే. తిరిగి గుచ్చినట్లు, తన మనోబలాన్ని పూర్తిగా చేర్చుకుని, పళ్ళని గిట్టకరుచుకుని కళ్ళని మూసుకుని సహించింది మధురం.

'ఈ ఉపకారాన్ని ప్రాణం ఉన్నంతవరకూ నేను మర్చిపోను...మీకు—మీ కుటుంబానికే...' అని కమల చెప్తున్నదాన్ని మధ్యలో ఆపి నింపాదిగా మధురం చెప్పింది.

'చాలు...కమలా ...చాలు......అయ్యో భరించ నా శక్యంగాదే అమ్మా...' అని బాగా గాయపడిన దానిలాగ సోఫాలో పడుక్కుని తలని అటూ యిటూ తిప్పి రోదించింది మధురం.

అరగంటసేపు మధురం కదలలేదు.

(52 వ పేజీ చూడండి)



అలవాటు

ప్రవచనం

బులుసు వేంకటరమణయ్య

ఎవరిమట్టుకు వారు తాము చేస్తున్న పనే మేలయినదని అనుకొంటూ దానికే అలవాటుపడి వుండడం సాధారణంగా కనబడుతున్నది. ఏ పనీపాటూ చెయ్యకుండా ముప్పొద్దులా సుష్టుగా భోజనం చేస్తూ సదా విశ్రాంతిని కోరేవాడు కష్టపడి పనిచేసేవాడిని చూచి 'ఇంత వున్నవాడు గదా, ఎందుకు శ్రమపడి పనిచెయ్యాలి? కడుపులో చల్ల కదలకుండా ఒకచోట కూర్చోక' అని అనుకుంటాడు. కారణం తాను సోమరితనానికే అలవాటుపడి వున్నాడు కాబట్టి.

భోగలాలసులై, లౌకికవిషయాల్లో మునిగి తేలుతూ ఉన్నవారికి భగవద్భక్తి పొడ కిట్టదు. భక్తులైనవారు తమ దగ్గిరకు వస్తే సహించక దూరంగా తప్పుకుంటారు. మహత్తరమైన భక్తివాసనను భోగలాలసులైనవారు సుతరామూ భరించలేరు. వాళ్ళ సుఖలాలసత్వానికి అలవాటుపడి వుండడమే దీనికి కారణం.

దీనికి ఉదాహరణంగా రామకృష్ణ పరమహంస ఒకప్పుడు ఒక కథను చెప్పి వున్నారు.


* *

ఒక వూళ్ళో కొందరు జాలరులు ఉండేవారు. కుటుంబంలోని మగవాళ్ళు కష్టపడి దూరంగా వుండే సరస్సులకీ మడుగులకూ పోయి చేపలనుపట్టి తీసుకొనివస్తే, వాటిని కుటుంబంలోని ఆడవాళ్ళు అమ్ముకొని, డబ్బులు తెస్తూ వుంటారు. ఇలాగే వారి సంసారం గడుస్తుంది.

ఒకమారు ఆ జాలరి స్త్రీలు కొందరు బుట్టలనిండుగా చేపలను పెట్టుకొని తమ వూరికి కొంతదూరంగా జరుగుతూ వుండే సంతకు అమ్మకానికి తీసుకు వెళ్ళారు. సాయంకాలమయేసరికిగాని చేపల బుట్టలు ఖాళీ కాలేదు. తమ మత్స్య విక్రయాన్ని ముగించుకుని తిరిగి బయలుదేరేసరికి చీకటి పడింది. అయినా జట్టుగా వుండడంచేత భయంలేక వాళ్ళు ప్రయాణం సాగించారు. కాని, వాళ్ళ వూరు దూరంగా వుండడంవల్ల, ఆ రాత్రి యిళ్ళు చేరుకోవడం సాధ్యం కాదనుకున్నారు. దారిలో ఒక పూలతోట కనబడింది. ఆ రాత్రి అక్కడే గడపాలని వాళ్ళు నిర్ణయించుకున్నారు.

ఆ సమయంలోనే తోటలోని పువ్వులు చక్కగా వికసించి మంచి వాసనను నాలుగువైపులా వెదచల్లసాగాయి. నిద్రపోవలెనని సందుకొనివున్న ఆ వనితలకు ఈ పరిమళం భరించరానిదయింది. ఏమంటే—వాళ్ళకు చేపలకంపే అలవాటయిందికదా! అది లేకుండా ఈ సువాసన వుంటే ఏం ప్రయోజనం? ఎంత ప్రయత్నించినా వాళ్ళకు నిద్రపట్టలేదు. అప్పుడు తెలివిగల ఒకర్తె 'మనకి అలవాటయిన వాసన లేకపోవడంవల్ల నిద్రపట్టడం లేదు. మన చేపలబుట్టలపైని నీళ్ళుచల్లి మన ముక్కులకు దగ్గరగా పెట్టుకుంటే సరి, హాయిగా నిద్రపడుతుంది' అని చెప్పినది. తర్వాత, ఆమె చెప్పినట్లు చేయగా, అందరికి బాగా నిద్రపట్టింది.

దేనికి అలవాటుపడి వుంటారో—అదే కావలసి వుంటుంది. కంపులకు అలవాటు పడినవారికి కస్తూరి వాసన కిట్టదు. ఆవిధంగానే నీచమైన లౌకిక సుఖాలకు అలవాటు పడిన వారికి దైవచింతన వెగటుగానే వుంటుంది. ●



మేఘమాల

పి.ఎస్.నారాయణ

2

నిద్రలో కదిలింపు!

ఎవరో త్యాగరాజును తట్టి లేపుతున్నారు.

కళ్ళు తెరిచాడు త్యాగరాజు.

అపరిచితుడు!

కళ్ళు చిట్లించాడు.

'మీ మిత్రుడు పడిపోయాడు...త్వరగా లేవండి!'

'ఎవరు ?!'

ఎదురుగా ప్రకాశం పడుకున్న బెర్తు మీద దుప్పటి నలిగిపోయి, ముడతలుపడి జాలిగా కనబడుతోంది.

'ఎక్కడ ?' — క్రిందకు దిగుతున్నట్లుగా దూకాడు.

లావటరీ తలుపు తీసివున్నది. మనిషి నడుమువరకూ ఇవతల పడివున్నాడు. కాళ్ళు లోపలకు వున్నాయి.

'ప్రకాశంగారూ!' ఆత్రంగా ముందుకు వంగి కళ్ళు మూసుకుపోయి వున్న అతడి మొఖంలోకి చూస్తూ చేయి అప్రయత్నంగా అతడిగుండెలమీద వేశాడు.

'గుండెల్లో నెప్పిగా వున్నది గురూగారూ!' బాధతో మూలిగాడు. మెడ విరుస్తున్నట్లుగా పెటపెట లాడిస్తూ పక్కకు తిప్పాడు, 'అబ్బా' అంటూ బాధగా మూలిగాడు.

'మైగాడ్! హార్ట్ ఎటాక్ కాదుగదా?' త్యాగరాజుగొంతు నీరసంగా గొణిగింది.

ఇద్దరు సాయంపట్టి సీటు మీద పడుకో బెట్టారు.

ఎవరో అంటున్నారు : 'గొలుసు లాగితేనో ?'

మరోరు : 'ఆపి ఏం లాభం ?' ఈ చిమ్మచీకటిలో పట్టాల పక్కన డాక్టరు కూర్చొనివుంటాడా ? స్టేషన్ ఏదైనా వస్తేనే డాక్టరు దొరికేది!... అదైనా అదృష్టం బాగుంటేనే!'

త్యాగరాజు ప్రకాశం పక్కగా అతడి గుండెమీద రాస్తూ కూర్చున్నాడు.

రెండు క్షణాలకోసారి అదుర్దాగా, 'ఎలా వున్నది...ఎలా వున్నది ?' అంటున్నాడు.

'మంచినీళ్ళు కావాలా ?' ఒకరు ముందుకువంగి అడిగారు.

'పాపం ఎక్కడినుండి వస్తున్నారండీ ?...'

అర్థంలేని ప్రశ్నల పరంపర...

రెండుమూడు ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానం చెప్పాడు త్యాగరాజు.

తరువాత విసుగనిపించింది.

త్యాగరాజు ముభావంగా వుండిపోవటం చూచి, ప్రశ్న లడిగేవాళ్ళే ఒకళ్ళకొకళ్ళు సమాధానాలు సృష్టించుకో సాగారు.

ఎవరో సంతోషంగా అరిచాడు కిటికీ లోంచి చూస్తూ: 'అదుగో ఏదో వూరు వస్తోంది...లైట్లు కనిపిస్తున్నయి!'

మళ్ళా అలజడి.

రైలు—ఛుక్ ఛుక్ ...

కొద్దిగా స్పీడు తగ్గింది... ఇంకాస్త ...ఇంకాస్త...పట్టాలు మారుతున్నప్పుడు పెట్టె కొద్దిగా అటూ యిటూ ఊగింది.

ప్లాట్‌ఫారం...కేకలు...రణగొణధ్వని..

త్యాగరాజు చిన్నగా నిట్టూర్పు విడిచాడు.

మధ్యలో కూర్చున్న ఓ పెద్దమనిషి తలుపుదగ్గర వున్నాయనతో పెద్దగా అంటున్నాడు: 'త్వరగావెళ్ళి డాక్టర్‌ని పిలుచుకురండి!'

ప్రకాశం పెద్దగా మూలిగాడు: 'అబ్బా!'—మెలికలు తిరిగి పోసాగాడు.

జనం మళ్ళా చుట్టూ మూగేశారు!

ఒక్కక్షణం కాళ్ళు గిలగిలా కొట్టుకున్నాడు.

మెడ పక్కకు వాలిపోయింది.

ప్రకాశం చచ్చిపోయాడు!

రెండుగంటల క్రితం అతడు ఊహించినట్లుగా అయితే రైలు పడిపోలేదు — అందరూ చచ్చిపోలేదు — కాని, అతడు చచ్చిపోయాడు!

*   *   *

ఉదయం ఆరుగంటలప్పుడు—

అప్పుడే బద్ధకంగా కళ్ళు తెరిచి ఒళ్ళు విరుచుకుంటున్న హైదరాబాద్ మహా నగరంలో—

ఓ టాక్సీ రెండు మూడు మైళ్ళ దూరం సందులూ, గొందులూ తిరిగి ఓ చిన్న పెంకుటింటిముందు ఆగింది!

అప్పటివరకూ దిగులుగా ముందు సీట్లో కూర్చున్న త్యాగరాజు — కొన్ని గంటల పరిచయంద్వారా తనలో సుడులు లేపిన ప్రకాశంమీద, ఆ పెట్టెలోని ప్రయాణీకులంతా తను ప్రకాశంకి ఎన్ని సంవత్సరాల ఆత్మీయుడిలానో మానసికంగా నెత్తిన పెట్టిన ఈ భారమ్మీద ఆలోచనలతో—టాక్సీ తలుపు తీసుకొని ముందుగా దిగాడు.

ఒకసారి ప్రకాశం జేబులో దొరికిన కార్డుమీద ఉన్న ఇంటి నెంబరునూ— తరువాత ఇంటిమీద ఉన్న నెంబరునూ చూచాడు.

చిన్నగా మెట్లెక్కి నీరసంగా తలుపు తట్టాడు.

గుండె భయంతో గుబ గుబ లాడు తోంది.

ఏలాంటి పరిస్థితిని ఎదుర్కోవాలి ?

ఆ నిజం వాళ్ళకెలా చెప్పాలి ?

భగవాన్ !

సమాధానం రాలేదు.

మళ్ళీ తట్టాడు.

అడుగుల సవ్వడి...తలుపు తీస్తున్న శబ్దం...

ఎక్కిన మెట్టు దిగి ఒక్క అడుగు వెనక్కు వేశాడు.

తలుపుతీసింది వో స్త్రీ !— ప్రకాశం చెల్లెలు కాబోలు అనుకున్నాడు త్యాగ రాజు.

అప్పుడే నిద్రలేచిందల్లే వున్నది చికాగ్గా వున్నది. మొఖాన పడుతున్న జుట్టును చేత్తో పైకి నెట్టుకుంటోంది,

ఎదురుగ్గా నిలబడివున్న ఎప్పుడూ చూడని త్యాగరాజును చూచి కించిత్ మొఖం చిట్లించింది 'ఎవరు కావాలి?' అన్నట్టుగా.

'ఇది ప్రకాశంగారి ఇల్లేగదూ?' తడబడుతూ చిన్నగా అడిగాడు.

గొంతు జీరబోయింది.

'అవును !'

'క్షమించాలి ! ... ప్రకాశంగారు ...' ఇక చెప్పలేకపోయాడు. గొంతు పూడుకు పోయింది !

ఎలా చెప్పటం !

ఆమె వింతగా అతడి మొఖంలోని కల వరపాటును చూస్తూ, 'లేరు ... ఊరె ళ్ళారు !' అన్నది.

మళ్ళా గొంతు పెగల్చుకున్నాడు. 'అది గాదు ! క్షమించాలి ... ప్రకాశంగారు... పోయారు !'

'ఏమిటి మీరంటున్నది ?...' ఆమెకేం అర్థం కాలేదు. నుదురు ముడివేసి భయం భయంగా చూచింది అతడి ముఖంలోకి.

త్యాగరాజు అపరాధం చేసినవాడిలా తలవంచుకు నిలబడ్డాడు.

'ప్రకాశంగారు చచ్చిపోయారు !'

ఆమె చటుక్కున తలెత్తింది.

ఎదురుగా టాక్సీ—డ్రైవర్ వెనుక



తలుపు తీసి నిలబడి వున్నాడు...వెనుక సీటోన్...

ఆమెకు సర్వం అర్థమయింది !

...ప్రపంచం సర్వనాశన మయింది !

* * *

ఐదారు రోజులతరువాత వో రోజు ఉదయం తొమ్మిదీ గంటలప్పుడు—

ముందుగదిలో వాలుకుర్చీలో తల వంచుకు కూర్చున్నాడు త్యాగరాజు.

దూరంగా వాకిటిపక్కగా పెట్టె, బెడ్డింగ్ పెట్టివున్నాయి.

వంగిన తలను చేత్తో రుద్దుకో సాగాడు.

మనస్సంతా గజిబిజిగా వున్నది.

తనేం చేయాలి ?

తలుపు అవతలగా—దీనంగా చూస్తూ—తన సర్వస్వాన్నీ కోల్పోయిన ప్రకాశం తల్లి—ఆమె వెనుకగా నిర్లిప్తంగా నిలబడివున్న అతడి చెల్లెలు శకుంతల !

—తనెలా కాదనగలడు ?

ఒక్కక్షణం నిశ్శబ్దం తరువాత శకుంతల నోరు తెరిచింది. ఈ విషయంలో కలుగజేసుకొని ఆమె మాట్లాడటం ఇదే మొదటిసారి: 'పోనీయ్ అమ్మా, ఒకళ్ల సహాయంమీద మన మెన్నాళ్లు బ్రతుకుతాం ?...అసలు అంతకంటే హీనమయింది గూడా మరోటి లేదు...అంతేగాదు ఇంకొకరి సహాయం లేకుండా బ్రతకలేం అనుకోవటంగూడా మన హీనత్వాన్ని చాటుకోవటమే !... నేను చదువుకున్నాను...అదే మన ఆస్తి, మనతిండి...నేను నాలుగురాళ్లు సంపాదించుకు గలను...నన్ను నేను పోషించుకోవటమేగాకుండా నిన్నుగూడా పోషించగలననే ధైర్యం నాకున్నది !... నీవేం దిగులు పడబోకు ...మరొకరిని చేయిజాపి అర్థించవల్సినంత హీనస్థితిలో మనం లేం !' ఆమె గిరుక్కున వెనక్కు తిరగబోయింది. అలా తిరుగుతున్నప్పుడు చెవికున్న బంగారురింగు తళుక్కున త్యాగరాజు హృదయంలో గుచ్చుకునేలా మెరిసింది.

త్యాగరాజు లేచి నిలబడ్డాడు. 'క్షమించాలి ! మీరు నన్ను అపార్థం చేసుకున్నారు...నేను ఇక్కడవుండి మీకు ఇబ్బంది కలిగిస్తానేమోననే ఉద్దేశ్యంతో వెళ్లిపోతున్నానేగాని...' అతడు ఒక్కక్షణం ఆగాడు. గొణుగుతున్నట్లుగా, 'మీరు నన్ను ఇలా అర్థం చేసుకుంటా రనుకోలేదు !' అన్నాడు.

శకుంతల అతడి సమాధానం విననట్లుగానే తల ఎగరవేసింది.

ప్రకాశం తల్లి—ముందు జీవితపు చీకటి కోణాన్ని ఊహించుకుంటూ—భయంభయంగా శూన్యంలోకి చూస్తూ కూర్చున్నది.

త్యాగరాజు రోడ్డుమీదకు నడిచాడు !

* * *

గమ్యం లేకుండా రోడ్లన్నీ తిరిగాడు.

తనకు ఉద్యోగం కావాలి !

తనని తాను పోషించుకోవటమే గాకుండా ఎవరూలేని, ఏదీ లేని ప్రకాశం తల్లిని, ప్రకాశం చెల్లెల్నిగూడా తను పోషించాలి !

ఒకవిధంగా తనవిధి అది !

చిరునవ్వు లీలగా అతడి పెదాలమీద ఒక్కక్షణం మెరిసింది.

ప్రకాశం కుటుంబంలో ఎంత అకస్మాత్తుగా తన జీవితం ముడిబడిపోయింది?

—అంతా అనుకోకుండా జరిగిపోయింది !

ఇంటికి వచ్చేటప్పటికి సరిగ్గా పన్నెండు గంటలయింది.

దగ్గరకు వేసివున్న తలుపులను నెట్టుకొని లోపలికి వెళ్లాడు.

త్యాగరాజును చూస్తూనే ప్రకాశం తల్లి, పడుకున్నదల్లా లేచి నిలబడి, 'రా నాయినా ! భోంచేద్దువుగాని !' అన్నది. ఆ కంఠంలో ఎంతో ప్రేమ వున్నదని అతడికి ఆ క్షణంలో అనిపించింది.

ఆ పిలుపు, ఆప్యాయత, ఆత్మీయత అతనిని కదిలించి వేసినయ్.

గది నలువైపులా చూచాడు.

అది పొద్దుటిలా లేదు.

దండెన వున్న పాత గుడ్డలు లేవు. పక్కగా వున్న రెండు విరిగిపోయిన పాత చెక్కపెట్టెలూ లేవు. గోడవారగా వుండే సైకిల్ లేదు అలమర్లో చిందరవందరగా పడివున్న తుక్కూ ధూళీ లేదు.

ఇప్పుడు ఆ గదిలో వో మంచం; దాని మీద తన బెడ్డింగ్ ఆ పైన తెల్లని దుప్పటి...వో పక్కగా టేబుల్, దాని ముందు వో కుర్చీ, పక్కగా రెండు మోడాలు—అలమర్లో ఏవో పుస్తకాలు—మంచం క్రిందగా తన పెట్టె !

'ఇవాళ్టినుంచి ఈ గది మీది!'అన్నది శకుంతల తలుపు అనుకొని నిలబడి చిన్నగా నవ్వి—తలుపు పై చివరను చేయెత్తి పట్టుకున్నది.

అతడు అనుకుంటున్నదే నిజమైంది

'మీకు శ్రమ కలిగించాను......కృతజ్ఞుణ్ని!'

ఒక్కక్షణం తరువాత తగ్గుస్వరంతో శకుంతల అన్నది: 'ఇంత చిన్న విషయానికే మీరు కృతజ్ఞతలు చెప్పుకుంటున్నారు...ఆ లెక్కన మేము కృతజ్ఞతా కృతజ్ఞతలు చెప్పుకోవలసిందేనా?' హేలగా నవ్వింది—అలా నవ్వుతూంటే ఆమె అందమైన పలువరుస తళుక్కుమన్నది.

చటుక్కున చురకత్తిలా చూచాడు ఆమె మొఖంలోకి త్యాగరాజు.

ఇంకా నవ్వుతున్నట్లే వున్న శకుంతల మొఖంలో అతడికి తెలియని భావాలేవో దొర్లినయి—ఆమెను ఇంకా చిలిపితనం పీడనట్లే అనిపించింది!

—మరుక్షణంలోనే, ప్రకాశం కళ్ల ముందు కదిలాడు.

మనిషిని జాలి ఆవరించింది.

'నిజమే...మనం ఒకళ్లకొకళ్లు కృతజ్ఞతలు చెప్పుకోవాల్సిన అవసరమేమున్నది?' అంటూ తేలిగ్గా తీసుకుంటున్నట్లుగా గూడలెగరేశాడు.

'లేవండి! అన్నం వడ్డించమంటారా?'

త్యాగరాజు దొడ్లోకి వెళ్లాడు.

కాళ్లూ చేతులూ కడుక్కున్నాడు.

తడి కాళ్లూ, చేతులూ తుడుచుకుంటూ వచ్చేటప్పటికి శకుంతల అన్నం వడ్డించి, పీటవేసి సిద్ధంగా వుంచింది.

రోజూ ప్రకాశం తల్లి వడ్డించేది.

ఈ రోజున శకుంతల వడ్డిస్తోంది.

అంతేగాదు ఏదో చొరవ తీసుకొని మాట్లాడుతోంది—విచిత్రంగా అనిపించింది త్యాగరాజుకు!


15
సార్లు
లండనుకు
ప్రతి వారము
LONDON
LONDON
LONDON
LONDON
LONDON
LONDON
LONDON
LONDON
LONDON
LONDON
LONDON
LONDON
LONDON
LONDON
LONDON

కూర ముద్ద కలుపుకొని నోట్లో పెట్టుకుంటూ అదే వ్యక్తం చేశాడు గూడా: 'మీకు నామీద కోపం తగ్గినట్లే వున్నది!' అని చిన్నగా నవ్వాడు.

ఆమె అరక్షణంగూడా ఆలస్యం చేయకుండానే, 'మీమీద నాకు కోపం దేనికి?' అన్నది—ప్రశ్నార్థకంగా మొఖంపెట్టి. అంతలోనే, అసలే అందమైన విశాలమైన మొఖాన్ని మరింత పెద్దది చేసుకొని, పెద్దగా నవ్వుతూ, 'అయినా కోపతాపాలతో నాకు పనేమిటి? అవిడ గారు వుండమన్నారు, మీరు వున్నారు...మధ్యలో నేనెవర్ని?—నా వ్యక్తిగత అభిప్రాయాలు నావి...' ఒక్క క్షణం ఆగింది. 'అసలు విషయం వచ్చింది కాబట్టి చెబుతున్నాను ...మీరు మా యింట్లో మమ్మల్ని పోషించేందుకుగాను వుండటం నాకేమాత్రం యిష్టం లేదు ... మమ్మల్ని మేం పోషించుకోలేనంత హీన స్థితిలో మాత్రం మేం లేం...ప్రతి క్షణం మీరా విషయం గుర్తుంచుకోక తప్పదు!'— ఆమె ఇంకా నవ్వుతూనే వున్నది!

త్యాగరాజు మొఖం పాలిపోయింది...

—విభ్రాంతిగా ఆమె మొఖంలోకి చూస్తూ కొయ్యలా బిగుసుకుపోయి కూర్చుండిపోయాడు!

* * *

మరునాడుదయాన స్నానంచేసి తన గదిలోవున్న వాలుకుర్చీలో కూర్చొని ఆ రోజు డక్కన్ క్రానికల్ 'వాంటెడ్ కాలమ్స్' చూడసాగాడు.

అతడికి ఇక ఓ ఉద్యోగం అంటూ చూసుకోవాల్సిన అవసరం ఏర్పడింది.

—అందుకనే ఉదయాన లేస్తూనే ఇంటి ఎదురుగ్గావున్న కిళ్లీ బడ్డీకివెళ్లి పేపరుకొనుక్కొచ్చుకున్నాడు.

ఉన్నట్లుండి పేపరు మడిచి మంచం మీద పడేసి లేచి తన పెట్టె మూత తీశాడు. అందులోంచి వో పెద్ద నోటు పర్సును బయటకులాగి — లెక్కపెట్టి యాభై పదిరూపాయలనోట్లను తీసుకొని, మధ్య గదిలో వంటయింటి గది తలుపు ఇవతలగా నిలబడి. 'ఏమండీ!' అని పిలిచాడు.

'ఏం నాయనా?' అన్నది ప్రకాశం తల్లి.

మేఘమాల

'ఒకసారి ఇలా వస్తారా?'

ఆవిడ ఇవతల గదిలోకి వచ్చింది.

ఆమెవైపు డబ్బున్న చేయి జాపుతూ, 'ఈ అయిదువందలూ మీ దగ్గరవుంచి ఇంటి అవసరాలు గడుపుతూ వుండండి!' అన్నాడు చిన్నగా.

ఆమె కళ్లు ఆనందంతోటి, కృతజ్ఞతతోటీ మెరిసినయ్.

సహజమైన అభిమానంతో, 'నా దగ్గర ఎందుకు నాయనా! నీ దగ్గరే వుండనీయ్...నీవే ఖర్చుపెట్టు!' అన్నది.

'కాదులెండి ... కుటుంబ విషయాల్లో ... అంటే యింట్లోకి ఏవేం కావాలో తెలుసుకునేంత జ్ఞానం నాకు లేదు ... అయినా ఎవరిదగ్గరుంటే ఏం పోయింది ... మీ దగ్గరేవుంచి ఖర్చు పెడుతూ వుండండి!' అంటూ మరొక్క అడుగు ముందుకు వేశాడు.

ఆవిడ చేయిజాచి అందుకోబోయింది.

—కాని, ఇంతలోనే శకుంతల కంఠం ఇద్దరినీ అప్రతిభుల్ని చేసింది!

'అమ్మా!'

ఉలిక్కిపడి ఇద్దరూ అటు చూచారు.

'నీకు సిగ్గు వేయటంలేదూ?...' ఆమె ఆవేశంతో ఊగిపోతున్నది: 'ముక్కూ మొఖం తెలియని ఆయన దగ్గర డబ్బు తీసుకోవటానికి నీకు సిగ్గు వేయటం లేదూ?' ఆమె తల్లిని తీక్షణంగా చూడసాగింది.

'శకుంతలా!' వేదనతో అన్నాడు త్యాగరాజు. 'నన్ను ఇంకా ముక్కూ—మొఖం తెలియని వ్యక్తిలాగానే భావిస్తున్నావా శకుంతలా?'

'కాక...మీరు మాకేమైనా బంధువులా, ఆత్మీయులా?... అయినా నాకు తెలియకడుగుతాను ... ఎన్నాళ్ల పరిచయముందని ఇంత త్యాగం చేస్తున్నారు?... సరిగ్గా మాతో పరిచయమయి పదిరోజులయినా కాలేదే...అందునా అంతకు ముందు ఒక్కసారిగూడా చూడని మామీద...ఎందుకంత ప్రేమ ఒలకబోస్తున్నారు?' ఒగరుస్తూ అన్నది.

త్యాగరాజు నెమ్మదిగా, 'ఆత్మీయత ఏర్పడటానికి...బంధుత్వాలూ, ఏళ్ల తరబడి స్నేహాలూ కావాలనే విషయం ఈనాడే నీనుండీ తెలుసుకుంటున్నాను... నిజం శకుంతలా! నాకళ్లు తెరిపించావ్!' అని విసురుగా వెనక్కు తిరిగాడు.

ప్రకాశం తల్లి కూతుర్ని కోప్పడుతున్నట్లు, 'శకుంతలా!... అదిగాదే!...' అని అనబోయిందిగాని, ఆమె మాటలు కొనసాగనీయకుండానే శకుంతల, 'నీకు తెలియదులే వుండవే!... మనం ఏంపే అడుక్కుతినేవాళ్లం గాదు...ఇట్టి పుణ్యానికి డబ్బులు తీసుకొని వాళ్ల కాళ్ల క్రిందపడి వుండటానికి. మనకూ మానమూ, నెత్తురూ వున్నది!' విసురుగా అన్నది.

మరుక్షణంలోనే గిరగా తల ఎగరవేసి నిర్లక్ష్యంగా త్యాగరాజును చూస్తూ నిలబడింది.

త్యాగరాజు శకుంతల వైపు వడివడిగా నడిచాడు: 'క్షమించాలి శకుంతలగారూ! నేనన్నా, నామాటలన్నా, నా చేతున్నా మీకెందుకింత కోపమో నాకర్థం కావటం లేదు...నిజం చెబుతున్నాను...నేను ఈ డబ్బు ఇవ్వటంలోనూ—అంతెగాదు ఇక్కడ మీ గృహంలో వుండటంలోనూ — నాకు ఏ దురుద్దేశ్యమూ లేదు...నా మాటలు నమ్మండి... భగవంతుడి సాక్షిగా చెబుతున్నాను!' అతడికి ఆవేశమెచ్చింది.

బయటకొచ్చేసి తనగదిలో మంచంమీద కళ్లు మూసుకు పడుకున్నాడు.

ఏమిటీ శకుంతల ఉద్దేశ్యం?

తనమీద ఎందుకింత కోపాన్ని, ద్వేషాన్ని ఏర్పరుచుకుంటున్నది?

అతడికి ఆ క్షణంలో వో భయంకరమైన సమాధానం కళ్లయెదుట కదిలింది.

—ప్రకాశాన్ని తను చంపానని గాని ఆమె అపోహ పడటం లేదుగదా?

ఒళ్లంతా చెమటలు పట్టింది.

తల దిమ్మెక్కింది.

—ఒక్క క్షణం గూడా ఆ గదిలో కూర్చోలేకపోయాడు!

గుడ్డలేసుకొని బయటకు వచ్చేశాడు.

తనెందుకు చంపుతాడు?...తనెందుకు చంపుతాడు?...

* * *

'వడ్డించమంటారా?' నల్లని ముంగురులని ఎర్రటి మొఖంమీద వేలితో తప్పి

...కుంటూ అన్నది:

'అక్కరలేదు.'

'— నామటుకు నేను భోజనం చేయకుండా ఏ విషయంలోనూ సాధించబోను!' శకుంతల చిన్నగా నవ్వింది: 'దేనికదే!'

ఆమె ఎలా నవ్వగలుగుతున్నది?

'ఆకలిని ఎన్నాళ్ళు చంపుకోగలరు?' తిరిగి ప్రశ్నించింది — ఆమె కంఠంలో హేళన గూడా మిళితమై వున్నట్లనిపించింది.

'ఆకలిని చంపుకోవాల్సిన అవసరం నాకేంవున్నది?' ... ఒక్క క్షణం ఆగాడు. 'అంతేగదు నాకు ఎవరిమీదా కోపతాపాలు గూడా లేవు...నాకు అవసరం లేదుగూడా. ఎందుకంటే, నా కెవరున్నారని......నేను అనాథుణ్ణి!' కష్టంగా అన్నాడు.

'మేం అనాథులమని మీరు డొంకతిరుగుడుగా చెప్ప నక్కరలేదు!' ఆమె తీక్షణంగా అన్నది — చురచురా చూస్తూ, బుంగమూతి పెట్టి.

'శకుంతలా!' అతడు కోపాన్ని ఆపుకోలేక పోయాడు.

'అనవసరంగా ఉద్రేక పడబోకండి— త్యాగరాజుగారూ! లేవండి...కాళ్ళు కడుక్కోండి...అమ్మ యింతవరకు భోజనం చేయలేదు...మీరు చేస్తేనేగాని ఆమె చేయదట...నాకైతే మాత్రం ఇలాంటి పట్టింపులు లేవు!' ఆమె ఇక సంభాషణను పొడిగించటం యిష్టంలేదన్నట్లుగా వెనుదిరిగింది—నిర్లక్ష్యాన్ని గూడా వ్యక్తీకరిస్తున్నట్లే వున్నది ఆమె సన్నని కంఠం!

అతడిలో ప్రజ్వరిల్లుతున్న కోపాన్ని అదుపులో పెట్టుకుంటూ, 'నేను చెప్పానుగదా! ... నేను ఇప్పుడు భోజనం చేయను...హోటల్లో భోంచేసి వచ్చాను... నన్ను ఇబ్బంది పెట్టబోకండి ... అంతేగాదు — ఇంకో విషయంగూడా చెబుతున్నాను. మీ కష్టం లేకుండా ఎన్నాళ్ళు మీ యింట్లో బిచ్చగాడిలా వుండగలను?... అందుకే వో గంటలో ఇక్కడనుండి వెళ్ళిపోదామనుకుంటున్నాను!' తల వంచుకు అన్నాడు— అయినా కోపంలో రంగరించిన మాటల వేడి సూటిగనే వున్నది!

లోపలినుండి సన్నని ఏడుపు విన్పబడసాగింది.

అది ప్రకాశం తల్లిది!

ఇంకేంవున్నది?—అది త్యాగరాజు గుండెల్ని మెలితిప్పటం మొదలుపెట్టింది!

'భగవాన్!'—మంచంమీద కూలబడి పోయాడు.

'ఆమె అన్నం తినలేదు...ఇక ఈపూట తినదుగూడా...దానివలన కలిగే కష్టనష్టాలకు సంపూర్ణంగా బాధ్యులు మీరే. ...మీరే బాధ్యులు!' శకుంతల గిరుక్కున తిరిగి లోపలకు వెళ్ళిపోయింది.—ఓ మెరు

పురా !

—ఇంకా లోపలనుండి ఏడుపు విని పిస్తూనే వున్నది !

త్యాగరాజా పడుకొని కళ్ళకు తువ్వాలు చుట్టుకున్నాడు—ఈ వెలుగును భరించ లేనట్లుగా !

తనెందుకు ఇలా అయిపోతున్నాడు ? అర్థం కాలేదు.

* * *

త్యాగరాజుకు మధ్యాహ్నం మెళుకువ వచ్చేటప్పటికి మూడుగంట లయింది.

దూరంగా శకుంతల నిలబడి వున్నది. బంగారు బొమ్మలావున్న ఆమెను చూస్తూ ఒక్కక్షణం వివశుడై పోయాడు !

'గంటబట్టి మీరు ఎప్పుడు లేస్తారా అని ఎదురుచూస్తూ నిలబడి వున్నాను!' అన్నది చిన్నగా నవ్వి.

ఆమె నవ్వినపుడు ముత్యాలు రాలు తున్నయ్యేమో ననిపించింది.

మంచంమీద నెమ్మదిగా లేస్తూ, 'నేను ఇంకా ఎందుకు వెళ్ళిపోలేదూ అని అడగరేం ?' అన్నాడు త్యాగరాజా నవ్వుతూ—ఆమెనుండి చూపులు మరల్చు కోకుండానే.

ఆమె మొఖం చిన్నబుచ్చుకున్నది.

'నేనంత కఠినురాలినేం గాదు...లేవండి!'

తెలియని ఆసక్తితో లేచి కూర్చు న్నాడు త్యాగరాజా.

'చెప్పండి !'

'ఈ రోజు ఉదయాన్నే మా అమ్మ అన్నం తినలేదనే విషయం మీకు తెలుసా?' అన్నది.

'ఎందుకని తినలేదు?'

'కారణంగూడా తెలియదా మీకు' ఆమె మాటల్లో కంటే తన, ఆమె పెదాల చివర విరుపు అతణ్ణి నిశ్శబ్దం చేసింది

మనిషి బిగుసుకుపోతూ, 'తెలియదు ...' అన్నాడు. ఒక్కక్షణం ఆగి తిరిగి ఆమె ఏదో అనబోయేలోగానే, 'అలా తెలుసుకోవాల్సిన అగత్యంగూడా నాకు కనిపించలేదు... మీరంతా నామీద కారాలు ఈ తాపత్రయం?' అన్నాడు నవ్వుతూ.

'పోనీయ్, నా స్నేహితుడి తల్లిగారి బాగోగులు ఆలోచించవలసిన బాధ్యత మీమీద లేదా?' అందామె దాహం వేసు కున్న కళ్ళతో తీరగా చూస్తూ.

'శకుంతలగారూ! నన్ను ఎందుకు ఇలాంటి చిత్రమైన ప్రశ్నలువేసి హింసి స్తున్నారో అర్థంకావటంలేదు!' అన్నాడు తల అటూ యిటూ ఊపేస్తూ. 'నేను ఇవి సహించలేను...మీ అసలు ఉద్దేశ్య మేమిటో నాకు చెప్పండి...' ఒక్క క్షణం అటుఇటూయించి అటుదిక్కున అడి గాడు: 'నామీద మీకేమి అనుమానం లేదుగదా...'

'ఏ విషయంలో?' ఆమె భ్రుకుటి ముడిచింది.

'అదే...అతడు పడుతున్నాడు! 'మీఅన్న గారి వాళ్ళ విషయంలో!'

'అంటే—?' ఆమెకు అర్థం కాలేదు.

'సరే, అయితే అంతటిలో ఆవిషయం వదిలివేయండి!' త్యాగరాజా నిట్టూర్పు విడిచాడు.

—తను లేనిపోని అనుమానాలన్నీ నెత్తిన రుద్దుకుంటున్నాడు!

'మీరు పూర్తిగా ఆవిషయం చెప్పందే నేను వదలను!' అన్నది ఒత్తి పలుకుతూ శకుంతల.

'—నన్ను ఇబ్బంది పెట్టబోకండి ... పొరపాటుగా మరోసారి చెబుతాను!'

ఆమె, రెండు క్షణాలు పిచ్చిదానిగా కూర్చున్న తరువాత చిన్నగా నవ్వి, 'ఎద్దులేంటి...మిమ్మల్ని ఇబ్బందిపెట్టటం వలన నాకు ఒరిగేదేమిటి? అసలు విష యానికి వద్దాం!' అంటూనే లోపలికి వెళ్ళి మరుక్షణంలోనే వెనక్కు తిరిగివస్తూ, 'ఇందాక భోజనానికి అభ్యం తరం చెప్పారు...కాఫీ అలాంటిదేమైనా ఇవ్వనా?' అన్నది నవ్వుతూ చిలిపిగా.

'—ఒకటి...మీతో నామీద ఉద్దేశాలు మారనంతవరకూ, నాకేమీ మారవు!..' చాలా గంభీరంగా అన్నాడు.

'అయితే పరిస్థితులు నన్ను కొద్దిగా మార్చినయ్...బహుశః మిమ్మల్ని మా యింట్లో ఉండమనక తప్పదేమో గూడా !...' తీరగా చూడసాగింది.


'మీరు ఉండమనటంతో నా ఒళ్ళో లక్షలు వచ్చి పడతాయని నేను నంతో షిస్తాననుకుంటున్నారా?' ఆమె మాట లకు త్యాగరాజా మొఖం కందగడ్డలా అయింది.

—ఆమె తనని హీనంగా చూస్తోంది!

'పాపిష్టిదాన్ని! నాకు సరిగ్గా మాట్లాడటం గూడా చేతగాదు ... నా మాటలు మీకేమైనా కష్టం కలిగిస్తే నన్ను క్షమించాలి ! ... ముందు కాఫీ తెస్తాను, ఆగండి !' అంటూ చరచరా లోపలకు వెళ్ళింది.

తిరిగి రెండు నిమిషాల్లోనే ఫ్లాస్కో గ్లాసు తీసుకువచ్చి త్యాగరాజాకు కొంత దూరంలో నేలమీద కూర్చొని, ఫ్లాస్కో మూత తీయసాగింది.

'దీని అంతటికీ కారణం మా అమ్మ !



ఆమె మాటను తీసివేయలేక, ఆమె మనస్సుకు కష్టం కలిగించటం యిష్టం లేక...ఇలా మిమ్మల్ని కోరవల్సి వస్తోంది!

'చెప్పండి !' అన్నాడు తాపీగా—ఆమె ఇచ్చిన పొగలు గక్కే కాఫీతో నిండిన స్టీలుగ్లాసును అందుకుంటూ.

'చెప్పేందు కేముందని ... మీరు మా గృహంలో వుండక తప్పదు—మా అమ్మ దృష్టిలో మాకు ఆసరాగా—కానీ, త్యాగరాజుగారూ ! నా మనస్సుమాత్రం దానికి అంగీకరించటం లేదు ... ఇలా అంటున్నానని మీరు కష్టపెట్టుకోవద్దు...నేను మనస్సులో ఒకటి పెట్టుకొని పైకి ఒకటి అనే మనిషినిగాను ... చెప్పదల్చుకున్నదాన్ని నిర్మొహమాటంగా చెప్పగలను ... అందుకనే నేను నలుగురి దృష్టిలో పెద్దదాన్నయి పోతున్నాను—'

'అసలుసంగతి చెప్పండి !'

'అదే—మీరు ఇక్కడే వుండాలి... అయితే మా కుటుంబాన్నంతా పోషించవల్సిన బాధ్యతనూ, బాధనూ నేను మీ నెత్తిన రుద్దదలుచుకోలేదు...పేయింగ్ గెస్టుగా వుండండి...మీరు రూంలోవుండి హోటల్లో తింటే ఎంతవుతుందో సుమారున అంతా లెక్కకట్టి నెలనెలా యిస్తుండండి !' అని గంభీరంగా అన్నది. 'అంతేగాదు...మేం తిండికి మలమలా మాడుతున్నా ఒక్క పైసాగూడా ఎక్కువ మాకు ఇవ్వవద్దు...అలాంటిదంటే నాకు పరమ అసహ్యం...నామటుకు నేను ఎవరి చెప్పు చేతుల్లోనూ వుండటం సహించలేను !' అంటూనే నోరుతెరిచి ఏదో చెప్పబోతున్న త్యాగరాజువైపు కన్నెత్తైనా చూడకుండా చరచరా లోపలికి వెళ్ళిపోయింది.

త్యాగరాజు అలాగే నోరు తెరచుకొని ఆమె వెళ్ళినవైపే గుడ్లప్పగించి చూస్తూ కూర్చుండి పోయాడు !

'ఈమె చాలా గర్విష్ఠిలా వున్నది !'

(ఇంకా వుంది)

రంగుల రాట్నం

సాధువు పీత



జమ్మి కోనేటిరావు

ఇంగ్లీషువాళ్లు దీనిని హెర్మిట్ క్రాబ్ (Hermit crab) అన్నారు. పీతకి ఇది చాలా దగ్గర బంధువే. అయినా, దీని జీవితంలో ఒక చిత్రమైన విశేషముంది. దీని శరీరం ముందుభాగం పీతలాగే భయంకరంగా గంభీరంగానే ఉంటుంది. కాని వెనక ఉదరం (abdomen) మెత్తగా సున్నితంగా రక్షణలేక ఉంటుంది. అంతమాత్రంచేత ఇది నిస్సహాయంగా ఉండిపోతుందనికాదు. జీవితదశ ప్రారంభంలోనే ఇది ఒక చచ్చిపోయిన నత్తకు చెందిన ఖాళీగుల్ల లేక శంఖం—షెల్ అంటాం—స్వాధీనం చేసుకొని దానిలోపలికి పోయి పెరుగుతుంది. ఇక తరవాత తన ఇంటిని తనే మోసుకొని తిరుగుతుందన్నమాట. ఉదరంవెనక రెండు కాళ్లు ప్రత్యేకం కొక్కెంరూపం పొంది లోపల గుల్లనుపట్టి ఉంచుతాయి.

కొంతకాలానికి జంతువు పెద్దదయి గుల్ల ఇరుకు అవుతుంది. ఈ కారణంగా మరొక పెద్దగుల్లకోసం వెతుకుతూ ఉంటుంది. అలా దొరికినప్పుడు కొత్తదానిలోకి మారిపోతుంది. పాతదానినుంచి బయటకు వచ్చి పెద్దదానిలోపలికి ప్రవేశించేపుడు, అరక్షణం కూడా కాలయాపన చెయ్యదు. శత్రువులు తన అసహాయస్థితిలో పట్టుకొంటాయని. సాధువుపీత ప్రమాదం తోచినపుడు పూర్తిగా గుల్లలోపలికి పోతుంది. తన 'చేతుల్నే' గవ్వద్వారానికి అడ్డంగా పెడుతుంది.

ఇంత రక్షణకూడా చాలనట్టు సాధువుపీత మరో జంతువు సహాయం కూడా తీసికొంటుంది—ఇచ్చిపుచ్చుకొనే పద్ధతిలో. సీ ఏనిమోను ఉంది. దానికి నెమాటోసిస్టులు అనే విష నిర్మాణాలు ఉన్నాయి. అలాటిదానిని తన మూపుమీద ఎక్కించుకొని తిరుగుతుంది. సహజంగా సీ ఏనిమోను కదలలేదు. కాని ఈ స్థితిలో అది తిరగగలడమేకాక పీత సంపాదించిన ఆహారాన్ని సుష్టుగా, సమిష్టిగా దానితో కలిసి తింటుంది. సీ ఏనిమోనులు ఒక్కొక్క సాధువుపీతమీద కొన్నిసందర్భాల్లో చాలా ఉంటాయి. కొన్నిసార్లు సాధువుపీత వీటిని చేతిమీదనే ఉంచుకొంటుంది. శత్రువు తటస్థపడితే, బాణాలు వేసినట్టు ఈ చెయ్యిని దానిముందు పెడుతుంది !



మబ్బులు పట్టిన సంధ్యాకాశం లాగ ఉంది రామనాథం మనస్సు. ఒకకాలు విరిగిన పేయ్యకుర్చీకి ఆరిన అప్పడం లాగ అంటుకుపోయి కూర్చున్నాడు. తలను రెండు అరిచేతులతో పట్టుకున్నాడు. ఆ తలలో ఆలోచనలు తుప్పు కత్తులతో యుద్ధం చేస్తున్నాయి. జీవిత సమస్యల సంఘర్షణ జోరుగా సాగుతోంది...

సదేళ్ళుగా చేస్తూన్న గుమాస్తా ఉద్యోగం పోయింది. అందుకు కారణం— వక్రించిన తన కర్మేగానీ. తను చేసిన తప్పు లేదు. తనకి ఉద్యోగమిచ్చి తన చీకటి బ్రతుకులో చిన్న అగ్గిపుల్ల వెలిగించిన ధర్మాత్ముడు గుండెజబ్బుతో గుటుక్కుమన్నాడు. ఆయన కొడుకులు పంపకాలు తేలక, కొట్టును మూసేసి, అమ్మకానికి పెట్టారు. ఫలితం: తన ఉద్యోగం వూడడం. అదొక సమస్య.

కొండవీటి చేంతాడులాంటి దీర్ఘవ్యాధిని పెంచుకున్న కన్నతల్లిని బ్రతికించుకొనేందుకు అ రొందలు అప్పు జేశాడు. ఆవిడ బ్రతక లేదు. అప్పు మాత్రం మూడేళ్లలో తడిసి మున్నూరైంది. దానికి ఆ అప్పుదారు 'షైలాక్'లా తన రక్తమాంసాల్ని పోకడ పెట్టేందుకు ఆవురావురు మంటున్నాడు. అదింకో సమస్య.

పెద్దకూతురు పిచ్చిమొక్కలా పెరిగి పెళ్లీడుకొచ్చి, 'నాకు మొగుడ్ని తెస్తావా? మూడు చెరువుల నీళ్లు తాగుతావా?' అంటూన్నది. అది ఘరో సమస్య.

సర్వీసులో ఇంక్రిమెంట్లు శూన్యం గానీ, ఏటా ఓ పిల్ల చొప్పున సంతానం దిగుమతి చేశావు. వాళ్లకి తిండి పెట్టు. బట్ట కట్టు. చదువులు చెప్పించు. ఫీజులు చెల్లించు. డబ్బు చాలకపోతే తలతాకట్టు పెట్టి, అప్పులు చేయి. వాటిని తీర్చలేక పోతే అఘోరించు. అన్నట్టువుంది భార్యామణి ప్రవర్తన. అది ఇంకో సమస్య.

నిరుద్యోగం.

తనకోసం అప్పులిచ్చిన వాళ్ల వేట. వాళ్లను తప్పించుకొని సందులూ గొందులూ పట్టుకు తిరగడం.

ఇంట్లో పొయ్యిమీద కుండ రోజూ వేళకు ఎక్కక పోవడం. దానితో పిల్లల గోల—ఆకలి ఆకలి అంటూ రెండో కొడుక్కి పోలియోవల్ల కాలూ చేయూ చచ్చుబడడం వాడిగోడుకు ఇంటి గోడలు దద్దరిల్లడం.

భార్యకు మళ్లీ నెలతప్పి మూడునెలలైంది.

ఇదే తన వర్తమాన జీవితం!— సమస్యల తోరణం. బాధల ఈటిముళ్లు. చీకటి గుయ్యారం!

తన సమస్యలకూ, బాధలకూ, చెదలు

పెట్టిన బ్రతుక్కూ—ఒక్కటే పరిష్కార మార్గం. డబ్బు! డబ్బు పుష్కలంగా వుంటే ఈ సమస్యల కారు మబ్బులన్నీ ఇట్టే చెదిరిపోతాయి. మరి డబ్బు ఎక్కడిది? ఎవరిస్తారు? ఎక్కణ్నుంచి వస్తుంది? తను సంపాదించలేడు. అవకాశాలు లేవు. ఈ జీవితం ఇంతే! రోజు రోజుకీ అధోగతి బాటలో జారిపోవడమే! పరిష్కారం లేదు. ఆలోచనలతో బుర్రను బద్దలు చేసికోవడం, గుండెకు మురికి పట్టించుకోవడం, క్షణ క్షణమూ కృంగి కృశించి పోవడం—వృథా, వృథా! బ్రతుకు వ్యర్థం. జీవించడం నిష్ప్రయోజనం. మరణమే మంచిది. 'జాతస్య మరణం ధ్రువమ్' అన్నారు పెద్దలు. బాధలతో బ్రతుకంతా ఏడ్చేకంటే, ఏడ్చే వాళ్ళకేసి చూస్తూ కుమిలిపోవడం కంటె, నుదుట మీద నిలిచిన దారిద్ర్యరేఖను తొలగించడానికి ప్రయత్నించడం కంటె—ఆత్మహత్య అన్ని సమస్యలకూ అంతిమ పరిష్కార మార్గం.

రామనాథం కుర్చీలోంచి బరువుగా లేచాడు. అంతకంటె బరువైన నిర్ణయం ఆయన మనస్సులో ఘనీభవించింది. ఉత్తరీయాన్ని వల్లెవాటుగా వేసుకున్నాడు. ఇల్లు బయలుదేరాడు.

'ఎక్కడకు పోతున్నారు?' అన్నది భార్య.

'ఏటిలోకి' అనుకున్నాడు రామనాథం.

'నాన్నా! నాకు చాకలెట్లు తెచ్చిపెట్టు' అంటూ కేకవేశాడు పోలియో వచ్చిన రెండో కొడుకు.

'నాన్నా! నాకో కళ్ళ పతంగీ తీసుకురా!' అన్నాడు మూడో కొడుకు.

'నాన్నా! నాకు ఓ బేడ మల్లెపూలు...' అన్నది పెళ్ళికోసం తపిస్తూన్న పెద్ద కూతురు.

'డాడీ! నాకు ఐస్‌క్రీమ్' అన్నది రెండోకూతురు.

'నాన్నా! నాకు మొక్కజొన్న కండెలు' అన్నది మూడో కూతురు.

'కోర్కెలకేం పందెపు గుర్రాలు. వాటి గిట్టలకింద దుమ్ముకూడా మనకు దక్కదు' అనుకున్నాడు రామనాథం.

వీధిన బడ్డాడు రామనాథం. గాలికి నడుస్తున్నాడు. ఆ క్షణంలో ఆయన దృష్టిలో ప్రపంచమంతా గాలిలో గడ్డిపోచతో సమానం. ఈ మేడల్లూ, కార్లూ, డబ్బు, గలవాళ్ళూ, వాళ్ళు అనుభవించే భోగభాగ్యాలూ—అన్నీ క్షణ భంగురాలు. నీటి బుడగలు బ్రతికేవాళ్ళు పాపాత్ములు బ్రతకాలని ఆరాటపడేవాళ్ళు పాప పంకిలంలో కూరుకుపోయే వాళ్ళు. చచ్చినవాళ్ళు పుణ్యాత్ములు. చావాలని అనుకొనే వాళ్ళు స్వర్గానికి ఉన్న దారిని ఎక్కబోతూన్న వాళ్ళు.

ఆత్మహత్య చేసుకోడానికి దృఢంగా నిర్ణయించుకున్న రామనాథం ఆ వీధి మలుపులో ఉన్న ఓ మెడికల్‌షాపు దగ్గరకు వెళ్ళాడు—నిద్రమాత్రలు కొనుక్కోడానికి ఆయన్ను ఓ బిచ్చగాడు అడ్డు తగలాడు. రేగి కంపలాంటి జుత్తు; పీక్కుపోయిన కళ్ళు; చిరిగిచీరి పీట్టలు కారుతూన్న చొక్కా, పైజమా—ఇట్టే పోల్చుకోవచ్చు ప్రజల దానధర్మాలమీద బ్రతుకు బండిని దొర్లిస్తున్న అభాగ్యుడని.

'బాబూ! ఒక్క అయిదు పైసలు ఇప్పించండి.'

రామనాథం అతనికేసి రెప్పలు నిల్పి చూశాడు. లాల్చి జేబులో చేయిపెట్టి వెతికాడు. చిల్లరలేదు. రూపాయి నోటు ఉంది. దానధర్మాలు చేయడం ద్వారానే మనిషి పుణ్యం సంపాదించుకో గలడు. గతంలో తనది ధర్మంచేసిన చేయికాదు. అయినా చావబోతున్నప్పుడు ధర్మం చేస్తేనైనా పుణ్యంవాచ్చి—వచ్చేజన్మలో భోగభాగ్యాలతో తులతూగే బ్రతుకు లభిస్తుందేమో!

'ఇస్తా, రా!' అన్నాడు రామనాథం మెడికల్ షాపులోకి దారితీస్తూ.

ఆ బిచ్చగాడు ఆయనవెంటే షాపులోకి నడిచాడు.

రామనాథం కౌంటర్ దగ్గర రూపాయ మార్చి చిల్లర తీసుకున్నాడు. అయిదు పైసలు ఆ బిచ్చగానికి ఇచ్చాడు. ఆ బిచ్చగాని మొహం సంతోషంతో అడుగు వెడల్పయింది.

'థాంక్యూ బాబుగారూ! ప్రొద్దున్నుంచి అడుక్కుని అడుక్కుని తొంభై అయిదు పైసలు పోగు వేశాను. అయిదు పైసలు తక్కువైనాయి—లాటరీ టిక్కెట్టు కొనడానికి. రేపే డ్రా. ఫస్టు ప్రైజు మూడు లక్షల రూపాయలు. ఈసారి తప్పకుండా ఫస్టుప్రైజు కొడతాను. ఆ డబ్బుతో మేడ కడతాను. పెద్ద కారు కొంటాను. మిగతా డబ్బు బ్యాంకులో

డాక్టర్ సలహా

చలి ప్రదేశాలలో చేతులు

ఇది బాగా చల్లగా ఉండే ప్రాంతాల వారిని ఉద్దేశించి రాయబడింది. ఇటువంటి చోట్లలో ఇంటిపనులు చేసుకునే కొందరు ఆడవారి చేతులు గరుకుగా అయి దురదలు పుట్టవచ్చు. దానికి మంచిమందులు ఎన్నో ఉన్నాయి. వాటిలో 'బోరిక్ ఏసిడ్' ద్రావకం ఒకటి. (సుమారు ఒక లీటర్ నీళ్లలో మూడు చెంచాల బోరిక్ ఏసిడ్ స్ఫటికాలు కరగబెట్టాలి) చేతులని రోజుకి మూడు సార్లు ఈ ద్రావకంలో, తడవకి 20 నిముషాల చొప్పున, నానబెట్టుకోవాలి.



ఇదికాక నూనెలు, క్రీములు ఎన్నో ఉన్నాయి. డాక్టర్లు చెప్తారు.

హెచ్. ఎల్. హెర్షెన్‌సోన్
(వాషీరయిటు)

No. 61 - 18 CLUES

(1) Everywhere there are people who in one way or another are **Afflicted** /**Isolated** and cannot join in normal life.

(2) Men react in strange and unpredictable ways when **Afraid** /**Angry**.

(3) We cannot change our **Character** / **Culture**, we can only enlarge it.

(4) What is education worth if it cannot train our mind in the art of living decently and honourably, with grace and **Charity** /**Dignity?**

(5) Man must outlaw **Cruelty** / **Poverty** as he is now seeking to outlaw war.

(6) Much of mental illness is a result of lack of harmony between **Feeling** / **Living** and thinking.

(7) To **Hate** /**Help** an enemy is to conspire with him for our own defeat

(8) In general, you do what you do because it is what you **Have** /**Want** to do.

(9) **Health** / **Youth** is a state of happy, bubbling vigour and energy.

(10) The man who is not willing to give to every other the same **Individual** / **Intellectual** rights he claims for himself is dishonest, selfish, and brutal

(11) In modern **Industry** / **Society** elasticity and adaptability to changing circumstances must be of paramount consideration.

(12) Humanity can be welded together only by love, by sympathy, by **Justice** / **Tolerance**, not by jealousy and hatred.

(13) No people, indeed, can long enjoy more **Liberty** /**Prosperity** than that to which their situation and advanced intelligence and morals fairly entitle them.

(14) History tells us that race **Memories** / **Prejudices** long endure.

(15) **Philosophy** /**Poverty** is like an iceberg. Although submerged cold and impersonal, it can crash into our lives.

(16) The dislike of **Taxation** / **Tradition** is just one example of our failure to acknowledge our debt to other members of the human family.

(17) As is one's philosophy, so is one's **View** /**Way** of life.

(18) It takes stubbornness but not courage to reject the entreaties of the **Weak** /**Wise**

గమనిక: పై క్లూలు ప్రసిద్ధ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనది ఒక్కొక్క క్లూ యందలి పదములు అక్షరవరుస క్రమములో వ్రాయబడినది. క్లూల యందు మొదటి పదములు అక్షర వరుస క్రమములో నున్నవి. ఈ కొటేషనులు యే పుస్తకమునుండి తీసుకొన్నది ఆఫిషియల్ సొల్యూషన్‌తో పాటు లిట్‌క్విజ్ వీక్లీలో ప్రచురించబడును.

లిట్‌క్విజ్ నెం. 61 — 18 క్లూలు

1. ఎక్కడలా ఏదో ఒకవిధంగా పీడితులై/ ఏకాంతులై యుండి నియమబద్ధ జీవనంలో నమ్మిళితులై వుండజాలని జనులు గలరు.

2. జనులు భయభీతులై/క్రోధితులైనప్పుడు వింతైన మరియు అచింత్యమైనవిధానంగా ప్రతిక్రియలు జరుపుదురు.

3. మనము మన చారిత్రము / సంస్కృతిని మార్చజాలము దానిని కేవలం విస్తరింపగలము.

4 శిక్షణ శిష్టతగాను, గౌరవనీయంగాను, మర్యాదతో మరియు ఉదారత/సన్మానతగా జీవనం గడిపే కళలో నేర్పుగా మన మనస్సును తయారు చేయ జాలకపోయినచో ఏమి ప్రయోజనకారి.

5. మానవుడు ఇప్పుడు యుద్ధ విరమణకు యత్నించుచున్నట్లే క్రూరతా/దరిద్రతా నిర్మూలనకు యత్నించితీరవలెను.

6. మనోవ్యాధికి అధికవంతువ కారణం చిత్తవృత్తి/జీవనం మరియు చింతనలమధ్య అనురూపతాలోటే.

7. విరోధిని అసహ్యించుట/సహకరించుట స్వయంగా మనపరాజయంకోసం అతనితోకుట్రచేయుటయే.

8. సామాన్యంగా, మీరు చేయదలచినదే చేయుదురు. ఎందుకనగా మీరుచేయవలసింది/కోరేదిఅదే.

9. ఆరోగ్యం/యౌవనం ఆనందజనక ప్రఫుల్ల బలం మరియు శక్తియొక్క రూపం.

10. తనదైనటువంటి వ్యక్తిగత/బౌద్ధిక హక్కును తదితరులెవ్వరికి సమకూర్చ నిచ్చగించని మానవుడు అవిశ్వసనీయుడు, స్వార్థుడు మరియు క్రూరుడు.

11. ఆధునిక పరిశ్రమ/సమాజంలో మారుచున్న పరిస్థితులనుబట్టి యథాస్థాపకం మరియు అనుకూలత సర్వోత్తమ లక్ష్యమై యుండవలెను.

12. మానవతయొక్క కలయిక కేవలం ప్రేమవల్ల, సహానుభూతివల్ల. న్యాయం / సహనశీలత వల్ల మాత్రమే సంభవనీయం, ఈర్ష్య మరియు ఘృణవల్లకాదు.

13. జనులు నిజంగా, వారు ఎంతమేరకు దాని స్థితికి, వికసిత బుద్ధికి, మరియు సదాచారతకు హక్కుదార్లు అయి వుందురో అంతకంటె ఎక్కువగా స్వతంత్రతను / సంపదను దీర్ఘకాలం అనుభవింపజాలరు.

14. జాతీయ స్మృతులు/దురాగ్రహం దీర్ఘకాలం స్థాయిగ నుండునని ఇతిహాసం మనకు తెలుపుచున్నది.

15. తత్వజ్ఞానం/దరిద్రత హిమపర్వతంవంటిది. అదృష్ట, భావహీనం మరియు అవ్యక్తిగతమైనప్పటికీ అవి మన జీవనమును గుండచేసి వేయగలవు.

16. పన్ను విధికి/పరంపరకు అసమ్మతి మానవ పరివారమందలి ఇతర సభ్యులపట్ల మన ఋణమును అంగీకరించుటలో మన విఫలతా దృష్టాంతము అయి వున్నది.

17. ఒకరి తత్వ జ్ఞానం ఎట్టిదో వారి జీవన దృష్టి / రీతి అట్టిదే.

18. దుర్బలుల / జ్ఞానుల మనవులను తిరస్కరించగలుగునది హఠంగాని ధైర్యం కాదు.

ఆశ

వేస్తాను. మంచి పిల్లను చూసి పెళ్లి చేసుకొంటాను. జీవితంలో ఎన్నో సుఖాల్ని పొందుతాను...' అంటూ రెండుచేతులెత్తి ఆ బిచ్చగాడు రామనాథానికి దణ్ణం పెట్టాడు.

రామనాథం నిశ్చేష్టుడై రాతిబొమ్మలా నిలబడిపోయాడు.

ప్రక్కనే పేవ్‌మెంట్‌మీద ఒకాయన లాటరీ టిక్కెట్లు పర్చుకొని, 'అదృష్టం మీ చేతుల్లోకి దూకబోతుంది. ఒక్క రూపాయికి మూడులక్షల రూపాయలు లాటరీకట్టి లక్షాధికారులు కండి!' అంటూ అరుస్తున్నాడు. అక్కడికెళ్లాడు ఆ బిచ్చగాడు. జేబులోవున్న తొంభైఅయిదు పైసలకు, ఆ అయిదు పైసలు కలిపి— ఓ లాటరీ టిక్కెట్టు కొన్నాడు ఆ బిచ్చగాడు.

రామనాథానికి తల గిర్రున తిరిగింది.

ఆ బిచ్చగాడికి జీవితంపై ఎంత ఆశ? — తన ఆర్థిక సమస్యలకూ, కష్టాలకూ, దుఃఖాలకూ—ఈ ఆశ ఎందుకు ఔషధం కాకూడదు! తనూ ఓ లాటరీ టికెట్టు కొంటే! తనకి రాకూడదా ఆమూడు లక్షల ప్రైజు? ఆ డబ్బు వస్తే—తన బ్రతుకెంత సుఖపడుతుంది? అప్పులన్నీ తీర్చి, తనూ మేడకట్టవచ్చు ఇంపాలాకారు కొనవచ్చు. బ్యాంకు నిల్వలు పెంచుకోవచ్చు. భార్యనూ, పిల్లల్నీ సుఖసంతోషాలతో నింపవచ్చు. లక్ష్మి కటాక్షంతో జీవితపు రంగులూ, హంగులూ మారతాయి. తనకి అదృష్టం పడుతుందేమో!— స్వర్గ నరకాలమధ్య స్వప్నమే జీవితం!


రామనాథం గబుక్కున లాటరీ టిక్కెట్లు అమ్మే దుకాణం దగ్గరకు వచ్చాడు హరివిల్లులాంటి ఆశనిండిన మనస్సుతో.

'ఎంతోయ్ లాటరీ టిక్కెట్టు?' అన్నాడు రామనాథం కొత్త ఉత్సాహంతో

'ఒక్క రూపాయి బాబుగారూ!'

ఒంటికి చెమటపట్టి, నీళ్లు కారిపోయిన రామనాథం అరిచేయి విప్పాడు.

అరిచేతిలోవున్న తొంభై అయిదు పైసల చిల్లరడబ్బులు ఏడ్పు మొహంతో చూశాయి.



అతి ముఖ్య విషయము : లిట్‌క్విజ్ కాంపెటిషను అన్నియు నిస్సందేహముగా సారస్వతమునకు మరియు నేర్పుకు సంబంధించినవి. లిట్‌క్విజ్ జవాబులు భాయమైనవి. మా కంపైలర్ వానిని నిర్ణయించెను. ఆయన వీనిని మార్చలేరు. క్లూలు తీర్మానించుటకు అడ్జుడికేషన్ కమిటీ కూడా లేదు. కోట్ చేయబడిన ప్రతి క్లూకును రచయిత ఉపయోగించిన పదమే సరియైన జవాబు. కాబట్టి లిట్‌క్విజ్ విజయము అదృష్టము మరియు హటాత్తువిూద ఆధారపడియుండదు. మీ నేర్పును, అనుభవమును, విజ్ఞానమును, విజ్ఞతను ఉపయోగించండి. మీరు విజయము పొందగలరు.

లిట్‌క్విజ్ నెం. 61 అధికార ఎంట్రీ ఫారము

బహుమతుల మొత్తం రు. 50,000. ఆఖరు ముగింపు తేదీ 11-2-70 బుధవారం

ADDRESS. LITQUIZ No. 61, ALANKAR, BALARAM STREET, BOMBAY-7. (W B)

గమనిక 1) ఒక్కొక్క కాలంలో మీరు వద్దనే పదమును కొట్టివేయండి. (2) ఒక కూపన్ మాత్రం పంపినచో ఇతర కూపనులను కొట్టివేయండి. (3) ఎంట్రీరుసుము M.O. ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండిపొందిన M.O. రసీదును ఎంట్రీ ఫారమునకు జతపరచవలెను. M. O. రసీదు లేని ఎంట్రీలు నిరాకరింపబడును. (4) I. P. O. క్రాస్‌చేయవద్దు. అది లిట్‌క్విజ్ నెం 61, బొంబాయి—7 వారికి చెల్లించునట్లు ఉండవలెను.

	1	Re. 1	2	Re. 1	3	Re. 1	4	Re. 1	FREE	
1	AFFLICTED	ISOLATED	AFFLICTED	ISOLATED	AFFLICTED	ISOLATED	AFFLICTED	ISOLATED	AFFLICTED	ISOLATED
2	AFRAID	ANGRY	AFRAID	ANGRY	AFRAID	ANGRY	AFRAID	ANGRY	AFRAID	ANGRY
3	CHARACTER	CULTURE	CHARACTER	CULTURE	CHARACTER	CULTURE	CHARACTER	CULTURE	CHARACTER	CULTURE
4	CHARITY	DIGNITY	CHARITY	DIGNITY	CHARITY	DIGNITY	CHARITY	DIGNITY	CHARITY	DIGNITY
5	CRUELTY	POVERTY	CRUELTY	POVERTY	CRUELTY	POVERTY	CRUELTY	POVERTY	·CRUELTY	POVERTY
6	FEELING	LIVING	FEELING	LIVING	FEELING	LIVING	FEELING	LIVING	FEELING	LIVING
7	HATE	HELP	HATE	HELP	HATE	HELP	HATE	HELP	HATE	HELP
8	HAVE	WANT	HAVE	WANT	HAVE	WANT	HAVE	WANT	HAVE	WANT
9	HEALTH	YOUTH	HEALTH	YOUTH	HEALTH	YOUTH	HEALTH	YOUTH	HEALTH	YOUTH
10	INDIVIDUAL	INTELLECTUAL	INDIVIDUAL	INTELLECTUAL	INDIVIDUAL	INTELLECTUAL	INDIVIDUAL	INTELLECTUAL	INDIVIDUAL	INTELLECTUAL
11	INDUSTRY	SOCIETY	INDUSTRY	SOCIETY	INDUSTRY	SOCIETY	INDUSTRY	SOCIETY	INDUSTRY	SOCIETY
12	JUSTICE	TOLERANCE	JUSTICE	TOLERANCE	JUSTICE	TOLERANCE	JUSTICE	TOLERANCE	JUSTICE	TOLERANCE
13	LIBERTY	PROSPERITY	LIBERTY	PROSPERITY	LIBERTY	PROSPERITY	LIBERTY	PROSPERITY	LIBERTY	PROSPERITY
14	MEMORIES	PREJUDICES	MEMORIES	PREJUDICES	MEMORIES	PREJUDICES	MEMORIES	PREJUDICES	MEMORIES	PREJUDICES
15	PHILOSOPHY	POVERTY	PHILOSOPHY	POVERTY	PHILOSOPHY	POVERTY	PHILOSOPHY	POVERTY	PHILOSOPHY	POVERTY
16	TAXATION	TRADITION	TAXATION	TRADITION	TAXATION	TRADITION	TAXATION	TRADITION	TAXATION	TRADITION
17	VIEW	WAY	VIEW	WAY	VIEW	WAY	VIEW	WAY	VIEW	WAY
18	WEAK	WISE	WEAK	WISE	WEAK	WISE	WEAK	WISE	WEAK	WISE

ఈ క్విజ్ ప్రవేశమునకుచెందిన నిబంధనలను, షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను. మరియు కాంపిటీషన్ ఎడిటరుగారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు అమోదిస్తున్నాను. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/— ఈ పూర్తి ఎంట్రీఫారము (5 కూపనులకు) ఫీజు రు 4/—M. O. రసీదు/I.P.O./ లిట్‌క్విజ్ క్యాష్ రశీదు/ప్రైజు కార్డు జతపరుస్తున్నాను. వాటి నెం........

61 (ASVP)

CAPITAL LETTERS

NAME..

....

ADDRESS ....

....

....

POST............................DIST...................

ఈ పూర్తి ఫారమును కత్తిరించిపంపవలెను

ఏజెంట్లు : ఈ క్రింద తెలిపిన ఏజంట్లను కలుసుకొని రొఖ రశీదులు, ఎంట్రీ ఫారములు లిట్‌క్విజ్ వీక్లీ పొందవచ్చును. **అనంతపూరు** — జి. చెన్నకేశవులు, 5/383, పటేల్‌రోడ్. [2] ఎ. వి. రమణయ్య, 10/292, రాజాజీవీధి, పాత టవున్. [3] వి. ఎస్. లక్ష్మయ్య, బి.ఎ. (శ్రీకృష్ణా జనరల్ స్టోర్సు), డి. నెం. 6/189, గుల్జార్‌పేట. [4] (శ్రీ జె. జానకిరాం, (శ్రీ భాస్కర్) బేకరీ, కుల్కార్జీరావు బిల్డింగ్, రైల్వే ఫీడర్‌రోడ్. [5] సి. వెంకటరాముడు, న్యూస్‌ఏజెంట్, బస్‌స్టాండ్, గుత్తి. [6] యు. వెంకప్ప, పెన్షనర్, ధర్మవరం, **కడప** (క్రెసెంట్ న్యూస్ ఏజెన్సీ), మద్రాసు రోడ్. **హైదరాబాదు :** [1] ఎస్‌కే. ఎంటర్‌ప్రైజెస్, 40, జి. వి. ఎస్ పైల్ కుమార్, 4-1-213, హానిమూన్ లెక్కి, [2] ఎస్. కే ఎంటర్‌ప్రైజెస్, C/o జి. మల్లికార్జున్, 1-8-104, చిక్కడపల్లి ఎస్. వి. అవారి, శ్రీనివాస ట్రస్టు, ట్యాంక్ రోడ్, వెల్లూరు. ఎ. ఉపేందర్, హౌస్. నెం. 7/981. 1000 స్తంభముల దేవాలయం వద్ద, హానమకొండ, వరంగల్లు-1.

ఆఖరు ముగింపు తేది: 11—2—70
ఫలితాలు ఆంధ్రపత్రికలో 15-2-70

* ఫలితాలు వెంటనే పొందుటకు 10 పై॥ స్టాంపు, స్వంత అడ్రసుగల కార్డును వెంటనే పంపవలెను.

మాట్లాడలేదు. కనురెప్పలని తెరవలేదు.

చెప్పాల్సినదాన్ని చెప్పిన తర్వాత, ఆమె అంగీకారాన్నీ జవాబునీ ఎదురుచూస్తూ అంతరంగంలో ఒక ఆవేదనతో చూపులలో ఒక ఆశ్చర్యంతో కూర్చుంది కమల.

మధురం పరిస్థితి చూస్తుంటే కమలకి ఓ విధమైన భయం, విచారం కలిగింది. తను అనుకున్నట్లు, ఎదురు చూసినట్లు ఆవిడ కోపగించి, ద్వేషించి తిట్టి శాపనార్థాలు పెట్టనందువల్ల—ఈ పుణ్యాత్మురాలి హృదయాన్ని నలిపేసి, తప్పు చేసేమే అన్న ఆవేదనతో కమలకి పొంగి పొర్లి దుఃఖం వచ్చింది.

చాలాసేపు మౌనంగా ఏడ్చిన తర్వాత ఆవిడ దగ్గరసా వచ్చి 'అక్కయ్యా... అక్కయ్యా' అని ఏడుస్తూ కుదిపింది కమల.

ఏమీ జరగనట్లు తెరిపి యిచ్చిన ముఖంతో తీక్షణమైన చూపులతో కూర్చుంది మధురం. ఆమె కళ్లు రెండూ తామర రేకుల్లాగ ఎర్రబడ్డాయి.

'నువ్వెందుకమ్మా ఏడుస్తావు? ధైర్యంగా ఉండు' అని చెప్పేసి లేచి గదిలోకి వెళ్లింది. ఆమెకెందుకో ఏకాంతంగా ఉండాలనిపించింది. గదిలో ఉన్న మంచాన్ని, స్టాండు మీదున్న ఆయన బట్టలనీ ఆమె చూపులు పరిశీలించాయి.

మధురం గదిలో చేతులు కట్టుకుని అటూ ఇటూ పచార్లు చేయడం హాలులోంచి కమల చూసింది.

ఆమె గదిలోని నిలువుటద్దం ముందర నిలబడింది. ఆమె ప్రియభర్త అలంకరించుకుంటాడే అదే స్థలంలో నిల్చుని తనని చూసుకుంది. హడావుడిగా దువ్వుకున్నందువలన ముందు ప్రక్కనున్న నెరసిన జుత్తు పరిగా దాగక బయటకి కన్పిస్తోంది. ముఖంలో ముడతలు ఏర్పడ్డాయి. శరీరం లావెక్కి వయస్సుకి మించిన రూపు వచ్చేసింది...

'ఆయన ఎలాగున్నారు? ఆరోజు చూచినట్లుగానే...' అనుకుని హాల్లో కూర్చున్న కమలని ఓరకంటితో చూసింది.

'కమలే ఆయనకి తగ్గది! నేను ముసలిదాన్నయి పోయాను ... అదెలాగ? ఆయనకంటె చిన్నదాన్నిగదా. నే నెలాగా

హీరోకి ఒక హీరోయిన్

(38 వ పేజీ తరువాయి)

ఆయనకంటె ముసలిదాన్నయి పోయాను? ఆ! నేను ముసల్దాన్నవడం వయస్సు వలన కాదు, నా తెలివి తక్కువవల్ల... తెలివితేటలు లేక, బుద్ధిలేక—' అంటూ పళ్లు పటపట మని కొరుక్కుంది.

—జీవితంలో పూర్తిగా ఆయనగూర్చి ఆలోచిస్తూ తనని తానే మర్చిపోయింది. ఆయన అలంకరించుకుంటూ యవ్వనంతో ఉండటం చూస్తూ నిల్చున్నపుడే, తను ముదుసలిగా అవడం ఆమె గ్రహించలేదు.

ఆమె అవన్నీ ఇప్పుడు తల్చుకుంది, ఆమెని. తన భర్తని వేరే ఒకర్తి లాక్కుందన్న విషయం, బాధ పెట్టలేదు. కానీ తనెంత మోసపోయిందో, ఒక అబద్ధాన్ని నమ్మి, జీవితంలోని మధురక్షణాలన్నీ అనవసరంగా పోగొట్టుకున్నామే, తన శ్రమంతా బూడిదలో పోసిన పన్నీరయిందే అన్న చేదునిజం ఆమెని పిచ్చిపట్టినదానిలాగా చేసింది.

మధురం ఆగి ఆగి నిట్టూర్చింది. నోటితో మాట్లాడ్డానికి మాటలు లేవు. కానీ మాట్లాడింది.

'కుటుంబ భారాన్నంతా నేను ఒకర్తినే మోస్తే నాతల ఎందుకు నెరవదు అన్నింటినీ నేనే చూసుకుంటూంటే ఆయన అలా ఏ చీకూ చింతా లేకుండా ఉంటే ఏనాటికీ ఆయన హీరోగానే ఉండరేమిటి?... నాకు అసలు నాచింతే లేదు. అంతా ఆయన జ్ఞాపకాలే. ఆయన అలాగున్నారట? ఆయనకి నేను జ్ఞాపకం వస్తానా? ఆ? ఎంత అన్యాయం? ఎంత మోసం, దగా?... జీవితాన్ని తల్చుకుంటే గుండె పగిలిపోతోంది! అమ్మా!—ఛీ ఇకమీదట ఆయన ముఖాన్ని చూడాల్సిన పాపం నాకొద్దు. ఆ దుస్స్వప్నం తీరిపోయింది' అని బయటకే తనబాధని వెళ్లగ్రక్కుకుంది.

ఆమె నేరుగా హాలులోకి వచ్చి కమల ఎదురుగా కూర్చుని ఆమెని జాలిగా చూసి చెప్పసాగింది.

'కమలా! నీ తలవ్రాతకి నేనేం చెయ్యగలను!...నువ్వు నా జీవితంలో ఒకభాగం అడుగుతున్నావు! నేను ఇన్నాళ్లు జీవించావా ఏమిటి? నేను నీకు చేతులెత్తి నమస్కరిస్తున్నాను. దయచేసి దాన్ని పూర్తిగా తీసుకో! పదిహేను సంవత్సరాలు నేను ఆయనతో జీవించాను—ఈ పెద్దలెక్కకి జవాబు సున్న అని ఇప్పుడే తెల్సింది—అబ్బ! నేనెంత పొరపాటు పడ్డాను! పోనీలే, నువ్వు త్వరగా వెళ్లి ఆయనకి ఇంకమీదట ఈ యింట్లో చోటులేదని చెప్పెయ్యమ్మా! ఆ ముఖాన్ని నే గనుక చూస్తే ఏడిచి చచ్చిపోతాను ద్రోహాన్ని అనుభవించడం కూడా కష్టం కాదమ్మా!...ద్రోహి నవ్వు భరించడం చాలా కష్టం! నేనూ నా పిల్లలూ ఎవరిమీదా ఆధారపడి లేమని నువ్వు తెలుసుకో!—అవును పదిహేను సంవత్సరాలుగా ఆయనపైవున్న నమ్మకంతో జీవించి ఉండొచ్చు—కానీ ఆయన్నే నమ్మి ఎవరూ జీవించలేరు ... అలా ఎవరూ జీవించనేరరు. ఆయన తత్వమే అంత! త్వరగా వెళ్లి ఆయన్నిక్కడకి రావద్దని చెప్పెయ్యి. ఊ...వెళ్లు! ఇంక నీ తలరాతకి నేనేం చెయ్యగలను — ఈ హీరోయిను కథ ముగిసింది. ఆయనకి ఇంకో హీరోయిను వద్దంటి?' అంటూ లేచింది మధురం.

మధురం కంఠంలోని దృఢనిశ్చయం, ఆమె మాటల్లోని నిదానం—ఆమె చెప్పేది ఆవేశపు నిర్ణయం కాదని కమలకి అర్థమయి, కమల తలొంచుకుని చేతి గోళ్లని కొరుకుతూ కూర్చుంది. లేచి నిల్చున్న మధురం కళ్లు జాలితో చెమర్చాయి. కమలని చూసింది.

కొద్ది క్షణాల క్రితం 'నా తోడబుట్టిన సోదరీ ఈ అనాథకి జీవించడానికి దారి చూపండి అక్కయ్యా' అని కమల అడిగింది జ్ఞాపకం చేసుకుంది మధురం.

'కమలా... నన్ను సోదరిగా నువ్వు భావించుకున్నావు. నీకు జీవించడానికి దారి చూపమన్నావు...నేనెలాగమ్మా—అది చేయగలను? నాతల్లి అప్పుడు ఉండేది. ఈయన్నే నేను పెళ్లాడతానని పట్టుబట్టినపుడు, మా అమ్మ ఎంతో బుద్ధి చెప్పింది— నా తలకెక్కలేదు...అమ్మా!' అంటూ చచ్చిపోయిన తల్లిని తల్చుకుని ఏడ్చింది మధురం.

'ఇలాగంతా జరుగగలదని తెలిస్తే

ఏమిటో, తన స్వంత యిల్లు మిగిలినది వారికి యివ్వక నాకు యిచ్చింది. నాకూ నా పిల్లలకీ తిండిపెట్టేది ఈ యిల్లే నమ్మా! ఈ యిల్లూ ఆ రెండు ఆస్తులే నమ్మా కమలా. ఆ ఆస్తులపై ఉంచాల్సిన మమతని, ఈ ఇంటిపై వుంచాల్సిన భక్తిని, ఇన్ని సంవత్సరాలుగా వృధా చేసాను' అని తనలో అనుకుంటున్నట్లు చెప్పిన మధురం హఠాత్తుగా కఠినమైన స్వరంతో కోపావేశంతో అరచింది 'ఇది నా యిల్లు! ఈ యింటిగడప నెవరు త్రొక్కకూడదు.'

ఆ కేకల్ని, ఆమె వాలకాన్ని, చూసి కమల నిశ్చేష్టురాలయింది. తానక్కడే వుంటే కమల ముందర ఇంకా తమ అంతరంగ దాంపత్య విషయాలు కోపంతో చెప్పేస్తానేమోనన్న భయంతో మధురం గదిలోకెళ్ళి తలుపు మూసేసుకుంది.

కమల ఆ మూసిన తలుపులనే కడేకంగా చూసింది. ముఖం కప్పుకుని వెక్కి వెక్కి ఏడ్చింది.

తానెందుకలా ఏడుస్తోంది? తన తలవ్రాతలో 'ఈ హీరోయిను కథ ముగిసింది ఆ దుస్వప్నం తీరిపోయింది' అని అతి వైరాగ్యంతో సీతారాంని నిరాకరించి మధురాన్ని తల్చుకుంది.

'ఆహా! ఆవిడే కదా స్త్రీ!' అని కమల హృదయం పొంగింది.

తనలా ఏడుస్తున్నదో, 'ఎక్కడికి వెళ్ళి ఒక బెపు వైటరు ముందు కూర్చున్నా నెలకి నూటయాభై' అన్న అధారంలేని ఆవిడ దృఢనిశ్చయం చూసాకే తను ఒక అనాథ గదు, ఎవరి దగ్గరికీ వెళ్ళి యాచించే స్థితిలో లేదన్న విషయం గ్రహించి తనమీద తనకే నమ్మకం కలిగింది కమలకి.

'ఏమి చేతం ఇంకా పాడవాలా?' అన్న ప్రశ్నకి జవాబు సీతారాం యావు ఆమెం తోచింది. ఆ నిర్లక్ష్యపుమాపులూ కన్నులూ ఏం చెప్తున్నాయో ఇప్పుడు అర్థమయింది.

ఇంత మంచి భార్యని, ఆమె ప్రేమని, ఆమె ప్రేమని, ఆమె పవిత్ర హృదయాన్ని అంత తేలికగా తిరస్కరించి అవమానించి ఏడిపిస్తున్నది ఒక మూగో మనిషిగా చూసినపుడు ఆమెకి అతడిపై అసహ్యం కల్గింది.

ఆ అసహ్యం విషంలాగా ఎక్కిపోయింది. సీతారాంపై ఇష్టం కల్గడానికి కారణం లేదు. అది ఒక బలహీనత ... అతన్ని ద్వేషించడానికి కారణాలు ఆలోచిస్తే వెయ్యవుంటాయి — ఈ కొన్నినెలల పరిచయంతో — ఆమెకే ఏర్పడిందా — ఊం — మధురం బాగా చెప్పారు. ఒక్క మాటని—'ఎంత మోసమైన దగా! జీవించిన జీవితాన్ని తల్చుకుంటే కడుపులో దేవుతోందమ్మా' అని ఆ మాటల అర్థాన్ని దీర్ఘంగా ఆలోచిస్తే తనకి కళ్ళు తెరిపించినట్లుంది కమలకి.

కమల తలెత్తింది. ఆమె కళ్ళలో ఒక నిర్లక్ష్యం వెలిగిపోతోంది.

ఊం, ఇద్దరు పిల్లలకి తల్లియయిన ఆవిడకి లేని బెంగ, పుట్టబోయే పిల్లకి, నాకూ వచ్చిందా? అలా రాబోయేదాన్ని ఇంకా ఆపుతాడు, అని అనుకున్న 'రెండో హీరోయిను కథా ముగిసింది' అని గొణుక్కుంటూ తన హాండుబ్యాగులోంచి కలం తీసి దృఢనిశ్చయంతో, క్రింది పెదవిని నొక్కిపెట్టి, ఉత్తరం ప్రారంభించింది కమల.

*　　*　　*

రాత్రి ఏడుగంటలదాకా ఆ పార్కులో కమలకోసరం కాచుకున్నాడు సీతారాం. అరుగంటలకే శుభవార్తతో కలుసుకుంటా నన్న కమల ఇంకా కనపడకపోయినా **అతను కొంచెం కూడా భయపడలేదు.** జీవితంలో తనకి విజయం తప్ప మరేదీ రాదన్న నమ్మకంవలన, ఈ విషయంలోనూ సంపూర్ణ విశ్వాసంతో అతడున్నాడు.


సంపాదించడానికో భార్య, సపర్యలు చెయ్యడానికో భార్య అన్న స్వార్థం నెరవేరబోతుందన్న సంతోషంతో అలవాటు ప్రకారం ఈలవేసుకుంటూ రాత్రి ఎనిమిది గంటలకి ఇంటికి చేరాడు. ఇవాళ ఇద్దరూ నవ్వుముఖాలతో ఆహ్వానిస్తారన్న కౌతుకం!

అతను ఇంటిముందర హాల్లోకి వచ్చినపుడు ఎదురు చూసినట్లుగా అక్కడ కమల కన్పడలేదు! అతని ఇద్దరు ఆడపిల్లలు మాత్రమే ఉన్నారు. పెద్దది ఉమ, సోఫాలో కూర్చుని పాఠాలు చదువుకుంటుంది. చిన్నది లత — పుట్టినప్పుడున్నటువంటి శరీరంతో బట్టలు లేకుండా సోఫా పెక్కినచ్చి ఉమ జడని పట్టుకు లాగి అల్లరి చేస్తోంది.

ఆ సోఫాలో ఓ పక్కగా బిస్కెట్ల పాకెట్టు చిరిగిపడుంది. బిస్కెట్లు చిందరవందరగా పడి ఉన్నాయి.

సీతారాం ఇంట్లోకి రాగానే వంటింటి తలుపు భడేలుమని మూసుకున్న చప్పుడు అతని హృదయంపై సమ్మెటపోటులాగ అన్పించింది.

సీతారాం వంటింటికేసి నడిచాడు. మూసిన తలుపుమీద మెల్లగా తట్టి



'మధురా...మధురా' అని పిల్చాడు.

లోపల తలుపుకి వీపు ఆన్చి ఆమె నిల్చుందని తలుపు సందులోంచి కనపడింది.

లోపల్నించి ఆమె కంఠం స్పష్టంగా వినపడింది.

'మానం ఉండే మగవారయితే— ఈ యింటినుంచి వెళ్ళిపొండి. ఇక్కడ మీకు చోటు లేదు. ఇది నా యిల్లు!'

'మధురా...తలుపు తెరు! చెప్తాను'— అని ఏడుస్తున్నట్లనిపించే స్వరంతో బ్రతిమాలాడు ఆమె భర్త.

'వీల్లేదు...మీ ముఖం చూస్తే...... అయ్యో! వద్దు. భర్త ముఖంపై ఉమ్మేసిందన్న పేరు నాకొద్దు!'

—సీతారాంకి కొరడాతో కొట్టినట్లనిపించింది. ముఖమంతా చెమట పోసింది. జీవితంలో మొట్టమొదటిసారిగా ఒక ఘోర అన్యాయాన్ని అతను అనుభవించాడు.

అతనికి కోపం వచ్చింది.

'ఏవిటే వాగుతున్నావు?...వెళ్ళకపోతే ఏం చేస్తావేం?' అని ఆ తలుపుని గట్టిగా బాదాడు

గాజుపాత్ర విరిగినట్లు, లోపల్నుంచి ఆమె ఒక హిస్టీరియా నవ్వు నవ్వింది. తర్వాత పెళ్ళున నవ్వుతూ చెప్పింది.

'మంచిది. ఇక్కడే ఉండండి. ఆ పిల్లలిద్దరికీ తండ్రయినా ఉండాలి లేదా తల్లైనా ఉండాలి...మీరే ఉండండి...' అని చెప్తూండంగానే బట్టలారేసుకునే త్రాడుని

హీరోకి ఒక హీరోయిన్

ఫటాలుమని లాగి త్రెంపిన చప్పుడు సీతారాంకి వినిపించింది.

అతనికి చేతులూ కాళ్ళూ వణికాయి. ఎక్సరే బొమ్మలాగా తలుపు వెనకాల జరిగేది అతనికి కళ్ళకి కట్టినట్లుంది. తనున్న ఒక్కక్షణం ఆమె కంఠాన్ని నొక్కుతుందని తెల్సుకోగానే 'ఓ' అని గట్టిగా అరిచాడు.

'మధురం నే వెళ్ళిపోతున్నాను. నేనే వెళ్ళిపోతున్నాను. ఇదుగో నే వెళ్ళిపోతున్నాను' అని తలుపుమీద రెండుచేతులతో దబదబా బాదుతూ అరిచాడు.

'వెళ్ళండి!' అని చెప్పి, చేతిలోనున్న త్రాటితో మూసినతలుపులమీద వెళ్ళమని కొట్టడం విన్న సీతారాంకి మధురంలోని అసహ్యం ద్వేషం అర్థమయింది. తను చచ్చిపోతాననగానే ఆయనలా అనడం తన మీద నున్న ప్రేమవల్లగాదు ఈ ఇద్దరు పిల్లల బాధ్యత తన నెత్తిన పడుతుందే అన్న భయం వలననే అని తెల్సుకున్న మధురం 'ఛీ' అని అసహ్యంతో ఛీత్కరించింది — ఇప్పుడే మొట్ట మొదటిసారిగా— ఆమె స్వభావ సిద్ధంగా 'ఒక జవాబు' వెదుక్కోక సీతారాం బలహీనతని అర్థం చేసుకుంది.

సీతారాం తనగదిలోకి వెళ్ళి తనబట్టలన్నీ తీసుకుని రెండు సూటుకేసుల్లో కుక్కి హాల్లోకి వచ్చాడు.

అప్పుడు ఉత్తరాల పెట్టెలో ఒక ఉత్తరం పైకి కన్పించడం గమనించి రెండు సూటుకేసుల్ని క్రిందపెట్టి ఆగి ఉత్తరం విప్పాడు.

పిల్లలిద్దరూ తమచుట్టూ ఏం జరుగుతోందో తెలవక కమల తెచ్చిన బిస్కెట్లని చాకలెట్లని తింటున్నారు. ఒక పెద్ద కాడ్‌బరీస్ చాకలెట్టుని కొరికి ఏవిటో సీరియస్‌గా పలకమీద రాస్తోంది పెద్దది.

చిన్నది మెల్లగావచ్చి పెద్దది కొరికి ఉంచిన చాకలెట్టు చాటుగా తీసుకుని ఒకముక్క కొరికింది.

'ఏమే నాదాన్ని తీసుకుంటున్నావు? నాన్నా ఇక్కడ చూడు' అని దగ్గరున్న తండ్రిని పిల్చింది ఉమ.

పెద్దది అరవగానే చిన్నది లత తాను కొరికిన చాకలెట్టుని తిరిగి దానిదగ్గరే పెట్టేసి దూరంగా నిల్చుంది. ఉమ దాన్ని తీసి త్రిప్పి త్రిప్పి చూసి 'ఛీ! ఎంగిలి నాకొద్దు!' అని చిన్నదానికే యిచ్చేసింది.

లత దాన్ని పుచ్చుకుని తెల్లముఖం వేసింది. అది మళ్లీ తనకే ఇవ్వగానే, 'ఎంగిలి తినకూడదని, క్షణంక్రితం దాని ఎంగిలి తను తిన్నదనీ' తెలియగానే, లత కూడా తన చేతిలోనున్న సగం చాకలెట్టుని తిప్పితిప్పి అసూయతో చూసింది.

'ఛీ! ఎంగిలి!' అని తన చేతిలోనున్న దాన్ని దూరంగా విసిరేసి, నోట్లో ఉన్నదాన్ని ఉమ్మేసి మూతి తుడుచుకుంది. ఆ ఎంగిలి చాకలెట్టు సీతారాం కాళ్ళదగ్గర పడింది అతనూ దాన్ని చూసాడు. చేతిలోనున్న ఉత్తరాన్ని నలిపి విసిరేసి తన సూటుకేసుల్ని రెండుచేతుల్తో మోసుకుని మెట్లు గబగబా దిగాడు.

'ఇలా రావే ఉమా! నాన్న 'హా' వెళ్తున్నారు' అని అరుస్తూ అలాగే బట్టలు లేకుండానే వీధి గుమ్మందగ్గరకి వచ్చింది లత— దాని వెనకాలే ఉమ కూడా వచ్చి నిల్చుంది.

రోడ్డులో దిగిన సీతారాం వెనక్కి చూడగానే పిల్లలు అలవాటు ప్రకారం 'నాన్నా టాటా' అంటూ చేతులు ఆడించారు.

సీతారాం కళ్ళలో—ఎల్లప్పుడూ ఒక నిర్లక్ష్యమే ద్యోతకమవుతూ, ఆ నిర్లక్ష్యాన్నే ఆభరణంగా ధరించి, అదే ఒక అందంగా నిల్చి వెలువరిచేత ఒక హీరో చేసిన అదే కళ్ళలో— వెరుపులాగ ఏదో విరిసింది! ●

1960—61లో కేవలం రు. 201 ఇన్‌కమ్‌టాక్స్ చెల్లించిన శ్రీమతి అరుణా అసఫ్ ఆలీ నేడు ఇండియాలో కెల్లా ధనవంతురాళ్ళలో ఒకరు. 'పేట్రియాట్', 'లింక్' పత్రికలలో మొత్తం ఆమె పెట్టుబడి రు. 18 లక్షల పయిగా ఉంది. ఈ నిధిని ఆమెఎలా చేర్చగలిగారు? కేంద్ర ఆర్థికశాఖ (స్టేట్) మంత్రి శ్రీ ఆర్.కే. ఖాడిల్కర్ పార్లమెంటులో డిసెంబరు 24, 1969 నాడు చేసిన ప్రకటన ప్రకారం శ్రీమతి అసఫ్‌ఆలీకి "విదేశాలలో ఉంటున్న ఒక భారతీయుడు" ఒక స్విట్జర్లాండు ఆర్థిక సంస్థ ద్వారా రు 7,95,544 "బహుమతి"గా ఇచ్చాడుట. అప్పటి డిఫెన్స్ రెమిటెన్స్ స్కీము ప్రకారం దాతపేరు తెలియబరచటానికి ఆమెకి హక్కు ఉండింది, ఆమె తెలియబరచలేదు. మొత్తంలో 60 శాతం విలువకి దిగుమతి లైసెన్సులు పొందే హక్కు ఆమెకి ఉండటంచేత ఆమె 4,81,000 కి లైసెన్సులు తెచ్చుకున్నారు. ఇవి బజారులో 175 శాతం హెచ్చుకి అమ్మటం జరగటంతో శ్రీమతి అసఫ్ఆలీ ఆస్తి పెరిగింది. ఇది 18 లక్షలు అయింది— సోషలిస్టు వ్రతం స్వీకరించిన వ్యక్తికి ఇది పెద్ద మొత్తమే. "ఇందులో రహస్యం ఏమీలేదు" అన్నారు శ్రీ ఖాడిల్కర్. రహస్యం లేకపోవచ్చు, కాని, రు 8 లక్షల బహుమతి ఇచ్చిన వారెవరు? దానిని వెలిబుచ్చరాదనే షరతు మీద దాతపేరు శ్రీ మొరార్జీ దేశాయికి చెప్పబడినదని కమ్యూనిస్టుపార్టీ సభ్యులు శ్రీ భూపేష్ గుప్త అన్నారు. రాజకీయాలలో తమకి ప్రతిపక్షంగా ఉండేవారికి ఇచ్చిన మాటని కూడా నిలుపుకొనటంలో శ్రీ దేశాయి మంచిపని చేశారు. కాని ప్రజల సంగతి ఏమిటి? స్వతంత్ర యుద్ధంలో వీరవనితగా శ్రీమతి అసఫ్ ఆలీ మంచిపేరు గడించుకున్నారు. ఆమె "మిత్రుడు" ధైర్యంచేసి దాతపేరుచెప్పి ఈ పెద్దావిడ కీర్తికి రహస్యం ఏదీ మచ్చ తీసుకురాకుండా చూడాలి.

(10—1—1970 కామర్స్).

ప్రశ్నోత్తరం

....కె. రామలక్ష్మి ....

జి. వై, సుల్తానాబాద్

ఏ పత్రిక గాని రచనలు కాగితానికి ఒకే వైపు వ్రాసి పంపాలి అంటారు. ఒకే వైపు వ్రాయడం వల్ల పోస్టేజి దండుగ కదా!

మీ కథను సీసం అక్షరాలతో పొదిగేది కంపోజిటరు. అతగాని సౌకర్యార్థం ఒకవైపునరాయాలి ఇంకు మరకలు పడి ఒక్కొక్కప్పుడు ముందు వైపు కంపోజు చేసేక వెనుకపక్క ఏంరాసినదీ కనబడకపోవచ్చు. లేకుంటే కంపోజిటరు కాగితం వెనక్కి తిప్పటం మరిచిపోవచ్చు. అటువంటి ఇబ్బందులు రాకుండా కాగితానికి ఒకవైపున తగినన్ని పంక్తులు రాస్తే సుఖం. అందుకని రచయితలకి అలాగే పత్రికలవారు ప్రచురిస్తూ ఉంటారు. మీకర్చు పెంచాలని కాదు.

జె. బి. జి. బెంగుళూరు

పెళ్ళిచూపులకు వెళ్ళాము. అంతా బాగానే వుంది. కాని అమ్మాయి మనసు ఎలా తెలుసుకోవలయును? ఆ అమ్మాయి గట్టిదా ఎలా తెలుసుకొనుట?

ద్విసందేహాలే బ్రదర్, కాని అబ్బాయి పెళ్ళాన్ని కొత్తేరకమేమో అమ్మాయి మటుకు ఎలా తెలుసుకోనూ?. ...కొన్ని విషయాలు కలిసి బ్రతకడం ప్రారంభిస్తేగాని తెలియవు.

ఎమ్. ఆర్, గుంటూరు

స్వార్థం అంటే ఏమిటి?

తమ కారోగ్యం, ఐశ్వర్యం కోరుకుంటూ తమను తప్పించి తాటికాయంత పిడుగుపడ్డా ఫర్వాలేదనుకునే వారి తత్వం— స్వార్థం!

ఎన్. ఎస్, జారువా

నాకు చాలా మంచి కలలు వస్తాయి. నిజంగా అప్పుడు స్వర్గంలోనే ఉంటాను మెళుకువ రాకుండా ఉంటే బాగుండును అనిపిస్తుంది. ఆ తీయని కలలు మరిచి పోకుండా ఉంటే ఎంత బాగుండును!

అప్పటికేనా తెలిసి రావటంలేదే. కలలే తీయగా ఉంటాయని, జీవితం ఎప్పుడూ తీపీ చేదూ కలిసి ఉంటుందని. అవునా?

ఎ. పి. ఆర్, నెల్లూరు

కం. శ్రీరాముడు 'స్త్రీ' మని
ఉరుడ చెప్పెంట!
వినుబ్బుర మయ్యేన్
అబ్బురమేలా— పుట్టుకమంచాన!

కె. ఆర్. బి, చిత్తూరు

ఓసి చిలిపిదేవి దద్దమ్మ! నీరచనలు చూసి మురిసిపోతిని. కావున నీవేమి వరము కోరెదవో కోరుకొనుమ్మ అని సరస్వతీదేవి ప్రత్యక్షమై అడిగితే మీరేమి కోరుకొంటారు.

ఈ అనూయస్మి వరుల బారినుండ రక్షించు అని కోరుకుంటే బాగుండదా రషీదా!

జి. ఆర్, వీరంకెలాకు

నీతికి నియమానికి కట్టుబాట్లకు కల అర్థం ఏమిటి?

సంఘంలో ప్రజల ప్రవర్తన బొత్తిగా కుక్కలు చింపిన విస్తరిగా తయారవకుండా ఉండడానికి యీ నీతి నియమాలూ కట్టుబాట్లు అనేవి నెలకొన్నాయి. వీటికి అతీతంగా ప్రవర్తించే మనుషులను యితరత్రా గౌరవించినా మన స్ఫూర్తిగా ఏవ్యక్తీ గౌరవించలేకపోవటం నిజం.

ఎస్. పి, జగిత్యాల

పురుషునికంటే స్త్రీ ఏ విషయంలో తక్కువ ఘటికు రాలంటారు?

భరించడంలో.

వి. వి. ఆర్, విజయనగరం

వేడినీళ్ళకి చన్నీళ్ళు అన్నట్టు ఉద్యోగం చేస్తున్న అమ్మాయిని కట్నం లేకుండా చేసుకోవడం, వాళ్ళ పుట్టింటికి పెట్టడానికి కొత్తలో ఏడాది మానేసినా ఇవ్వడానికి ...

మీరనేదేమిటి? వో ఏడాది గడిచాక కూడా 'మీ పుట్టింటి వారికో పాతిక యియ్యి' అనలేదనా? మీ పిచ్చిగాని అలాంటి మనుషులు చాలా అరుదు?. అందుకే ఆడది సంపాదించడాన్ని ఆర్థిక స్వాతంత్ర్యం' అని పిలవడం తప్పంటాను నేను. కొందరిళ్లలో అమ్మాయికి సంపాదించే హక్కే యిస్తారు. కర్చుచేసే కానీ దగ్గిరనుంచి లెక్క వేస్తారు. అలాంటప్పుడు పెట్టుపోతలకీ సరదాలకీ తావెక్కడ? పెళ్ళికి ముందు పోనీ అని వో ఒప్పందం చేసుకుని 'మీ వాళ్ళకింత యియ్యి' అన్నా, కాలం పోను పోను యీ ఒప్పందాలు నీటిమీద రాతలే అయిపోతాయి. మనుష్యుల తత్వాలు మారి తన తరఫువారు తనకింతో, ఆమె తరఫువారు ఆమె కింత అను స్వాతంత్ర్య దృష్టి యత పెంపొందించుకుంటేగాని యిలాంటి అవస్థలు ఆడవారికి తప్పవు... భార్య కర్చుకోసం అని భర్త ఏ పదో పరకో యిచ్చినా దాన్ని ఇష్టం వచ్చినట్టు కర్చుచేసే హక్కు యిస్తారా? వట్టి మాట! 'ఏం చేశావు' అన్న ప్రశ్న అడిగీ అడగనట్టు ప్రతి మగవాడూ అడిగితీరుతాడు. పౌరుషం కల ఆడది తనపై కర్చు పెట్టుకోదు. నేర్పరి అయిన ఆడది అడిగీ అడగని ప్రశ్నలకి అంత నేర్పుగానూ సమాధానం చెప్తుంది. చేతకాని ఆడది— యిచ్చిన డబ్బుకి దెప్పడమో 'మీ డబ్బిందండి మహాప్రభూ' అని పారేయడమో చేస్తుంది. కాని డబ్బులేని బాధ మటుకు ఆడదానికి తప్పదు!!

సుమలత, విజయవాడ

బయట సన్నగా జల్లుపడుతూ, చల్లగాలి చక్కిలిగింతలు పెడుతూ, రోకలు మాత్రమే తక్కువ అయిన మా దండకారణ్య సంతతిచేసే అల్లరి నాలుగ్గోడ గదుల అవతలనుంచి వినిపిస్తూ, వేడివేడి బఠాణీలో కారం సెనగలో కావాలని నోరు మారాం చేస్తూ ఉన్న ఈ సమయంలో ఎందుకో హఠాత్తుగా గుర్తుకు వచ్చారు మీరు. ఆ మాటకువస్తే పని మనిషిరాని వేళల్లో, ఎనిమిదైనా మడత పడని పక్కదుప్పట్లు, మసిలంటిలో మాయమైపోయి ప్రక్కయింట్లో యింకా మెరుస్తూఉండే కరెంటూ అప్పుడప్పుడూ మిమ్మల్ని గుర్తు చేస్తూనే ఉంటాయి అనుకోండి. అది వేరే విషయం...

సుమలతా, ప్రకృతిని మాటల్లో వట్టేస్తావు నువ్వు! నిన్ను చూస్తే జలసీ వస్తోంది.. నా పేరు చెప్పి కారం సెనగలుతినేస్తే మటుకు నిన్ను క్షమించలేను పారూ!! ఆ సంగతి మరిచిపోకు.


సాగరశ్రీ, ఆర్లగడ్డ

ప్రకృతి సౌందర్య ఆస్వాదనలో రవియాత్రిగా మీరు పొందిన అనుభూతులెట్టివి?

పట్నంలో ప్రకృతి సందర్శనం! గమ్మత్తుగా ఉంది. కోయిల కూస్తే హఠాత్తుగా ఆగి వినే పరిస్థితి మాది— పచ్చని చెట్లని కార్పొరేషను తీసేస్తున్నారు. మన పెరట్లో పెరిగిన చెట్టు కొమ్మలు అడపా తడపా ఎలక్ట్రిసిటీవారు కొట్టేస్తారు. అందుకే అదమరచి ఏ కోయిలేనా మా పెరట్లో కూస్తే మా పిల్లి చూసేలోగా ఆనందంగా వింటాను....

ప్రారంభమైంది

ఆంధ్రసచిత్రవార పత్రిక సింథాల్ పోటీ



మొదటి బహుమతి రు 2000

రెండవ బహుమతి రు 750

మూడవ బహుమతి రు 500

ఇంకా ఆకర్షణీయమైన 25 కన్సొలేషన్ బహుమతులు

ప్రతి సంవత్సరం ఆంధ్ర సచిత్ర వారపత్రిక సినిమా బాలట్ నిర్వహిస్తున్నవిషయం పాఠకులకు తెలిసినదే. ఈ సంవత్సరం సినిమా బాలట్ నిర్వహణలో 'సింథాల్' టాయిలెట్ సబ్బు తయారు చేసే గోద్రెజ్ సోప్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారు కూడా పాల్గొంటున్నారు.

అంతేకాక బాలట్ నిర్వహణ మరింత ఆకర్షణీయంగా ఉండటానికని ఒక పోటీని కూడా నెలకొల్పడం జరుగుతోంది. పోటీలో నెగ్గినవారికి ఎన్నో బహుమతులు యివ్వబడుతాయి. వాటి వివరాలను ఈ పేజీలలో చూడవచ్చు.

ఈ పోటీలో పాఠకు లందరూ ఉత్సాహంతో పాల్గొని జయప్రదంచెయ్యగలరని ఆశిస్తున్నాము.

పోటీ నిబంధనలు

● ఈ పోటీలో పాల్గొనడానికి ప్రవేశరుసుము లేదు. ఒకరు ఎన్ని ఎంట్రీలనైనా పంపవచ్చును. కాని ఒక పోటీదారునికి ఒక బహుమతికి మాత్రమే అర్హత ఉంటుంది ● ఆంధ్ర సచిత్ర వారపత్రిక సంచికలలో ప్రచురించిన బాలట్ పత్రాన్నే ఉపయోగించాలి. ● పూర్తిచేసిన ప్రతి బాలట్ పత్రంతో ఒక సింథాల్ సబ్బు (పెద్దది లేక మీడియం) రేపర్ని జతపరచి పంపాలి ● పోటీకి గడువు తేది **28-2-1970.** ● గోద్రెజ్ సోప్స్ ప్రయివేట్ లిమిటెడ్, వారి వ్యాపార ప్రకటన సంస్థలు, ఆంధ్రసచిత్రవారపత్రికలలోని ఉద్యోగులు ఈ పోటీలో పాల్గొనడానికి అర్హులు కారు ● న్యాయ నిర్ణేతల సంఘం ఒకటి

(మిగతా ఎదురు పేజీలో)

ఈ 25 కన్సొలేషన్ బహుమతులు పొందిన వారిలో పదిమందికి ఆంధ్రసచిత్రవారపత్రిక మూడు నెలలపాటు ఉచితంగా పంపబడుతుంది. మిగతా పదిహేను మందికి గోద్రెజ్ సబ్బులు, అలంకరణ సామగ్రికల ఆకర్షణీయమైన బహుమతి పాకెట్లు అంద జేయబడుతాయి.

ఫలితాలని నిర్ణయిస్తుంది. పోటీలో పాల్గొనేవారందరూ ఆ నిర్ణయానికి బద్ధులై ఉడాలి ● ఈ సందర్భంగా ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరుపబడవు. ● **1969** లో విడుదలైన తెలుగు చిత్రాలననుసరించి పోటీదారులు బాలట్ పత్రాలని సిరాతో రాసి నింపాలి (చిత్రాల జాబితాని **16-1-70** సంచికలో వేశాము). ● పోటీ ఫలితాలు 'ఆంధ్రసచిత్రవారపత్రిక ఉగాది ప్రత్యేకసంచిక'లో ప్రకటింపబడతాయి. ● బాలట్ పత్రాలను 'ఆంధ్రసచిత్రవారపత్రిక - సింథాల్ పోటీ', కేరాఫ్ ఆంధ్రసచిత్రవారపత్రిక, 7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1కి. పంపాలి. కవరు మీద "ఆంధ్రసచిత్రవారపత్రిక - సింథాల్ పోటీ" అని స్పష్టంగా రాయాలి.

<u>గమనిక</u> : ఈ పోటీకి మావద్ద సరైన సమాధానం అనేది ఏదీ లేదు. పోటీదారులు బాలట్ పత్రాలలో యిచ్చిన ప్రాముఖ్యాతనుబట్టి సరైన సమాధానాన్ని తయారుచేయడం జరుగుతుంది.

బాలట్ పత్రం

ఉత్తమ చిత్రం	ఉత్తమ దర్శకుడు	ఉత్తమ నటుడు	ఉత్తమ నటి

ఉత్తమ సహాయనటుడు	ఉత్తమ సహాయనటి	ఉత్తమ హాస్యనటుడు	ఉత్తమ సంగీతదర్శకుడు

ఆంధ్రసచిత్రవారపత్రిక అంటే నాకు ఎందుకు యిష్టం (6 మాటలకు మించకుండా) ------------------

----

సింథాల్ సబ్బు అంటే నాకు ఎందుకు యిష్టం (6 మాటలకు మించకుండా) ------------------

----

మీ నిబంధనలన్నింటికీ నేను బద్ధుడను/బద్ధురాలను. పోటీదారుని సంతకం ------------------

పోటీదారుని పూర్తి పేరు ------------------

పూర్తి చిరునామా ------------------

తెల్పా వాణ్ణి
భారతి



కృష్ణమూర్తి, చిత్తూరు.

ఈ 'ప్రేమలు, పెళ్లిళ్లు, విషాదాలు' మీకు నిజజీవితంలో తారసపడితే ?

నేను మానవకాంతనేగా. ప్రకృతిలో నాకేమయినా ప్రత్యేకతను సృష్టించి వున్నాడనుకున్నారా భగవంతుడు ?

డి. పాండురంగం, ఎం. కృష్ణమూర్తి, ద్రోణాచలం.

చిత్రాల్లో ముద్దు ప్రవేశపెడితే మీరు నటిస్తారా ?

ప్రస్తుతానికి ఆ సమస్య లేమీ లేవుగా. అలాంటివి జరిగినప్పుడు ఆలోచిద్దాం. అందరికీ అయిందే నాకూ అవుతుంది.

బి. సూర్యప్రభావతి, ఆచంట.

ప్రియమయిన అక్కయ్యా, నీమొదటి చిత్రమేది ?

లవ్- ఇన్- బెంగుళూరు కన్నడ చిత్రం.

బి. చిన్నరాజన్న, మదనపల్లె.

మీకు నచ్చిన చిత్రాలేవి ? మీకు నచ్చిన పాత్ర ఏది ?

నేను తీసుకున్న ప్రతిపాత్ర నాకు నచ్చినప్పుడు, ఆ చిత్రాలన్నీ నాకు నచ్చిన చిత్రాలేగా.

జి. నాగార్జునరావు, సికింద్రాబాదు.

మీకు ఎటువంటి పాత్రలంటే యిష్టం? మీరు ఒక చిత్రంలో నటించ దల్చుకుంటే ఆ చిత్రంలోని పాత్రను బట్టి ఒప్పుకుంటారా? లేక యెటువంటి దయినా సరేనా ?



'[illegible]'లో విజయలలిత.

సెంటిమెంట్ గల పాత్రలంటే యిష్టం. నేను కథను విన్న తర్వాత గానీ పాత్రను ఒప్పుకోను.

పి. పుల్లయ్య, ప్రొద్దుటూరు.

'సిపాయిచిన్నయ్య' చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు మోటారు వ్యాన్ కొండప్రాంతమందు డ్రైవింగు స్వంతంగా చేశారని నేను, కాదని నా మిత్రుడు వాదించుకున్నాము. మీరు ఎవరితో ఏకీభవిస్తారు ?

నాగేశ్వరరావుగారే డ్రైవ్ చేశారు. డూప్ కాదు. మీరే గెలిచారు.

వి. నరసింహారావు, భద్రాచలం.

మీకు తమిళంలో బాగా పేరు తెచ్చిన చిత్రం ఏది? ఆ చిత్రంలో హీరో ఎవరు?

"నాడోడి", "తంగ సారంగం"; మొదటి దాంట్లో ఎం. జి. ఆర్. రెండవ దాంట్లో శివాజీ.

మిస్. రాజశ్రీ, మిర్యాలగూడ.

మీరు 'నిన్నే పెళ్లాడుతా' చిత్రంలో ఎన్. టి. ఆర్. తో నటించినప్పుడు ఎలాంటి అనుభూతి చెందారు ? అలాగే 'బంగారు గాజులు' చిత్రంలో ఎ. ఎన్. ఆర్. తో నటించినప్పుడు ఎలాంటి అనుభూతి చెందారు ?

ఇద్దరూ మహా నటులు. వాళ్లతో నటించేప్పుడు ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చు. "మేము పెద్ద నటులం అనే అభిప్రాయం వాళ్ళకు ఏ కోశానా లేదు."

ఎస్. జయలక్ష్మి, మచిలీపట్నం.

మీరు పాటలు చాలా తియ్యగా పాడుతారని విన్నాను. ఎన్నాళ్లనుంచో మీ కంఠము వినాలని నాకు కుతూహలముగా వుంది. ఏ చిత్రంలో నయినా ప్లేబాక్ గాయకిగా వుండకూడదా ?

మామూలుగా పాడగలను. నా కంఠాన్ని డైలాగులు ద్వారా వింటున్నారుగా. సమయం వచ్చినప్పుడు నా పాటనుకూడా వినే అవకాశం కల్గుతుంది లెండి.


మీ మీ సరకుల పట్టిలో
ఉండే తీరాలిది
ఆ టీ పేరే A-1 డస్ట్
రుచికి అమోఘం
సువాసనలో గొప్పతనం
తరచి తరచి చూడండి
—డబ్బు ఆదాచేస్తుంది!
Brooke Bond Tea
Brooke Bond
A-1 Dust Tea
బ్రూక్ బాండ్ A-1 డస్ట్
ప్యాకెట్టుకు
హెచ్చు కప్పుల మంచి టీ

చిత్రసమీక్ష

సంబరాల రాంబాబు

హాస్య ప్రధానమైన చిత్రాలకి కథ అవసరం లేదు. దర్శకుడు గట్టివాడయితే మంచి మంచి సన్నివేశాలనీ సంఘటనలనీ పోగుచేసి కథ తయారు చేసేస్తాడు. తమిళంలో 'ఎథిర్ నీచల్' నాటకమూ చిత్రమూ జనాన్ని విపరీతంగా ఆకర్షించాయి. అందుకు కారణం దర్శకుడే కాదు, నటుడు నాగేష్ కూడను. అదే కథని చలం శ్రీ రమణ చిత్ర బ్యానర్‌మీద 'సంబరాల రాంబాబు'గా తెలుగు జనానికి సమర్పించారు.

వాస్తవికతకి దూరంగా పోయి హాస్యాన్ని సృష్టించడం ఒక పద్ధతి, వాస్తవికతలో జీవిస్తూ రసపోషణ గావించడం మరొక పద్ధతి. ఈ రెండూ తగుపాళ్లలో వుండి జనాన్ని రంజింపజేసే చిత్రం ఇది.

పూటకూళ్లతో కాలేజీ చదువుకునే ఒక మంచబ్బాయి నాలుగిళ్ల చావడి మెట్లకింద బతుకుతుంటాడు. అతను (ఒక్కరికి తప్ప) అందరికీ అస్తమానం అవసరమైన వ్యక్తే. అందరిచేతా పిచ్చిదనిపించుకునే ఒక మంచిపిల్ల అతనికి జోడీ. ఆ మంచిపిల్లవాడు అందరికంటే అధికుడుగా అవడానికి ఎన్నో దుష్టశక్తుల్ని ఎదుర్కొంటాడు. ఎన్నో అవమానాల్ని భరిస్తాడు. నవ్వుతూ నవ్విస్తూ అందరి ఆదరాభిమానాల్ని సంపాదించుకున్నప్పుడు చిత్రం 'శుభం' పలుకుతుంది.

ఇందులో ఇతివృత్తం చలం చుట్టూ పరిభ్రమిస్తుంది. కథనాన్ని మెరుగుపెట్టడానికి చలం తన శక్తినంతా వినియోగించిన ఘట్టాల్ని ప్రేక్షకులు చూడగల్గుతారు. అమాయకుడుగా నవ్వించడంలోనే కాదు, మనసు ద్రవింపజెయ్యడంలో కూడా చలం తన నటనా సామర్థ్యాన్ని చాటుకున్న చిత్రమిది. శారద పాత్రకి సానుభూతి, ఆమె నటనకి ప్రశంసలూ బాగా లభిస్తాయి. పద్మనాభం పాత్ర చిన్నదయినా మిన్న అయిన నటన కనబరిచారు. అలాగే ఒక ప్రత్యేకమైన పాత్రలో గీతాంజలి తన ప్రత్యేకతని నిలబెట్టుకున్నది. యస్వీ రంగారావు, గుమ్మడి చిత్రానికి ఒకరకమైన హుందాతనాన్ని తెచ్చిపెట్టారు. మంచి తారాగణం వున్న ఈ చిత్రంలో ఇంకా రేలంగి, సూర్యకాంతం, హేమలత, మనోరమ, మొదలైనవారు నటించి చిత్రాన్ని హాస్యభరితం చేశారు.

వినోదం పుష్కలంగా వున్న ఈ చిత్రానికి జి.వి. ఆర్. శేషగిరిరావు దర్శకత్వం మరింత శోభాయమానం చేసింది. కుమార్ సంగీతం క్రొత్తపోకడలో సాగింది. అంకిరెడ్డి కూర్పు చిత్రాన్ని పట్టుగా నడిపించింది. పి. భాస్కరరావు కెమెరా వర్క్ అభినందనీయంగా వుంది. కథ స్క్రీన్‌ప్లే బాలచందర్. మాటలు పాటలు రాజశ్రీ రాశారు. నిర్మాత టి. మోహన్‌రావు.

—సికరాజు



'సంబరాల రాంబాబు'లో శారద

సినిమా


ఉత్తమ చిత్ర నిర్మిస్తున్న సాంఘిక చిత్రం రికార్డింగు జనవరి 14న విజయ గార్డెన్స్‌లో ఉదయం తొమ్మిది గంటలకు జరిగింది. పి. ఎ. పి. అధినేత శ్రీ ఎ. వి. సుబ్బారావు ప్రారంభించారు. చలనచిత్ర పరిశ్రమలోని ప్రముఖులనేకులు వచ్చి నిర్మాత శ్రీ కోగంటి కుటుంబరావుకు శుభాశీస్సులందజేశారు. షూటింగు హైదరాబాదు సారథిలో జనవరి 16న పదిగంటలకు జరిగింది. శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు స్విచ్ ఆన్ చేశారు. నవయుగ శ్రీ చంద్రశేఖర్‌రావు క్లాప్ కొట్టారు. శ్రీ ప్రత్యగాత్మ దర్శకత్వంలో నిర్మితమయ్యే యీ చిత్రానికి శ్రీనివాసరావు కథను, ఆచార్య ఆత్రేయ మాటలను సమకూర్చారు. సంగీతాన్ని పెండ్యాల, ఛాయను రామకృష్ణ, కూర్పును శ్రీహరిరావు, కళను జి. వి. సుబ్బారావు, మేకప్‌ను చౌదరి సర్వోత్తంచే యీ చిత్రంలోని ప్రధాన పాత్రలను శ్రీ నాగేశ్వరరావు, జమున, జగ్గయ్య, అంజలీదేవి, సూర్యకాంతం, గీతాంజలి, పద్మనాభం, రమణారెడ్డి, రామకృష్ణ, చంద్రమోహన్ పోషిస్తున్నారు. శ్రీ కుటుంబరావు నిర్మిస్తున్న యీ చిత్రానికి శ్రీ ఫిలిప్ సంపాదకుడు.

* * *

శ్రీ విజయభట్ ప్రొడక్షన్స్ 'మురాళి ధనం' మరాఠా చిత్రాన్ని కొన్నారు. తెలుగులో ఆచార్య ఆత్రేయచేత రచన చేయిస్తున్నారు. శ్రీ నాగేశ్వరరావు కథానాయకునిగా నటిస్తున్న యీ చిత్రానికి తాతినేని రామారావు నిర్దేశకుడు.

* * *

లలితా ఆర్ట్స్ నిర్మిస్తున్న 'మూగప్రేమ'ను నటి పింటక్ ప్రయోజనే వారు స్వీకరించి త్వరలో నిర్మాణానికి ఉపక్రమిస్తున్నారు. శ్రీరామినీడు దర్శకత్వాన్ని, రాము ఛాయను, చక్రవర్తి సంగీతాన్ని, కళను కుమార్, రచనను ఆత్రేయ చేపట్టిన యీ చిత్రం తమిళ 'తామరై వెంజమ్' మాతృక. ముఖ్యపాత్రలను



భారతి, నాగేశ్వరరావు

వాణిశ్రీ, విజయలలిత, సూర్యకాంతం, శోభన్‌బాబు, ప్రభాకరరెడ్డి, చలం, రమణారెడ్డి పోషిస్తున్నారు.

*　　*　　*

అనగనగా ఒక వూరు. ఆ వూర్లో ఒక జమిందారు. ఆయన ఆస్తిపాస్తుల్లో అంతే వాడ్డనాడు. ఒకరోజు ఆయన దగ్గరకు పోలీస్ యిన్‌స్పెక్టరు వస్తాడు. వచ్చి ఏదో చెప్పబోతున్న సమయంలో విజయనిర్మల అక్కడికి వస్తుంది. ఆ జమిందారు ఎవరని అడగరేం? మీ అభిమాన నటుడు రంగారావే. విజయ నిర్మలతో రంగారావు 'ఏంమ్మా, ఎక్కడికెళ్లావ్? మామిడిపండెలు కోసే దుకు తోటల్లోకి వెళ్లానా? పనివాడితో చెపితే కోసి యిచ్చేవాడుగా. సరేలే. నువ్వు లోపలికి పోమ్మా' అని చెప్పి యింట్లోకి పంపిస్తారు.

రంగారావు : (ఇన్‌స్పెక్టరుతో) ఏమిటి?

ఇన్‌స్పెక్టరు : ఏం లేదండి. మన వూర్లో—అనడమే తరువాయి వీధిగుమ్మం నుండి గబగబ పరుగెడుతూ అల్లు రామలింగయ్య 'బ్రహ్మాండమయిన హత్య జరిగింది. మన వూర్లో హత్యచేసే మగవాడు యిప్పటికి తయారయ్యాడన్న మాట. శవం నదిలో పడవలో దొరికింది. శవాన్ని దర్యాప్తు చేస్తున్నారట.

ఇన్‌స్పెక్టరు : శవాన్ని దర్యాప్తా?

రామలింగయ్య : లేక మిమ్మల్ని చేస్తారా?

ఇన్ : వాట్!

అల్లు రామలింగయ్య: దర్యాప్తును హత్య చేస్తున్నారు.

కా—కా—కాదు, కాదు; హత్యను దర్యాప్తు చేస్తున్నారు.

'కట్' అన్నారు దర్శకుడు పి.సి.రెడ్డి. ఈ హాస్య సన్నివేశం ఎస్వీ ప్రభాకరరెడ్డి నిర్మిస్తున్న 'అనురాధ' చిత్రంలో కనిపిస్తుంది. ఈ చిత్రంలో విజయనిర్మల, కృష్ణ నాయికా నాయకులు.

'ఇన్‌డోర్ షూటింగు ఎంహా షెడ్యూలుతో పూర్తయినట్టే. ఫిబ్రవరి 3, 4 తేదుల్లో రెండు పాటలను వూటీలో చిత్రీకరించ దలిచాము' అని నిర్మాత ఎస్వీ ప్రభాకరరెడ్డి వెల్లడించారు. ఈ చిత్రంలో నిర్మాత కూడా ఒక ముఖ్య పాత్రను పోషించారు.

నందినీ ఫిలింస్ నిర్మించనున్న సాంఘికాన్ని డైరెక్టుచేసే బాధ్యతను పిసిరెడ్డి స్వీకరించారు. ఈ చిత్రానికి నార్ల చిరంజీవి రచనను, మహదేవన్ సంగీతాన్ని సమకూర్చగలరని తెలుస్తోంది. ఛాయను వెంకటరత్నం, కూర్పును సత్యం నిర్వహించనున్న ఈహా చిత్రంలో ఒక బాక్సాఫీస్ హీరో నటించగలరని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని ఎస్. సుబ్బరాయుడు, జె. ఎ రామసుబ్బయ్యలు నిర్మిస్తున్నారు.

*　　*　　*

ఒకానొక వూర్లో నాగభూషణం పెద్ద మనిషిగా, ఘరానా వ్యక్తిగా చెలామణి అవుతుంటారు. ఆయన్ను నిజమయిన పెద్దమనిషిగా ఎంచి జమున అతన్ని ఆశ్రయించి సహాయాన్ని అర్థిస్తుంది. కానీ అతగాడి చూపు, మాట అసహ్యంగానూ, అసభ్యంగానూ వుంది. శ్రీమతి జమునను తాకబోతాడు. ఆమె కళ్లు ఎర్రచేసింది. దగ్గర్లోనే వున్న దేవి బొమ్మను నాగభూషణంపై విసిరింది. అది అతగాడి కాలుకు తగిలి కాలు విరుగుతుంది. 'ఇక యిక్కడ ఒక్క క్షణం కూడా ఆగకూడదనుకున్న జమున భగవంతుడు తనకు ఆపాదించిన కష్టాలకు ఆందోళనపడుతూ, తన తల



"ఖడ్గవీర"లో కాంతారావు, త్యాగరాజు, జ్యోతిలక్ష్మి

'ప్రశ్నావళి' శీర్షికకి ప్రశ్నలను పంపేవారు కవరుమీద స్పష్టంగా 'ప్రశ్నావళి.' ఆంధ్ర పత్రిక వార పత్రిక, మద్రాసు — 1.' అని వ్రాయకోరుతున్నాము.— సం॥

సినిమా

ప్రాణకు కన్నీరు కారుస్తూ గడప దాటుతుంది. 'కట్' అన్నారు దర్శకుడు తాపీ చాణక్య. ఈ హృదయాన్ని కదిలించే సన్నివేశాన్ని 'బంగారుతల్లి'లో చూడగలరు. శ్రీయుతులు హరిబాబు, శేషగిరిరావులు నిర్మిస్తున్న యీ చిత్రంలోని ప్రధానపాత్రలను జగ్గయ్య, జమున, నాగభూషణం; శోభన్‌బాబు, కృష్ణంరాజు, అల్లు రామలింగయ్య, వెన్నిరఆడై నిర్మల, రేఖ, రమాప్రభలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని లక్ష్మీ ఫిలింస్ విడుదల చేస్తారు.

* * *

శ్రీమతి జమున ప్రసవించిన తర్వాత మేకప్ వేసుకున్న మొదటి చిత్రం యిదే. జమున జనవరి 7, 8, 9 తేదుల్లో 'బంగారుతల్లి' షూటింగులో పాల్గొన్నారు.

'బంగారుతల్లి' అవుట్‌డోర్ దృశ్యాల చిత్రీకరణ ఫిబ్రవరిలో (10 నుండి 25 వరకు) పశ్చిమ గోదావరి పరిసర ప్రాంతాల్లో జరుగగలదని నిర్మాతల్లో ఒకరయిన శేషగిరిరావు చెప్పారు. ఈ చిత్రానికి మాటలను పినిసెట్టి, సంగీతాన్ని రాజేశ్వరరావు, ఛాయను సుందరం నిర్వహిస్తున్నారు. 'మదర్ ఇండియా' చిత్రంయొక్క తెలుగు రూపమే 'బంగారుతల్లి'.

* * *

శ్రీ ఎన్. టి. రామారావుకు తన చెల్లెలు వాణిశ్రీ అంటే పంచప్రాణాలు. అలాగే వాణిశ్రీ కూడా రామారావును అన్నయ్యగానేగాక తల్లిగా, తండ్రిగా ప్రేమిస్తుంది. వాణిశ్రీని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు హరనాథ్. ఒకరోజు వాణిశ్రీ తన అన్నయ్య రామారావుకు, భర్త హరనాథ్‌కు అన్నంలో ఆవకాయ కలిపి ముద్దలుచేసి పెడుతుంది? అప్పుడు ముగ్గురూ తమ చిన్ననాటి అనుభవాలను, పెంచినతల్లి అనురాగాన్ని నెమరు వేసుకున్నారు. 'వాళ్లతల్లి యిలాగే ముద్దలు కలిపిపెడుతూ ముగ్గురూ కలిసి కలకాలం బ్రతకాలని కోరేది. ఆమె కోరికను యీనాడేర్చామన్న తృప్తి ముగ్గురి

> ఆర్. కె. ఎస్. ఏ. టి. వారి 'తల్లా—పెళ్లామా' చిత్రంలో తెలంగాణా సమస్యకి సంబంధించిన పాట ఒకటి ఉంది-కాని ఈ పాట 'ఆంధ్ర ప్రాంతం'లో మాత్రమే వినిపిస్తుంది, కనిపిస్తుందిట. 'తెలంగాణా ప్రాంతం'లో విడుదల అయిన ప్రింట్లలో ఈ పాట లేదని వినికిడి. ఇది నేరుతెలంగాణాకి సుముఖంగా లేనిపాట కాబట్టి ఆ ప్రాంతంవారికి నచ్చదనే సందేహాన్ని అక్కడి డిస్ట్రిబ్యూటర్లు, సినిమా ఎగ్జిబిటర్లు వెలిబుచ్చారుట. (ఒ. వి.)

ముఖాలలోనూ కనిపించసాగింది.' ముగ్గురి ముఖాలు వికసించాయి. 'కట్' అన్నారు దర్శకుడు కృష్ణన్. ఈ సన్నివేశం మురుగన్ (బ్రదర్స్) 'చిట్టి చెల్లెలు' చిత్రంలో కనిపిస్తుంది.

ఆంధ్రులకు పర్వదినమయిన ఉగాది రోజున విడుదల కానున్న యీ చిత్రానికి డి. వి. నరసరాజు రచనను, రాజేశ్వరరావు సంగీతాన్ని, తంబు కెమరాను, సి. కె. శేఖర్ కళను నిర్వహిస్తున్నారు. కథ సుహానాథన్‌ది. విజయా పిక్చర్స్ విడుదలచేసే యీ చిత్రంలోని ప్రధాన పాత్రలను రామారావు, గుమ్మడి, హరనాథ్, రేలంగి, పద్మనాభం, వాణిశ్రీ, రాజశ్రీ, గీతాంజలి, నిర్మల పోషిస్తున్నారు.

* * *

నటి వాణిశ్రీకి ఆవకాయ అంటే యిష్టం. ప్రతిరోజూ ఆమెకు వచ్చే క్యారియర్‌లో ఏది వున్నా లేకపోయినా ఆవకాయ తప్పనిసరిగా వుంటుంది. ఆ రోజు షూటింగు బ్రేక్ సమయంలో తను తెచ్చిన ఆవకాయను 'చిట్టిచెల్లెలు' యూనిట్‌కంతా పంచిపెట్టింది.

* * *


'అడియేన్ దాసన్' అంటూ ప్రజలను నమ్మించి చేతికందినదాన్నంతా గుటకాయస్వాహా చెయ్యడం రామాచారికి (నాగభూషణం) అలవాటు. ఈ అలవాటుకు అడ్డు తగిలింది మొల్ల. (వాణిశ్రీ)

రామాచారి చేస్తున్న మోసాన్ని మొల్ల ఎదిరించింది. ఆమె ధైర్యాన్ని పూరి ప్రజలంతా మెచ్చుకున్నారు. ఆమె నాయకత్వంలో ప్రజలు న్యాయం, ధర్మం కోసం పోరాడసాగారు.

ఒకరోజు అమ్మవారికి జంతుబలి ఇవ్వడానికి నల్లరామ్మూర్తి సిద్ధమయ్యాడు. అక్కడికి మొల్ల వచ్చింది. కసాయివాడి కళ్లు తెరిపించింది. అతని చేతనున్న కత్తి క్రింద పడిపోయింది. అతడు యికముందు కత్తి ముట్టను అని ప్రతిజ్ఞ చేశాడు. రామాచారికి, అతని అనుచరులకు కళ్లుకుట్టాయి. ఆ రాత్రి గుడిసెలకు నిప్పు అంటించారు. మొల్ల తన బృందాన్ని వెంటబెట్టుకుని 'రామాచారి పని పడదామని ఆయన యింటికి వెళ్లింది.' కానీ రామాచారి అప్పటికే జారుకున్నాడు. మొల్ల నేరుగా రంగనాయకి (గీతాంజలి) యింటికి పోతుంది. ఆమెను అనరాని మాటలు అడిగి రంగనాయకి మనస్సును నొప్పించింది. నా నాధుడు ఆ పరంధాముడే. నేను నా జీవితాన్ని ఆ నందగోపాలునికే అంకితం చేసాను.' అని రంగనాయకి చెపుతుంది. మొల్ల ఎగతాళి చేస్తుంది. అప్పుడు రంగనాయకి ఆ నీలమేఘశ్యాముని ధ్యానించి, ఆరాధించి, తరించిన తరుణీమణుల కథలను చెప్తుంది. మొల్ల నివ్వెరపోయి శ్రీ కృష్ణుని విగ్రహం వైపే చూస్తూ వుంటుంది. 'కట్' అన్నారు దర్శకుడు పద్మనాభం. ఈ రసమయమైన సన్నివేశం 'కధానాయిక మొల్ల' చిత్రంలో కనిపిస్తుంది.

శ్రీ ఇంటూరి వ్రాసిన 'మొల్ల'కు బి. ఎల్. ఎన్. ఆచార్య మాటలను సమకూర్చారు. సంగీతాన్ని కోదండపాణి, ఛాయను సత్యనారాయణ, కళను అనంతరావ్, కూర్పును హరినారాయణ నిర్వహించిన ఆ చిత్రంలోని ప్రధాన పాత్రలను గుమ్మడి, నాగభూషణం, పద్మనాభం, సత్యనారాయణ, మిక్కిలినేని, ప్రభాకరరెడ్డి, రాజబాబు, బాలకృష్ణ, రావి కొండలరావు, రామచంద్రరావు, వాణిశ్రీ, గీతాంజలి, హేమలత, రాధాకుమారి పోషించారు.

* * *



'అమ్మకోపం'లో విజయనిర్మల.

జెమిని సంస్థ నిర్మించిన 'మనుషులు మారాలి' అన్ని తరగతుల ప్రేక్షకులను మెప్పించింది. ఈ నెల 9 వ తేదీన నూరురోజులు పండుగను కూడా చేసుకుంది. 'మనుషులు మారాలి' శతదినోత్సవసభ విజయవాడ గాంధీజీ మునిసిపల్ హైస్కూల్ ఆవరణలో ప్రజావాహిని ముందు ఘనంగా జరిగింది. ఈ సభకు క్యారెక్టరు నటుడు శ్రీ ఎస్వీరంగారావు అధ్యక్షత వహించారు. హైదరాబాదులో 11-1-70 న శతదినోత్సవ సంరంభం భారీ ఎత్తున జరిగింది. ఈ శతదినోత్సవ సభలో ఈ చిత్రంలో నటించిన నటీనటులు, దర్శకుడు, సాంకేతికవర్గం పాల్గొన్నారు. ఈ చిత్రానికి నవయుగ పంపిణీదారులు. —శీనివాస

సినిమా డైరీ

● "బంగారు తల్లి" షూటింగు జనవరి 7, 8, 9 తేదుల్లో ఎ. వి. ఎం. లో జరిగింది. శ్రీ తాపీ చాణక్య దర్శకత్వంలో జమున, జగ్గయ్య, నాగభూషణం, కృష్ణంరాజు, రమాప్రభలు పాల్గొన్నారు.

● శ్రీ చలం సమర్పించిన "సంబరాల రాంబాబు" జనవరి 14న శ్రీ ఫిలింస్ ద్వారా విడుదలయింది. శ్రీ జి. వి ఆర్. శేషగిరిరావు నిర్దేశకత్వంలో నిర్మించబడ్డ యీ చిత్రానికి "ఎదిర్ నీచ్చల్" తమిళచిత్రం ఆధారం

● గిరిధర్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న తొలి సాంఘిక చిత్రం యొక్క షూటింగు ప్రసాద్‌లో డిసెంబరు 31 నుండి జనవరి 16 వరకు జరిగింది. ఈ చిత్రానికి శ్రీ సి. ఎస్. రావు దర్శకుడు.

● శ్రీఫిలింస్ "పెళ్ళికూతురు" షూటింగు వాహినీలోని వస్తుఫ్లోర్‌లో జనవరి 5 నుండి వారం రోజులు జరిగింది. శ్రీ వి. రామచంద్రరావు దర్శకత్వంలో కృష్ణ, చంద్రమోహన్ రాజబాబులు పాల్గొన్నారు.

● అశోక్ మూవీస్‌వారి షూటింగు విజయ స్టుడియోలో జనవరి 2 నుండి 10 వరకు జరిగింది. శ్రీ నాగేశ్వరరావు, వాణిశ్రీ, పద్మనాభం, గీతాంజలి, రావికొండలరావులు పాల్గొన్న దృశ్యాలను శ్రీ వి. మధుసూదనరావు చిత్రీకరించారు.

● విజయరాణి కంబైన్స్ "ఖడ్గవీర" షూటింగు జనవరి 8, 9 తేదుల్లో న్యూటోన్‌లో జరిగింది. కాంతారావు, జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు.

పుస్తకాలు

గణపతి

ఎమెస్కో ప్రచురణ. కర్త : శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహము, పాకెట్ సైజు 224 పేజీలు. వెల : 2 రూ. ప్రతులకు : ఎం. శేషాచలం అండ్ కో, వుచిలీపట్నం, మద్రాసు, సికింద్రాబాదు.

చిలకమర్తి వారి హాస్య రచనల్లో 'గణపతి' నవల పేరు మోసింది. అర్ధశతాబ్దం కిందట ఆంధ్రదేశంలో వుండిన, ముఖ్యంగా బ్రాహ్మణుల్లో వుండిన సాంఘిక దురాచారాలను ఆక్షేపిస్తూ సంస్కరణాభిలాషులైన రచయిత గణపతి అనే వ్యక్తిని తెరపై కెక్కించి విమర్శించారు. విద్యావిహీనుడూ, పరమమూర్ఖుడూ అయిన గణపతి అందరి చేతులలోనూ ఆటబొమ్మ అయి, ఎవరు ఎలా చెప్తే ఆ రీతిగా చేసి అన్నివిధాలా అల్లరి పాలయాడు. మూర్ఖుడు కావడం వల్ల నేస్వయంగా అతడు వేసిన ప్లాను లన్నీ తలక్రిందులయాయి. వారంటు మాట వినగానే దొడ్డిదారిని పలాయనం చిత్తగించాడు. అతని పలాయనంతో కథ కూడా కంచికి వెళ్లింది.

ఈ నవల వినోదం కలిగించడంలో విదేశీ కామిక్కులకు దీటైన స్వదేశీ వరవడి రచన అనీ, అధునిక సాహిత్యంలో అనర్ఘరత్నమనీ ప్రకాశకులు చెప్తున్నారు. దీనికి 'ప్రస్తావన' కూర్చిన ఆరుద్ర గారు "ఒకనాటి ఆంధ్రదేశంలోని అవలక్షణాలన్నీ మూర్తీభవించిన అజ్ఞానావతార విగ్రహం గణపతిలో తప్ప మరెక్కడా మనకు కంచు కాగడాలా, పెద్ద టార్చిలైట్లు పెటి వెతికినా కనబడవు. ఆ మాట కొస్తే ఈ నాటికి కూడ గణపతి వంటి వంది ఆంధ్రుల్లో ప్రస్ఫుటంగా మనకు సాక్షాత్కరిస్తాడు అని వ్రాసినది యదార్థం!

ఇలాంటి వ్యక్తిని చిత్రించాలనే చిలకమర్తి వారి సంకల్పం. భారత భాగవత రామాయణాది పురాణాలు విని విని చెవులు తడవలు కట్టిన వారికి వినోదమేదైనా కల్పించాలని వారి ఆశయం. ఆ ఆశయం ఇందులో సంపూర్ణంగా సిద్ధించిందని చెప్పాలి.

అయితే అర్ధశతాబ్దం క్రిందటి మాట వేరు. ఇప్పుడు రోజులు మారిపోయాయి. అప్పటి సాంఘిక, సమస్యలకూ యిప్పటి వాటికీ చాలా తేడా వుంది.. గణపతి వ్యక్తిత్వం వినోదాన్ని కలిగించవచ్చు గాని, ఆ నాటి సాంఘిక పరిస్థితులు ఇప్పటి వారికి రుచిస్తాయా? అనేదే సందేహం! అప్పటి పరిస్థితులను తెలుసుకొనడానికి ఇది చాలా ఉపయోగిస్తుంది.

ఆ కాలంలో గ్రాంధిక భాష మీద మోజు ఎక్కువగా ఉండబట్టి రచయిత దీన్ని గ్రాంధిక భాషలోనే కూర్చారు. ఇప్పటివారి దృష్టిలో హాస్య రచనకు వ్యావహారికమే ఎంతో అనువై వుంటుంది. దీన్ని వ్యావహారిక భాషలోకి మార్పించి ప్రకటిస్తే ఎంతో బాగా వుండేది.

ఇది గ్రాంధికంలో వున్నా, ఎక్కువ చదువని వాళ్లు కూడా చూపగల తప్పులు చాలా ఉన్నాయి. విద్వత్కవులయిన చిలకమర్తి వారు ఆ తప్పులు చేసి వుంటారని అనుకోవడం అపరాధమే అవుతుంది. వాక్యం మొదటనే గసడదవా దేశాలూ, ఆదేశ సరళాలూ ప్రథమ మీద గసడదవలకు బదులు సరళాలూ అస్తవ్యస్తంగా వున్న అర్ధబిందువులూ ద్రుతం మీద యడాగమాలూ చాలాచోట్ల కానవస్తున్నాయి. చక్కగా అచ్చయిన పుస్తకంలో ఇలాంటి అచ్చు తప్పులు ఉండదగినవి కావు. 'రామదాసు చరిత్ర' అనడానికి 'మదరాసు చరిత్ర' అని రెండు చోట్ల పడింది అది పాఠకులను సంశయగ్రస్తులను చేస్తుంది. ఇలాంటి తప్పులు మరో ముద్రణలో సరి చెయ్యబడతాయని అనుకుంటాను.

మూలపడి పోయిన 'గణపతి'ని బయటికి తీసి, రచయిత వర్ణన ప్రకారం అతని వర్ణచిత్రాన్ని ఆకర్షణీయమైన ముఖచిత్రంలో కూడా అందమైన రీతిలో—ఊరేగించిన — కాదు కాదు దేశమేగించిన ఎమెస్కో ప్రచురణకర్తల ఉత్సాహానికి ప్రోత్సాహం ఇవ్వడం మన విధి. — అంగీరస.

ఛేంజస్ ఇన్ ది లొకేషనల్ పాట్రన్ అఫ్ సెలెక్టెడ్ ఇండియన్ ఇండస్ట్రీస్

148 పేజీలు, వెల రు: 15—00, ప్రచురణ: ఎకనామిక్ అండ్ సైన్టిఫిక్ రిసెర్చి ఫవుండేషన్— న్యూఢిల్లీ.

ఈ పుస్తకంలో 6 పెద్ద పరిశ్రమలను గురించి రాశారు. వాటి విస్తరణ, కారణం, ఎక్కడెక్కడ— అందుకు గురించిన వివరాలను తెలియపరిచారు. పంచవర్ష ప్రణాళికల లెక్కల ప్రకారం పరిశ్రమల అభివృద్ధిలో ఎలా మార్పు వచ్చినది విశదీకరించారు. ఏయే ప్రాంతాల్లో అభివృద్ధికి వచ్చినవి, అక్కడ ఖర్చులను బట్టి, లేబర్ను బట్టి అంకెల ద్వారా దృఢపరిచారు.

పంచదార పరిశ్రమ:— ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలు ఉత్తమస్థాయిలోవున్నవి. ఉత్పత్తిలోగాని, కేంద్రాల్లోగాని. వింధ్య పర్వతాలకు దక్షిణానవున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్కు అగ్రతాంబూలం వస్తుంది. 1950—51లో 8 ప్రదేశాల్లో 63.66 వేల టన్నులు వుత్పత్తి అయితే 1964—65లో 18చోట్ల 324.43 వేల టన్నుల వుత్పత్తికి చేరుకుంది.

కొన్ని కొన్ని సాంకేతిక పదాలు తేలికగా అర్థం కావు సామాన్య చదువరులకు. పరిశ్రమను గురించి, దానికి సంబంధించిన విషయాలు ఆ పరిశ్రమలో వున్న వారికి తెలుస్తవి.

ప్రభుత్వం వారికి, రీసెర్చి విద్యార్థులకు, పరిశ్రమల యజమానులకు చాలా వుపయోగం. రెఫరెన్సుకు గాను ఈ పుస్తకం లైబ్రరీలో వుంచదగిన పుస్తకం.

పల్ప్ అండ్ పేపర్:

యెకనామిక్ అండ్ సైన్టిఫిక్ రిసెర్చి ఫవుండేషన్ వారు తయారు చేసినటువంటిది. వెల : రు. 10 లు.

ఈ గ్రంథం ముఖ్యంగా కంపెనీల మేనేజిమెంటు వారికి రీసర్చి స్టూడెంట్సుకు పనికి వస్తుంది. 1975 సంవత్సరం వరకు ప్రస్తుతం వున్న పరిస్థితులలో కాగితపు పరిశ్రమ ఎంత అభివృద్ధి చూపగలదో తెలియపరిచారు. మూడవ పంచవర్ష ప్రణాళిక యొక్క టార్గెటు ప్రకారం కాగితం పరిశ్రమ ఆ మెట్టు అందుకొనే పరిస్థితుల్లో లేదు. దీనికి కారణాలేమిటో స్టడి టీమ్ వివరించి చెప్పారు.

కాగితానికి గిరాకి ఎన్నివిధాలుగా వస్తుందో తెలియజేశారు. ప్రపంచం మొత్తం మీద 1951లో 44.3 మిలియన్లు వుంటే 1963కి 84.05 వరకు గిరాకీ వచ్చింది. వివిధ దేశాలలోని ఉత్పత్తులను అంకెల ద్వారా వివరించారు. అమెరికాలోని వుత్పత్తి బ్రహ్మాండంగా వుందని తెలియవస్తుంది. కార్డుబోర్డు అట్టలు వాటి వివరాలు వున్నవి. హిందూ దేశానికి ఎంతవరకు అభివృద్ధి దశ వుందో తెలుసుకోవచ్చు.

ఈ రకమైన పుస్తకాలు చాలా అవసరము. వివరాలు, పరిస్థితుల వివిధ రంగాల్లోను ఎలా పరిణమిస్తున్నవో ఆసక్తి వున్న వారికి చాలా ఉపయోగకరము. —సాధారణ.

సత్యజ్ఞానము

తాత్విక వ్యాసాలు. రచన శ్రీ కాలెపు బాల సుబ్రహ్మణ్యం, హిందూ తాత్విక పరిషత్ ప్రచురణ. 45—5—14/2 కాలెపు బిల్డింగ్స్, జగన్నాథపురం, కాకినాడ—2.

ప్రణయశ్రీ

కవిత. రచయిత శ్రీ నోబుల్‌బాబు. నోబుల్ ప్రచురణలు, కందుకూరు, ఖమ్మం [జిల్లా]

మానవుని జీవితయాత్ర

తాత్విక వ్యాసాలు. రచన శ్రీ నిమ్మగడ్డ కృష్ణారావు. 56 పేజీలు వెల రూపాయి. ప్రతులకు రచయిత పేర మండపాక, ప. గో. జిల్లాకి రాయాలి.

కూలిన కాపురం

నాటిక. రచన శ్రీ ఆర్. కె. మూర్తి. 36 పేజీలు, రు 1—25 పైసలు. శ్రీ బాపు పబ్లికేషన్స్, పాత పొన్నూరు, బాపట్ల తాలూకా, గుంటూరుజిల్లా.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press: 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA

